నవతెలంగాణ

77వ స్వాతంత్ర్య దినోత్సవ & నవతెలంగాణ 8వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

Happy 77th Years INDEPENDENCE DAY

నవతెలంగాణ 2015-2023 ANNIVERSARY CELEBRATIONS

పేజీలు : 20 | రంగారెడ్డి - వికారాబాద్ | మంగళవారం | 15 ఆగస్టు 2023 | www.navatelangana.com

77వ



- ఎందరో వీరుల త్యాగ ఫలమే స్వాతంత్ర్యం
- సుమారు 200 ఏండ్ల పాటు సుదీర్ఘ పోరాటం
- 77వ స్వాతంత్ర్య వసంతంలోకి దేశం
- వేడకలకు సర్వం సిద్ధం
- వాడవాడలా సంబురం
- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం

దేశం స్వరాజ్యం సాధించి 77 ఏండ్లు గడిచింది. ప్రతీ వసంతం ఎంతో సంబురంగా ముందుకు సాగుతోంది. స్వాతంత్ర్య పోరాటం ఓ వీరోచిత ఘట్టం. సుమారు 200 ఏండ్ల సుదీర్ఘ పోరాటం. దేశాన్ని అంగ్లేయులు 200 ఏండ్లు పాలించగా వారి నుంచి స్వేచ్ఛ పొందడం కోసం సాగిన ఉద్యమం వర్ణించలేనిది. ఎన్నో వీరోచిత పోరాటాలు.. ఎందరో వీరుల బలిదానాలు.. చరిత్రలో నిలిచిన ఎన్నో మరపురాని ఘట్టాలు. చరిత్రలో లిఖించబడ నివి మరెన్నో.. యావత్తు దేశం పోరాడి స్వాతంత్ర్యం సాధించింది. స్వరాజ్యంలో ఒక్కో వసంతం.. ఒక్కో మెట్టు ఎక్కుతూ 77ఏండ్లలో ప్రపంచంలోనే భారతదేశం తన ఖ్యాతిని నిలబెట్టుకుంది. ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచింది.

77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.

వార్తలు లోపలి పేజీల్లో...

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

పేదల గుండె చప్పుడు నవతెలంగాణ

- బడుగుల గొంతై అక్షర పోరు
- కార్మిక, కార్షకుల ప్రతిబింబం
- ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండా
- ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటూ ముందుకు
- శాస్త్రీయ సమాజం వైపు నడిపించే దిక్సూచి
- అన్ని వర్గాల నుంచి మన్ననలు
- 'అనుదినం-జనస్వరం' నవతెలంగాణ నినాదం
- 8వ వార్షికోత్సవం ప్రత్యేకం

4లో...

పత్రిక సమాజంలో తనకంటూ ఓ ప్రత్యేకత. పేదల గుండె చప్పుడుగా తనదైన ముద్ర. 'అనుదినం-జనస్వరం' నవతెలంగాణ నినాదం. కార్మిక, కార్షకుల ప్రతిబింబం. సమసమాజ నిర్మాణమే ధ్యేయం. ఆ దిశలోనే చేస్తోంది నిత్యం అక్షర సమరం. ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా పత్రికలో కథనాలు. ప్రజల కష్టాలు.. వార్తల్లో నిప్పు లాంటి నిజాలు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ఏలికల ప్రజా వ్యతిరేక విధానాలను నిత్యం ఎండగడుతూ.. జనం గుండెల్లో నిలిచింది నవతెలంగాణ దినపత్రిక. నిత్యం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ శాస్త్రీయ సమాజం వైపు బాటలు వేసే దిక్సూచి అయింది. అన్నీ వర్గాల మన్ననాలు పొందుతూ ఎనిమిదవ వసంతంలోకి అడుగిడుతోంది. ఈ సందర్భంగా ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

అనాథ పిల్లలకు చేయూత

- వారిని చదివించడమే పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ లక్ష్యం
- ట్రస్టు ఫౌండర్ దయాకర్‌రెడ్డి
- ఎంతో మంది విద్యార్థులకు మెరుగైన విద్య
- జీవితంలో ఉన్నత స్థాయిలో ఉన్న విద్యార్థులు

చదువు విలువ తెలిసిన వ్యక్తి. చదువు ఉంటే జీవితంలో ఏదైనా సాధించొచ్చని నమ్మిన వ్యక్తి. అందుకే పిల్లలకు మెరుగైన విద్యనందించాలని భావించాడు. ముఖ్యంగా ఏ తోడు లేని అనాథ పిల్లలకు విద్యనందిస్తే జీవితమే నిలిపిన వారవుతామని సంకల్పించారు. అందులో భాగంగానే ట్రస్టు ఏర్పాటు చేసి పిల్లలకు విద్యతోపాటు మెరుగైన జీవితాన్ని అందిస్తున్నారు. అతనే పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ ఫౌండర్ దయాకర్‌రెడ్డి. ట్రస్టు అందిస్తున్న సేవలపై కథనం.

నవతెలంగాణ-శంకర్‌పల్లి



అనాథ పిల్లలని చేరదీసి వారిని చదివించడమే పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ లక్ష్యమని పౌండర్ డి. దయాకర్‌రెడ్డి అన్నారు. నవతెలంగాణ వార్షికోవత్సం, 76వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన నవతెలంగాణ ప్రతినిధి జయచంద్రతో మాట్లాడారు..

అనాథ పిల్లల్ని చేరదీసి వారిని ఉన్నత చదువులు చదివించుట కోసం ఈ ట్రస్టు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రగతినగర్‌లో 1995లో ట్రస్ట్ రిజిస్టర్ చేసినట్టు చెప్పారు. ఈ ట్రస్ట్ ప్రగతి నిర్మాత ఫౌండర్ ఆర్గనైజర్ డి. దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులతో ప్రారంభమైంది. ప్రస్తుతం 750 మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుంటున్నారని ఆయన తెలిపారు. 25 వేల మందిని చదివించడమే ఈ ట్రస్ట్ లక్ష్యం అని ఆయన వివరించారు.

విద్యార్థుల చదువు ఖర్చు మొత్తం ట్రస్ట్ భరిస్తుందని ఆయన తెలిపారు. ఈ ట్రస్ట్‌లో చదువుకున్న విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత చదువులు చదువుకొని మంచి హెూదాలో మంచి ఉద్యోగాలు కూడా చేస్తున్నారని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ చదువుకోవాలని లక్ష్యంతోనే ట్రస్టు ప్రారంభించినట్టు వెల్లడించారు. సమాజం కోసం ఎన్నో సామాజిక సేవలు చేపట్టినట్టు దయాకర్ రెడ్డి తెలిపారు. కుటుంబంలో ఒకరు చదువుకుంటే ఆ కుటుంబమే బాగుపడుతుందని అన్నారు. మనిషి జీవితంలో చదువు ఎంతో కీలకం అన్నారు. పిల్లలకు మెరుగైన విద్యనందిస్తే వారి జీవితం ఉన్నతంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. అందులో భాగంగానే పిల్లలకు మెరుగైన విద్యనందిస్తున్నట్టు తెలిపారు.

రేవతి పాఠశాలలో మెరుగైన విద్య

పాఠశాలనే కాకుండా ప్రగతి జూనియర్ కళాశాల కూడా నడిపిస్తున్నారు. ఉన్నత విలువలతో కూడిన విద్యావేత్త డి.దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల కొనసాగుతోంది. శంకర్‌పల్లిలో రేవతి హై స్కూల్ ఎస్ఎస్‌సీతో పాటు సీబీఎస్ఈ సిలబస్ కొనసాగుతుంది. ఈ రేవతి హై స్కూల్‌కు కరస్పాండెంట్‌గా వైవి. శ్రీనివాసరావు కొనసాగుతున్నారు. ఈ పాఠశాలలో మంచి ఆట స్థలం కూడా ఉంది. పిల్లలకు మంచి నాణ్యమైన విద్యను అందించడానికి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు కూడా ఉన్నారు. విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించడమే ఈ రేవతి హై స్కూల్ లక్ష్యం. ఇక్కడ విద్యార్థులకు మెరుగైన విద్యనందిస్తున్నారు. విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను చేరే విధంగా తీర్చిదిద్దుతున్నారు.

పేదలకు అండగా నవతెలంగాణ

- నార్సింగి చైర్‌పర్సన్ రేఖాయాదగిరి

పేదలకు అండగా ఉంటూ ప్రజా గొంతకగా నవతెలంగాణ నిలుస్తుందని నార్సింగి చైర్‌పర్సన్ దార్గుపల్లి రేఖాయాదగిరి అన్నారు. నవతెలంగాణ వార్షికోత్సవాన్ని పురష్కరించుకుని ఆమె ప్రత్యేక ఇంటార్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు..

నవతెలంగాణ-గండిపేట్



7వ సంవత్సరం పూర్తి చేసుకుని 8వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న నవతెలంగాణ రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలను సాదించాల న్నారు. నార్సింగి మున్సిపల్ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని పత్రిక రూపంలో అందిస్తున్నట్టు తెలిపారు. కార్మిక, కర్షక, ఉద్యోగ సమస్యలను నిత్యం వెలికి తీస్తున్నట్టు చెప్పారు. ప్రధానంగా మహిళల కోసం ప్రత్యేకంగా నవతెలంగాణ చొరవ చూపుతుందన్నారు. రాజకీయం, సమాజం పట్ల పూర్తిగా అవగాహన కల్పించే మార్గం చూపుతుందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంతో నవతెలంగాణ ముందుంటుందన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటుందన్నారు. నార్సింగి అభివృద్ధి విషయంలో 'నవతెలంగాణ' సహకరిస్తున్న పాత్ర కీలకం అన్నారు. నార్సింగి అభివృద్ధికి తను ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు తెలి పారు. శానిటేషన్ విషయంలో నార్సింగి మున్సిపాలిటీ ముందుంటుం దన్నారు. రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, ఎంపీ రంజిత్‌రెడ్డి సహకారంతో నార్సింగి మున్సిపాలిటీలోని అన్ని వార్డులను ఆదర్శంగా చేస్తున్నట్టు తెలిపారు. ప్రతీ వార్డులో పరిహితరం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా తాము పని చేస్తున్నట్టు తెలిపారు. గౌలిదొడ్డి, వట్టినా గులపల్లి, ఖానాపూర్, నార్సింగి, కోకాపేట్, గండిపే ట్, మంచి రేవుల గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. నవతెలంగాణ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రజలకు 76వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

అనుదినం-జనసర్వం నవతెలంగాణ

- నార్సింగి వైస్ చైర్మెన్ వెంకటేష్‌యాదవ్

నవతెలంగాణ-గండిపేట్



ప్రజల మన్ననాలు పొందుతూ అనుదినం-జనస ర్వంగా నవతెలంగాణ దిన పత్రిక సాగుతోందని నార్సింగి వైస్ చైర్మెన్ గొర్ల వెంకటేష్‌యాదవ్ అన్నారు. నవతెలం గాణ ఎనిమిదవ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఆయన ప్రత్యే కంగా మాట్లాడారు.. ఈ సంద ర్భంగా నవతెలంగాణ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యే యంగా నవతెలంగాణ పనిచేస్తోందన్నారు. నాడు ప్రజా శక్తిగా నేడు నవ తెలంగాణ ప్రజా సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తోం దని తెలిపారు. నిత్యం ప్రజా గొంతుగా ఉంటూ బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం పనిచేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాడంలో నవతెలం గాణ పాత్ర అభినందనీయం అన్నారు. అధికారుల, ప్రభుత్వ వైఫ ల్యాలను వెలికి తీయడంలోనూ కీలక భూమిక పోషిస్తుందన్నారు. నార్సింగి అభివృద్ధికి తాము ఎంతో కృషి చేస్తున్నట్టు తెలిపారు. రాజేంద్రనగర్ నియోజక వర్గంలో రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌ని గెలిపించుకునేందుకు కృషి చేస్తామన్నారు. ప్రకాష్‌గౌడ్‌ను తిరిగి ఎమ్మెల్యేగా గెలిపిస్తామన్నారు.

పేదల గుండె చప్పుడు నవతెలంగాణ

ప్రజల వాణి, ప్రజా సమస్యలపై అక్షరాలను అయుధంగా మార్చి... ప్రభుత్వాన్ని పనిలో పెట్టే దాంట్లో పత్రిక పాత్ర కీలకమైంది. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సంక్షేమంలో ముఖ్య భూమిక పోషిస్తుంది. 'సామాజిక స్పృహతో ప్రజల వాణి ఈ బాహ్య ప్రపంచానికి వినిపించాలని, సామన్యుడు ఎదుర్కొంటున్న కష్టాలపై 'అనుదినం.. జన స్వరం' అనే నినాదంతో పూరుడు పోసుకుంది నవతెలంగాణ పత్రిక. ఎన్ని కష్టాలు ఒడిదోడుకులు వచ్చినా తను ఎంచుకున్న లక్ష్యం కోసం పనిచేస్తోంది.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తరువాత జనాభా రీత్యా రెండోవ స్థానంలో ఉంటుంది. ఇక్కడ స్థానిక ప్రజలే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి బతుకు దెరువు కోసం వచ్చిన వలస కార్మికులు ఉంటారు. ఇక్కడ కూలీ పనిచేసే వారి నుంచి ప్రపంచ దేశాల్లో గుర్తించబడ్డ ఐటీ కంపెనీల్లో పని చేసేశారు. విభిన్న వర్గాలకు నిలువైనది జిల్లా రంగారెడ్డి. ఇక్కడ రాయల్‌గా బతికే వారి కంటే.. పూటకు తిండిలేని వారి సంఖ్యే ఎక్కువగా ఉంటుంది. ఇక్కడి ప్రజలు బడా పెట్టుబడిదారుల చేతుల్లో దోపిడీ గురవుతుంటారు. బతుకు దెరువు కోసం వచ్చిన వలస కూలీల శ్రమను దోచుకుకోవడంతో ఇక్కడ పెట్టుబడిదారులు దిట్ట. ఇలాంటి విభన్నమైన సమస్యలపై నవతెలంగాణ ఎన్నో ప్రత్యేక కథనాలు ప్రచురిస్తూ.. పెట్టుబడి దారుల దోపడీ నుంచి కార్మికులు కాపాడటంలో తన వంతు కృషి చేసింది.

– 'విధులిక్కడ.. వేతనమక్కడ' అనే శీర్షికతో ప్రచురించిన వార్తకు స్పందించిన జిల్లా వైద్యాధికారి.. మెడికల్ ఆఫీసరును అక్కడి నుంచి తప్పించి.. రెగ్యులర్ అధికారిని నియమించేందుకు ప్రయత్నం చేశారు.

– సివిల్ సప్లయ్‌లో పంది కొక్కులు ' అనే శీర్షికతో ప్రచురింతమైన వార్తకు స్పంధించిన విజులెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించి అధికారులపై చర్చలు తీసుకున్నారు.

– 'గొంతెండుతోంది..' అనే శీర్షికతో రాజేందర్‌నగర్ మండలం శివరాంపల్లి ప్రభుత్వ స్కూల్లో విద్యార్థులు తాగునీటి సమస్యలపై నవతెలంగాణ ప్రచురించిన వార్తకు స్పందించిన జిల్లా విద్యాధికారి పాఠశాలను సందర్శించి విద్యార్థుల నీటి సమస్యలు తీర్చారు.

– మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు నిత్యం 'నీళ్లపులుసు.. పప్పుచారు' అనే శీర్షికతో ప్రచురితమైన వార్తకు స్పందించిన డీఈవో, ఎస్ఎఫ్ఐ నాయకులు మధ్యాహ్న భోజన తయారీ కేంద్రను సందర్శించి నాణ్యతమై మధ్యాహ్న భోజన కార్మికులకు ఆదేశాలు కూడా జారీ చేశారు.



బతుకు పోరాటం

ప్రస్తుతం రాష్ట్ర రాజధాని దేశంలో అగ్రగామిగా ఉందని పాలక వర్గాలు గప్పాలు కొడుతున్నప్పటికీ పేద పిల్లలు మాత్రం కనీసం కూటికి నోచుకొని దీనస్థితిలో ఉన్నారు. ఈ విషయాన్ని 'కూటి కోసం కోటి తప్పలు' అన్న శీర్షికతో వార్త ప్రచురించాం. వార్తకు స్పందించిన చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారులు కాటేదాన్ ప్రాంతాన్ని పరిశిలించి, స్ట్రీట్ చైల్డ్ సర్వేలో భాగంగా వారిని గుర్తించి పిల్లలను స్కూల్‌లో చేర్పించేందుకు చర్యలు చేపట్టారు.

పేదల భూములపై బడా బాబులు

జిల్లాలో భూముల ధరలు పెరుగడంతో ఎక్కడ ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, పేదల భూములు కనిపించిన కబ్జాలు పెడుతున్న తరుణంలో ఎక్కడి అక్కడ బడాబాబుల అగడాలకు చెక్ పెట్టేందుకు నవతెలంగాణ అక్రమార్కుల చర్యలపై వార్తలు ప్రచురిస్తూ ఉన్నతాధికారులకు చేరవేసే ప్రయత్నం చేస్తోంది.

– 'పేదోళ్లపై ఉక్కుపాదం' అనే శీర్షికతో మియపూర్ ప్రాంతంలో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని వందల ఏండ్లుగా జీవనం సాగిస్తున్న కుటుంబాలపై కేంద్ర సీఆర్‌ఫీఎఫ్ బలగాలు ఈ భూములు మాకు ఇవ్వాలని దౌర్జన్యం చేస్తూ అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నవతెలంగాణ వార్తను ప్రచురించింది. దీనికి స్థానిక ఎమ్మెల్యే స్పందించి అక్కడ నివాసం ఉంటున్న ప్రజలపై ఎలాంటి ఒత్తిడి తేవొద్దని సీఆర్‌ఫీఎఫ్ అధికారులతో మాట్లాడి వారికి కొంత ఉపసమనం కల్పించారు.

– ' గూడు కోసం గోడు' అనే శీర్షికతో పేదలకు పంపిణీ చేసిన భూముల్లో రామోజీరావు కబ్జాపెట్టి ఆ భూముల్లోకి పేదలను పోనివ్వకుండా అడ్డుకుంటున్న తరుణంలో ఆ సమస్యపై కథనం ప్రచురించగా పేదలకు వేరే చోట భూమి ఇప్పిస్తానని రెవెన్యూ అధికారులకు చెప్పారు.

ఇలా అనేక అంశాలను నవతెలంగాణ ప్రచురిస్తూ పేదల ప్రజలకు, కార్మికులకు, కర్షకులకు అనునిత్యం అండగా నిలుస్తోంది.

పేదల భూములను కాజేస్తున్న రియల్టర్లు..

పేదలకు పంపిణీ చేసిన అసైన్డ్, సిలింగ్ భూములపై కన్నేసిన రియల్టర్లు.. పేద రైతులకు మాయ మాటలు చెప్పి భూములు కాజేయాలని చూస్తున్న తీరును గమనించిన నవతెలంగాణ ' అసైన్డ్ భూములు కొంటాం', 'భూములు రైతులవి.. పట్టాలు రియల్టర్లకు' సర్కారు భూములు మాయం, శంకర్‌పల్లిలోని బిల దాఖల భూములపై ప్రచురించిన కథనాలకు స్పందించిన అధికారులు కొన్నింటికి చెక్ పెట్టే ప్రయత్నం చేశారు. శంకర్‌పల్లి బిలా దాఖలా భూములపై సాగులో రైతులు ధరిణిలో రియల్టర్లు అనే శీర్షికతో వార్తను ప్రచురించడంతో అలర్ట్ అయిన అధికారులు రిజిస్ట్రేషన్ల ప్రక్రియను నిలిపివేశారు.

– ఇక అసైన్డ్ భూములు కొనుగోలు చేస్తామని తిరుగుతున్న రియల్టర్ల టీమ్‌పై ' అసైన్డ్ భూములు కొంటాం' అన్న శీర్షికతో ప్రచురించిన వార్తలపై ఇంటలిజెన్స్ అధికారులు ఒక టీమ్ ఏర్పాటు చేసి.. జిల్లాలో గ్రౌండ్ వర్క్ చేపట్టింది. ఈ వార్త ప్రభావం రంగారెడ్డి జిల్లాకు మాత్రమే పరిమితం కాకుండా ఇతర జిల్లాలో కూడా ఇంటలిజెన్స్ అధికారులు అసైన్డ్ భూముల కొనుగోలు దారులపై అన్వేషణ మొదలు పెట్టారు. దీంతో జిల్లాలో భూ అక్రమార్కులో అలజడి మొదలైంది.



పాలమూరు-రంగారెడ్డి రెండో దశకు గ్రీన్‌సిగ్నల్

- సాగునీటి కాల్వల నిర్మాణానికి తొలగిన అడ్డంకులు
- ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల పరిధిలోని 70 మండలాల్లో 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు
- 1,226 గ్రామాలకు తాగునీరు
- కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ పర్యావరణ అనుమతులు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాని (పీఆర్‌ఎ స్ఐ)కి కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్య శాఖ పర్యావరణ అనుమతుల కమిటీ(ఈఏసీ) పచ్చజెండా ఊపడంతో రెండో దశ పనులు ఊపందుకోనున్నాయి. ఈ ప్రాజెక్టు రెండో దశ పనుల అనుమతి కోసం 2021 ఆగస్టు 10న మహబూ బ్‌న గర్ జిల్లాలోని హన్వాడ, నాగర్ కర్నూల్ జిల్లాలోని వెల్దండ, నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర అటవీ, పర్యా వరణ మంత్రిత్వ శాఖ ఈఏసీకి సమర్పించినా అనుమతులు రాలేదు. ఈ ఏడాది ఫిబ్రవరిలో మొదటి దశలో భాగంగా తాగునీటి కోసం 7.15 టీఎంసీల మేర తోడిపోసుకునేం దుకు చేపట్టే పనులు కొనసాగించవచ్చని అత్యున్నత న్యాయస్థానం తీర్పు చెచ్చింది. ప్రాజెక్టు పరిధిలోని జలాశయాలు, పంపుహౌజ్, సర్జిపూల్, సబ్‌స్టేషన్ల నిర్మాణం వంటి పనులు అధికారులు చేపట్టారు. ఈ పనులు 70శాతం వరకు పూర్తయ్యాయి. రెండో దశ పనులకు ఈఏసీ అనుమతు లు ఇవ్వడంతో వాటిపై అధికారులు దృష్టి పెట్టనున్నారు.

ప్రాజెక్టు స్వరూపం

శ్రీశైలం ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌ను 2 కిలోమీటర్ల అప్రోచ్ చానల్ ద్వారా తొలుత హెడ్ రెగ్యులేటర్‌కు, అక్కడి నుంచి 3 సొరంగాల ద్వారా నార్లాపూర్ సర్జ్‌పూల్‌కు తరలిస్తారు. అక్కడి నుంచి 8 పంపుల ద్వారా 104 మీటర్ల ఎత్తున ఉన్న అంజనగిరి రిజర్వాయర్‌లోకి ఎత్తిపోస్తారు. అక్కడి నుంచి ఓపెన్ కెనాల్, సొరంగ మార్గం ద్వారా ఏదుల పంప్‌హౌజ్ జలాలను తరలిస్తారు. అక్కడ 9 మోటార్ల ద్వారా 124 మీటర్ల ఎత్తున ఉన్న వీరాంజనేయ రిజర్వాయర్‌కు తరలిస్తారు. అక్కడి నుంచి ఓపెన్ సొరంగాల ద్వారా నీటిని వట్టెం పంప్‌హౌజ్‌కు తరలిస్తారు. అక్కడి నుంచి 9 మోటర్ల ద్వారా 121 మీటర్లపైకి వెంకటాద్రి రిజర్వాయర్‌లోకి జలాలను తరలిస్తారు. అటు నుంచి 14 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్ ద్వారా జలాలను కురుమూర్తి రిజర్వాయర్‌కు తీసుకెళ్తారు. కురుమూర్తి రిజర్వాయర్ నుంచి 8.5 కిలోమీటర్ల దూరం నిర్మించిన సొరంగాల ద్వారా జలాలను ఉద్దండాపూర్ సర్జ్‌పూల్‌కు తరలిస్తారు. అక్కడ 5 మోటర్ల ద్వారా 122 మీటర్లపై జలాలను ఎత్తి ఉద్దండాపూర్ రిజర్వాయర్‌లోకి ప్రస్తుతానికి తరలిస్తారు.

మూడు జిల్లాల్లో పనులు

శ్రీశైలం జలాశయం వెనక ప్రాంతం నుంచి వరద జలాల ఆధారంగా 60 రోజుల్లో 90 టీఎంసీల నీటిని ఎత్తిపోసుకోవడానికి ఈ ప్రాజెక్టును రూపకల్పన చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల పరిధిలోని 70మండలాల్లో 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు, 1,226 గ్రామాలకు తాగునీరు, పరిశ్రమలకు అవసరమైన జలాలు అందించాలన్నది లక్ష్యం. ప్రాజెక్టు మొదటి దశలో భాగంగా తాగు నీటి వినియోగం, పారిశ్రామిక అవసరాలు, సాగునీటికి అవసరమైన నీటి లిఫ్టింగ్, నిల్వకు సంబంధించిన ప్రాథమిక అప్రోచ్ ఛానెల్స్, 50.490 కి.మీ. మేర ఓపెన్ కెనాల్స్, 61. 577 కి.మీ. మేర సొరంగాలు, ఐదు పంపు హౌజ్లులు(అంజనగిరి, వీరాంజనేయ, వెంకటాద్రి, కురుమూర్తిరాయ, ఉదండాపూర్) జలాశయాలను నిర్మిస్తున్నారు. ఇక రెండోదశ లో భాగంగా మహబూబ్ నగర్, నారాయణపేట, నాగర్ కర్నూల్ జిల్లాలో జలాశయాల నుం చి 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా 13 ప్రధాన కాలువలు (915 కి. మీ. పొడవు), డిస్టిబ్యూటర్ నెట్ వర్క్ నిర్మాణ పనులను చేపట్టనున్నారు.

తోడిపోతకు ముమ్మరంగా ఏర్పాట్లు

ఇప్పటికే పీఆర్‌ఎస్‌ఐ ద్వారా ఆగస్టు నెలాఖరున లేదా సెప్టెంబరు మొదటి వారంలో ఒక పంపు ద్వారా నీటిని ఎత్తిపోయాలని జలవనరుల శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. నార్లపూర్, ఏదుల, వట్టెం జలాశయాల పరిధిలో 400 కేవీ విద్యుత్తు ఉపకేంద్రాల నిర్మాణం పూర్తయింది. విద్యుత్తు ఛార్జ్ ప్రక్రియను కూడా ట్రాన్స్‌కో అధికారులు పూర్తి చేశారు. డ్రైరన్ విజయవంతమైతే వచ్చే నెలలో నార్లపూర్ జలాశయానికి 3 టీఎంసీల నీటిని తోడుకునే అవకాశముంది. నార్లపూర్ లోని లిఫ్ట్-1, ఏదులలోని లిఫ్ట్-2, వట్టెంలోని లిఫ్ట్-3లో రెండు మోటార్ల చొప్పున నీటి తోడివేతకు సిద్ధంగా ఉంచాలని అధికారులు భావిస్తున్నారు.

కాలువలతో ఆయకట్టుకు నీరు..

16 నియోజకవర్గాలు.. 1226 గ్రామాలు

మొదటి దశ పనులు పూర్తయితే మొత్తం 16 నియోజకవర్గాలకు తాగునీరు అందుతుం ది. నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, కొడంగల్, నారాయణపేట, మక్తల్, దేవరకద్ర, జడ్చర్ల, కల్వకుర్తి, అచ్చంపేట, పరిగి, వికారాబాద్, తాండూర్, చేవెళ్ల, షాద్‌నగర్, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, రాజేంద్రనగర్, దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల్లోని 70 మండలా ల్లో 1,546 నీటి కుంటలు, చెరువులను నింపనున్నారు. తద్వారా 1,226 గ్రామాలకు తాగునీరు అందనున్నది. అందులో ఫ్లోరైడ్ బాధిత గ్రామాలు కూడా ఉన్నాయి.

రెండో దశలో భాగంగా వెంకటాద్రి లోలెవల్ కాలువ (20.60 కి.మీ.) పరిధిలో 16వేల ఎకరాల ఆయకట్టు, వెంకట్రాది ప్రధాన కాలువ (152.00 కి.మీ.) 1.17 లక్షలు, కురుమూర్తిరాయ లోలెవల్ కాలువ (36.00 కి.మీ.) 31వేలు, కురుమూర్తిరాయ హైలెవల్ కాలువ (108.00 కి.మీ.) 1.51లక్షలు, ఉదండాపూర్ దక్షిణ ప్రధాన కాలువ (25.00 కి.మీ.) 30వేలు, ఉదండాపూర్ మొదటి కుడి కాలువ (4.60 కి.మీ.) 9వేలు, ఉదండాపూర్ రెండో కుడి కాలువ (72.00 కి.మీ.) ద్వారా 1.42 లక్షలు, హన్వాడ కాలువ (22. 74 కి.మీ.) పరిధి 27 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. ఈ రెండో దశలో కాలువ పనులు పూర్తయితే నారాయణపేట జిల్లాలో ఉట్కూరు, నర్వ, కోస్గి, మద్దూరు, నారాయణపేట, దామరగిద్ద, ధన్వాడ, మరికల్, మక్తల్, మహబూబ్‌నగర్ జిల్లాలో నవాబుపేట, జడ్చర్ల, రాజాపూర్, బాలాననగర్, నాగర్‌కర్నూల్ జిల్లాలో చారకొండ, వంగూరు, తిమ్మాజిపేట, తాడూరు, బిజినేప కల్వకుర్తి, వెల్దండ, రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, మండలాలకు సాగునీరు అందుతుంది. కాలువల నిర్మాణానికి మొత్తం 27,185 ఎకరాల భూసేకరణ చేపట్టాల్సి ఉంటుందని అధికారులు అంచనా వేశారు.


77వ స్వాతంత్ర్య దినోత్సవ & నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజలకు ప్రజాప్రతినిధులకు, నాయకులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
77వ స్వాతంత్ర్య దినోత్సవ మరియు నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కొండాపురం శ్రావణ్‌కుమార్
యాచారం మండల కుమ్మరి సంఘం అధ్యక్షులు
యాచారం మం॥, రంగారెడ్డి జిల్లా


77వ స్వాతంత్ర్య దినోత్సవ & నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
P. ANUSHA
7th Class
Jyothi Vidyalaya High School
BHEL TOWN SHIP, HYD.
ప్రజలకు ప్రజాప్రతినిధులకు, నాయకులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
77వ స్వాతంత్ర్య దినోత్సవ మరియు నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు


77వ స్వాతంత్ర్య దినోత్సవ మరియు నవ తెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎమ్. సురేందర్ తహశీల్దార్
పి. ప్రియాంక డిప్యూటీ తహశీల్దార్
వై. విక్రమ్‌రెడ్డి రెవిన్యూ ఇన్‌స్పెక్టర్
వి. తేజ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్
సి.హెచ్. పవన్‌కళ్యాణ్ సీనియర్ అసిస్టెంట్
డి. సుప్రియ జూనియర్ అసిస్టెంట్
ఎల్.రవీందర్‌రెడ్డి ఇన్‌చార్జ్ సర్వేయర్
నరేష్ కంప్యూటర్ ఆపరేటర్
శంకర్‌పల్లి మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
77వ స్వాతంత్ర్య దినోత్సవ & నవ తెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తహశీల్దార్ కార్యాలయం మరియు సిబ్బంది - శంకర్‌పల్లి మం॥, రంగారెడ్డి జిల్లా


77వ స్వాతంత్ర్య దినోత్సవ &
నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజలకు ప్రజాప్రతినిధులకు, నాయకులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
77వ స్వాతంత్ర్య దినోత్సవ మరియు నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి
కుల్కచర్ల మం॥, వికారాబాద్ జిల్లా

విలాసవంతమైన నివాస గృహాలు అందిస్తున్న ఎస్ఎన్ఆర్ ఎలైట్

హైదరాబాద్ నగరం అన్ని రంగాల్లో దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రజలు ప్రశాంత జీవనం గడపడం కోసం విలాసవంతమైన ప్రశాంతమైన వాతావరణంలో గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లను నిర్మిస్తున్న ఎస్ఎన్ఆర్ రెవెన్యూ ఎలైట్ సంస్థ ప్రజల నుంచి విశేషమైన ఆదరణ పొందుతోంది. హెచ్ఎండీఏ, రేరా ఆమోదించాయి. 6.5 ఎకరాలు, 8 టవర్లు, 680 ఫ్లాట్లు, జి ప్లస్ 4 నిర్మాణాలు, క్లబ్‌హౌస్ ఏర్పాటు చేస్తున్నారు.

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

- **విప్రో క్యాంపస్, గోపన్‌పల్లిలో పూర్తిగా గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్ల నిర్మాణం**

ఫ్లాట్ సైజులు :

- 2బీహెచ్‌కే- 1290 ఎస్ఎఫ్‌టీ
- 3బీహెచ్‌కే- 1790 ఎస్ఎఫ్‌టీ, 1890 ఎస్ఎఫ్‌టీ

ధర :

- ఎస్ఎఫ్‌టీ రూ.6499/- ల నుంచి ప్రారంభ మొత్తం రూ.5 లక్షలు

బ్యాలెన్స్ 30 రోజులలోపు 20 శాతం మొత్తం (బుకింగ్ అమౌంట్‌తో సహా), మిగిలిన 80 శాతం రుణం లేదా నిర్మాణ పురోగతి ప్రకారం చెల్లింపు.

సౌకర్యాలు :

- 2బీహెచ్‌కే(సౌకర్యాలు, 1 కార్ పార్కింగ్) కోసం రూ.5.5 లక్షలు,
- 3బీహెచ్‌కే కోసం రూ.7.5 లక్షలు (సౌకర్యాలు అండ్ 2 కార్ పార్కింగ్)
- ఈస్ట్ ఫేసింగ్ / కార్నర్ ప్రీమియం రూ.100/- ఒక్కో ఎస్ఎఫ్‌టీ అదనపు
- 5వ అంతస్తు నుంచి ఫ్లోర్ రైజింగ్ ఛార్జీల వైపు ప్రతి ఎస్ఎఫ్‌టీకి రూ.25/-
- లోన్ ప్రొవైడర్ : హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, పీఎన్‌బీ, ఐడీబీఐ, బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
- డిసెంబర్ 2025లో అప్పగింత

స్థాన ముఖ్యాంశాలు :

100 అడుగుల టోడ్ రెండు వైపులా విప్రోతో ఎదురుగా ఉంది.

1) ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మరియు క్యూ సిటీకి చాలా సమీపంలో ఉంది.

2) అనేక అంతర్జాతీయ పాఠశాలలకు చాలా సమీపంలో ఉంది.

3) విప్రో సర్కిల్, అన్ని ఇతర పెద్దద పెద్ద మల్టీ నేషనల్ కంపెనీల కు చేరుకోవడం కోసం కేవలం 5 నిమిషాల సమయం పడుతుంది.

4) లింగంపల్లి బస్ స్టాప్ అండ్ రైల్వే స్టేషన్ల నుంచి చేరుకోవడానికి కేవలం 10 నిమిషాల సమయం మాత్రమే పడుతుంది.

5) డీఎల్ఎఫ్‌కి 15 నిమిషాల డ్రైవ్

6) హైటెక్ సిటీకి 15 నిమిషాల డ్రైవ్

7) శంషాబాద్ విమానాశ్రయానికి 20 నిమిషాల ప్రయాణం.

క్లబ్ హౌస్ ఫీచర్లు :

35000 ఎస్ఎఫ్‌టీ, 5 అంతస్తులు,

కలిగి ఉంది :

జీ-ఫ్లోర్-స్విమ్మింగ్ పూల్, సూపర్ మార్కెట్, ఫలహారశాల.
1- అంతస్తు-జిమ్,
1- అంతస్తు-జిమ్, ఏరోబిక్స్, మెడిటేషన్.
2 - అంతస్తుల బాంకెట్ హాల్, డైనింగ్ హాల్, ప్యాంట్రీ.
3 - అంతస్తుల-ఇండోర్ గేమ్స్, లైబ్రరీ, సెలూన్, స్పా.
4 - అంతస్తులు-10-అతిథి బెడ్‌రూమ్‌లు, ప్రివ్యూ థియేటర్, వెయిటింగ్ లాంజ్.



ప్రాజెక్ట్ సౌకర్యాలు :

ఇండోర్ గేమ్స్, అవుట్‌డోర్ గేమ్‌లు, 2-బ్యాడ్మింటన్ కోర్టులు, యాంఫీథియేటర్, క్రికెట్ నెట్, హాఫ్ వాలీబాల్ కోర్ట్, స్విమ్మింగ్ పూల్, సూపర్ మార్కెట్, జిమ్, యోగా అండర్ గెజిబోస్, వాకింగ్ ట్రాక్, ఫైర్ డ్రైవ్ వే, పార్టీ లాన్. పెర్గోలాస్ కింద సీటింగ్, బాంకెట్ హాల్.

ఐటి జోన్ ప్రయాణ సమయం :
విప్రో సర్కిల్‌కు 6 నిమిషాలు
హైటెక్ సిటీకి 14 నిమిషాలు
క్యూ సిటీకి 4 నిమిషాలు
10 నిమిషాలు గచ్చిబౌలి

ఓఆర్ఆర్‌కి 4 నిమిషాలు, హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకోవడానికి కేవలం 20 నిమిషాలు మాత్రమే పడుతుంది.

విద్యా సంస్థలు :

జాతీయ అంతర్జాతీయ విద్యాసంస్థలైన గౌడియం స్కూల్, బిర్లా ఓపెన్ మైండ్స్ వరల్డ్ స్కూల్, డీపీఎస్, విస్టా స్కూల్, గ్లెన్‌డేల్ స్కూల్, కిరోస్ ఇంటర్నేషనల్ స్కూల్, ఓక్రిడ్జ్ మంథన్ స్కూల్, ఎన్‌సీసీ సమష్టి స్కూల్, ఐఎస్‌బీ, హెచ్‌సీయూ, ఎన్ఐటీ మొదలైనవి అందుబాటులోనే ఉన్నాయి.

ఆస్పత్రులు :

ఏదైనా జబ్బు చేస్తే సత్వర చికిత్స కోసం సిటిజన్స్ హాస్పిటల్, కాంటినెంటల్ హాస్పిటల్స్, కేర్ హాస్పిటల్ అందుబాటులో ఉన్నాయి. విజ్ఞానవంతులైన కస్టమర్లు తమ నివాస ఇండ్ల కోసం ఎస్ఎన్ఆర్ ఎవెన్యూ ఎలైట్ వారిని సంప్రదించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

గ్రామ సేవలో కార్యదర్శులు



తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గ్రామాల రూపురేఖలు మారిపోయాయి. గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోంది. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్లె ప్రకృతి వనం, శ్మశాన వాటిక, డంపింగ్‌యార్డు, పారిశుధ్య నిర్వహణ ఇలా అనేక కార్యక్రమాలతో పల్లెలు కొత్త రూపును సంతరించుకున్నాయి. అయితే వీటి నిర్వహణలో ముఖ్య భూమిక మాత్రం పంచాయతీ కార్యదర్శులదే.. ప్రస్తుతం పల్లెలు ఇంతా సుందరంగా ఉన్నాయంటే వాటికి కారణం పంచాయతీ కార్యదర్శులే. నిత్యం గ్రామాల్లో ఉంటూ ప్రభుత్వం చేపడుతున్న ప్రతీ కార్యక్రమాన్ని గొప్పగా నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు పంచాయతీ కార్యదర్శులు.

నవతెలంగాణ-ధరూర్

ధరూర్ మండలంలో మొత్తం 32 మంది పంచాయతీ కార్యదర్శులు ఉన్నాయి. మండల పరిధిలోని ప్రతీ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి విధి నిర్వహణలో ముందు ఉంటు న్నారు. ప్రతిరోజూ గ్రామాన్ని పర్యవేక్షిస్తూ గ్రామ అభివృద్ధికి పాటుపాడుతున్నారు. గ్రామం పరిశుభ్రంగా ఉండేందుకు పంచాయతీ కార్మికులతో శుభ్రం చేయించడం, చెత్తాచెదారం లేకుండా గ్రామ పరిసర ప్రాంతాలు చదును చేయిస్తున్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకో వడం, ఏమైనా సమస్య ఉంటే వాటిని పరిశీలిస్తూ వెంటనే పరిష్కారం చూపుతున్నారు. గ్రామ సభలు నిర్వహిస్తూ గ్రామంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తూ వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. గ్రామ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని పల్లెలు రూపు రేఖలు పూర్తిగా మారిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంతో పల్లెలో కొత్త శోభ మొదలైంది. గ్రామాలను పచ్చగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది. అలాగే ప్రతీ గ్రామంలో నర్సరీ నిర్వహిస్తోంది. నర్సరీ నిర్వహణలో పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేచ చొరవ చూపుతున్నారు. మొక్కలు పెంచి హరితహారంలో భాగంగా గ్రామంలో నాటడంతో పల్లెల్లో పచ్చదనం సంతరించుకుంది. అలాగే గ్రామానికి కేటాయించిన ట్రాక్టర్ ద్వారా చెత్త చెదారం సేకరించి డంపింగ్‌యార్డుకు తరలిస్తున్నారు. డ్రయినేజీలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఉపాధి హామీ పనుల నిర్వహణలోనూ పంచాయతీ కార్యదర్శులు కీలక భూమిక పోషిస్తున్నారు. సీసీరోడ్ల నిర్మాణం, ఇంటింటికీ భగీరథ నీరు అందించడంలోనూ వీరి పాత్ర కీలకం. ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాలు, మరోవైపు సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో పంచాయతీ కార్యదర్శులు పాత్ర ఎంతో గొప్పది. ప్రస్తుతం పల్లెలు కొత్త కళను సంతరించుకోవడంలో పంచాయతీ కార్యదర్శులే కీలక పాత్ర. అన్నిట్లో ముందు ఉంటూ ప్రజల సేవలో నిమగ్నమైన పంచాయతీ కార్యదర్శులు అందరి మన్ననాలు పొందుతున్నారు.

- **గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర**
- **సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో ముందు వరుస**
- **అభివృద్ధి కార్యక్రమాల్లోనూ ముఖ్య భూమిక**
- **పల్లె ప్రకృతి వనం, శ్మశాన వాటిక, డంపింగ్ యార్డు, పారిశుధ్య నిర్వహణ, ఉపాధి హామీ పనులు నిర్వహణలో పంచాయతీ కార్యదర్శులే కీలకం**
- **వీరి పని పట్ల ప్రజల్లో సంతృప్తి**

గ్రామ అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు కీలకం




గ్రామ అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారు. గ్రామ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరి సేవలు అభినందనీయం.

- సునీత శంకర్ నాయక్ పిసీఎం తాండ సర్పంచ్

ప్రజల సేవలో కార్యదర్శులు



ప్రజలకు పంచాయతీ కార్యదర్శులు అనేక విధాలు గా సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతీ పంచాయతీకి కార్యదర్శిని నియమించింది. ప్రభుత్వ లక్ష్యాన్ని కార్యదర్శులు నెరవేరుస్తున్నారు.

- కావలి ప్రకాష్, బీఆర్ఎస్ మండల యువ నాయకులు

కార్యదర్శుల సేవలు అభినందనీయం



గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల సేవలు అభినందనీయం. ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమం విజయవంతంలో కార్యదర్శుల పాత్ర కీలకం. పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు ఎన్నో రకాలుగా సేవలు అందిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులతో ప్రజలు ఎంతో మేలు జరుగుతోంది.

- సుజాతవేణుగోపాల్ రెడ్డి, జడ్పీటీసీ



గమ్యం చేరేందుకు..

(14, ఆగస్టు 1947 అర్ధరాత్రి అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఉపన్యాసం)

చాలా సంవత్సరాల క్రితం గమ్యం చేరడానకి ఒక ప్రయత్నం జరిగింది. ఇప్పుడు ఆ ప్రతిజ్ఞను గణనీయంగా పూర్తిచేసే సమయం వచ్చింది. అర్ధరాత్రి సమయంలో, ప్రపంచం నిద్రపోతున్నప్పుడు, భారతదేశం కొత్త జీవితంలోకి, స్వేచ్ఛలోకి మేల్కొంటోంది. ఈ రోజు మనం కష్టాల కాలాన్ని ముగించాం, దీంతో భారతదేశం మళ్లీ తనను తాను కనుగొంటుంది. ఈ రోజు మన దేశం జరుపుకునే విజయం ఒక అడుగు మాత్రమే, ఎదురుచూసే గొప్ప విజయాల గమ్యంలో ఇది మనకు ఒక అవకాశం. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని, భవిష్యత్తు సవాళ్ళను స్వీకరించడానికి మనం తగినంత ధైర్యంగా, అవగాహనతో ఉన్నామా?

స్వేచ్ఛ, అధికారంతో బాధ్యత కూడా వస్తుంది. భారతదేశ ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సార్వభౌమాధికార సంస్థ అయిన ఈ అసెంబ్లీపై ఆ బాధ్యత ఉంది. స్వాతంత్ర్యం రాకముందే ప్రసవ వేదనలన్నింటినీ భరించాం, ఆ దుఃఖాన్ని తలచుకుంటే గుండె బరువెక్కుతుంది. ఆ కష్టాల్లో కొన్ని ఇప్పుడు కూడా కొనసాగుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ గతం ముగిసింది. భవిష్యత్తు మనముందు సిద్ధంగా ఉంది. ఆ భవిష్యత్తు సౌలభ్యం లేదా విశ్రాంతికి సంబంధించినది కాదు, ఎడతెగని కృషితో కూడినది. అలా చేయగలిగినప్పుడు మాత్రమే మనం తరచుగా తీసుకున్న ప్రతిజ్ఞలను, తీసుకోబోయే ప్రతిజ్ఞలను నెరవేర్చగలం. భారత దేశానికి సేవ అంటే, కష్టాలు అనుభవిస్తున్న లక్షలాది మంది ప్రజల సేవ. దీని అర్థం పేదరికం, అజ్ఞానాన్ని రూపుమాపటం. వ్యాధులను, అసమానతలను అంతం చేయడం.

మన తరంలోని గొప్ప వ్యక్తుల ఆశయం భారత ప్రజల కన్నీటిని తుడవడం. ఆ లక్ష్యం మనకు పెద్దదే కావచ్చు, కానీ కన్నీళ్లు, బాధలు ఉన్నంత కాలం మన పని ఆగదు. మన కలలకు వాస్తవికతను అందించడానికి మనం శ్రమించాలి. ఆ కలలు భారతదేశం కోసం మాత్రమే కాదు, ప్రపంచం కోసం కూడా. ఎందుకంటే అన్ని దేశాలు, ప్రజలు ఈ రోజు చాలా దగ్గరగా ముడిపడి ఉన్నారు. వారిలో ఎవరూ విడిగా జీవించలేరు. శాంతి, స్వేచ్ఛ, శ్రేయస్సు ఇవన్నీ విభజించలేనివి. ప్రపంచం శకలాలుగా విభజించబడితే అది ముప్పే అని భావించాలి.

భారతదేశ ప్రజల ప్రతినిధులుగా ఉన్న మాతో, ఈ గొప్ప ప్రయత్నంలో విశ్వాసంతో చేతులు కలపాలని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఎట్టకేలకు నిర్ణీత రోజు రానే వచ్చింది. సుదీర్ఘ నిద్ర, పోరాటం తర్వాత, భారతదేశం మేల్కొని, కీలకమైనదిగా, స్వేచ్ఛగా, స్వతంత్రంగా మళ్లీ నిలబడిన రోజు. గతం తాలూకు జ్ఞాపకాలు ఇప్పటికీ ఏదో ఒక కొలమానంలో మనకు అంటిపెట్టుకుని ఉంటాయి. అయితే మన ప్రతిజ్ఞలను నెరవేర్చడానికి ముందు మనం చాలా చేయాల్సి ఉంటుంది.

ఈ క్షణం భారతదేశంలోని మనకు, మొత్తం ఆసియాకు, ప్రపంచానికి మధుర క్షణం. ఒక కొత్త నక్షత్రం ఉదయించింది. తూర్పున స్వేచ్ఛ, ఒక కొత్త ఆశ ఉనికిలోకి వచ్చింది. దీర్ఘకాలంగా కోరుకుంటున్న స్వేచ్ఛ సాకారమవుతున్న క్షణం. ఈ నక్షత్రం ఎప్పటికీ అస్తమించరాదు, ఆ ఆశలు ఎప్పుడూ వమ్ము కాకూడదు! మేఘాలు మమ్మల్ని చుట్టుముట్టినప్పటికీ, మనలో చాలా మంది ప్రజలు దుఃఖంతో, కష్టమైన సమస్యలు చుట్టుముట్టి బాధలు పడుతున్నప్పటికీ, ఈ స్వాతంత్ర్యానికి మేము సంతోషిస్తున్నాం. కానీ స్వేచ్ఛ బాధ్యతలనూ భారాలనూ తెస్తుంది కాబట్టి... మనం వాటిని స్వతంత్రతా భావమున్న, క్రమశిక్షణ గల వ్యక్తుల స్ఫూర్తితో నిర్వర్తించాలి.

ఈ రోజున మన మొదటి ఆలోచనలు ఈ స్వేచ్ఛ యొక్క రూపశిల్పి, మన జాతిపిత వైపు వెళ్తాయి. భారతదేశ గత స్ఫూర్తిని మూర్తీభవిస్తూ, స్వాతంత్ర్య జ్యోతిని పట్టుకుని, మన చుట్టూ ఉన్న చీకటిని వారు పారద్రోలి, వెలుగుని ప్రసరించారు. మనమే కాదు భవిష్యత్ తరాలు కూడా వారి సందేశాన్ని గుర్తుంచుకుంటాయి. ఈ దేశపు గొప్ప పుత్రుని అద్భుతమైన విశ్వాసం, బలం, ధైర్యం, వినయాన్ని తమ హృదయాలలో ముద్ర వేసుకుంటాయి.

ఈ స్వాతంత్ర్య సంబరాలలో ప్రస్తుతం సంతోషంగా పాలుపంచుకోలేని, రాజకీయ హద్దుల వల్ల మనతో దూరంగా ఉన్న మన సోదర సోదరీమణుల గురించి కూడా మనం ఆలోచించాలి. వారు మనవారు, మంచి, చెడులలో మనతోనే ఉండిపోతారు. వారి మంచి చెడులలో మనం ఎప్పటికీ భాగస్వాములమే. భవిష్యత్తు మనల్ని పిలుస్తోంది. మనం ఎక్కడికి వెళ్తాం? మన ప్రయత్నం ఏమిటి? భారతదేశంలోని సామాన్యులకు, రైతులకు, కార్మికులకు స్వేచ్ఛ, అవకాశాలను కల్పించడం, పేదరికం, అజ్ఞానం, వ్యాధులను అంతం చేయడం, సంపన్న, ప్రజాస్వామ్య, ప్రగతిశీల దేశాన్ని నిర్మించడం, ప్రతి పురుషుడు, స్త్రీకి న్యాయం అందించడం. చక్కని జీవితాన్ని కల్పించే సామాజిక, ఆర్థిక, రాజకీయ సంస్థలను సృష్టించడం. మనం ముమ్ముందు చాలా కష్టపడాల్సి ఉంది. మన ప్రతిజ్ఞ నెరవేరేవరకు, దేశ ప్రజలందరికీ మనం కోరుకున్నట్లు జరిగే వరకు మనలో ఎవరికీ విశ్రాంతి లేదు.

మనం ఈ గొప్ప దేశపు పౌరులం. దేశ పురోగతి కోసం ధైర్యంతో, ఆ ఉన్నత ప్రమాణాలకి అనుగుణంగా జీవించాలి. మనమందరం ఏ మతానికి చెందినవారమైనప్పటికీ, సమాన హక్కులు, అధికారాలు, బాధ్యతలు కలిగిన భారతదేశపు పౌరులం. మనం మతతత్వాన్ని లేదా సంకుచిత మనస్తత్వాన్ని ప్రోత్సహించరాదు. ఎందుకంటే సంకుచిత స్వభావం, ఆలోచనలు కలిగిన వ్యక్తులు ఉన్న ఏ దేశమూ గొప్పది కాదు. ప్రపంచంలోని వివిధ దేశాలకు, ఆయా దేశాల ప్రజలకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాం. ప్రపంచంలో శాంతి, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం కొనసాగడంలో వారితో సహకరిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాం. మనకు ఎంతో ఇష్టమైన, ప్రాచీనమైన, శాశ్వతమైన, నిత్యనూతనమైన మన మాతృభూమికి గౌరవప్రదమైన వందనాలర్పిస్తున్నాం. దేశ సేవకు పునరంకితం అవుతామని తెలియచేస్తున్నాం.

జాతీయోద్యమంలో కమ్యూనిస్టులది కీలక పాత్ర

- మైల సైదులు



స్వాతంత్రోద్యమంలో కమ్యూనిస్టుల ఘనమైన పాత్ర చూస్తే 1920లో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిన తొలి రోజు నుంచి కమ్యూనిస్టుల పట్ల బ్రిటిషు వారి వైఖరి స్పష్టంగా ఉంది. కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిన మొదటి దశాబ్దంలోనే దానికి వ్యతిరేకంగా మూడు కుట్ర కేసులు బనాయించారు బ్రిటిషువాళ్ళు. అయినా కమ్యూనిస్టు పార్టీని, దాని ఆలోచనలను బ్రిటిషు వారు అణగదొక్క లేకపోయారు. సామ్యవాదం, కమ్యూనిజం భావాలతో ఉత్తేజితుడైన భగత్‌సింగ్, బ్రిటిషు వారిని అధికారం నుంచి కూలదోయటం ఒక్కటే సరిపోదని, 'సమాజం యావత్తును సామ్యవాద సిద్ధాంత పునాదులపై మార్పు సాధించే పని మొదలు పెట్టటానికి రాజకీయ విప్లవం పునాది కావాలి' అన్నాడు.

మతోన్మాద శక్తులను ఖండించి, వర్గ ఐక్యతను ఉద్భోదించాడు భగత్‌సింగ్. 'ప్రజలు తమలో తాము ఘర్షణ పడకుండా ఉండాలంటే వర్గ చైతన్యం కావాలి. తమ నిజమైన శత్రువు పెట్టుబడిదారీ విధానమని పేదలకు, కార్మికులకు, రైతులకు స్పష్టంగా తెలియాలి. కులమేదైనా..రంగేదైనా ఏ మతమైనా పేదల సమస్యలు ఒకే రకమైనవి. మతోన్మాదం, మత ఘర్షణలు పెరగటానికి మూల కారణం ఆర్థిక అంశాలే నని భగత్‌సింగ్ స్పష్టంగా గుర్తించాడు.

ఆ రోజులలో కమ్యూనిస్టు పార్టీ సరిగ్గా ఇదే చెప్పింది. శైశవ దశలో ఉన్న కమ్యూనిస్టు పార్టీ తన కార్యక్రమంలో చేపట్టవలసిన పోరాట కార్యాచరణ ముసాయిదాలో ఇలా పేర్కొన్నది. విభిన్న జాతులు, మతాల విశ్వాసాలను ఒకదానికి పోటీగా మరొక దానిని నిలబెట్టి, ప్రజల మధ్య ఘర్షణను రెచ్చగొట్టాలని చూసే బ్రిటిషు ప్రభుత్వం, స్వదేశీ దోపిడీదారుల జిత్తులమారి ఎత్తుగడల మోసంలో భారతదేశ కార్మికులు, రైతులు పడవద్దని భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపునిచ్చింది. అంటరాని వారితో సహా శ్రమజీవులందరూ ఐక్యంగా దేశీయ, బ్రిటిషు దోపిడీదార్లపై పోరాడాలని కమ్యూనిస్టు పార్టీ పిలుపునిచ్చింది. లింగ, మత, జాతి సంబంధంగా పౌరులందరికీ పూర్తి సమానత్వం ఉండాలని, రాజ్యం నుంచి మతం పూర్తిగా వేరు పడి ఉండాలని ఈ కార్యాచరణ ముసాయిదా నొక్కి చెప్పింది. ఎఐటీయుసీ, ఎఐకెఎస్, ఎఐఎస్ఎఫ్, పీడబ్ల్యూఎ లాంటి వర్గ, ప్రజా సంఘాలను ఏర్పాటు చేయటంలోనూ, వాటిని పటిష్టపరచటంలోనూ, ఈ సంఘాల ద్వారా ప్రజలను సమీకరించటంలోనూ కమ్యూనిస్టు పార్టీ చురుకైన పాత్ర నిర్వహించింది.

వలస పాలనకు అంతం పలకాలనే డిమాండ్‌తో పాటు, ప్రజాస్వామిక హక్కుల విస్తరణ, సంఘటితపడి ఆందోళనలు చేసే హక్కు అమలు చేయటం ద్వారా నిజమైన ప్రజాస్వామ్యం కోసం కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేసింది. 8 గంటల పనిదినం, స్త్రీ, పురుషులకు సమాన హక్కులు, సమాన వేతనం, ఉచిత విద్య కోసం, అస్పృశ్యత నిర్మూలన, పెత్తందారీ, జమీందారీ ప్రత్యేక హక్కుల రద్దు, దోపిడీల నిర్మూలనను కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేసింది. ఈ డిమాండ్లను లేవనెత్తి, ప్రజలను సమీకరించటం ద్వారా ప్రజల అభీష్టాలకు నిర్ధిష్ట రూపం ఇవ్వటంతో స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలు భాగస్వాములు అయ్యారు.

వలస వ్యతిరేక పోరాటంలో కమ్యూనిస్టుల భాగస్వామ్యం ఆ పార్టీ మొదటి మహాసభలో పాల్గొన్న ప్రతినిధుల కూర్పులో కనపడుతుంది. 70 శాతం మంది ప్రతినిధులు ఒకసారి లేక అంతకు మించి జైలు జీవితాన్ని అనుభవించినవారు. వీరందరి జైలు జీవితం కూడితే అది 411 ఏండ్లు ఉంటుంది. జీవితంలో సగభాగం జైలు గోడల మధ్య గడిపారు. ప్రతినిధులలో 53 శాతానికి అండర్ గ్రౌండ్ జీవితం అనుభవముంది.

భారత దేశం అనేక జాతులుగల దేశమని. ఈ జాతులన్నీ స్వేచ్ఛగా అభివృద్ధి చెందగల పరిస్థితులు ఏర్పరచ కలిగినప్పుడే దేశం సమైక్యంగా ఉండగలదని ప్రజలలో ప్రచారం నిర్వహించటం ద్వారా కమ్యూనిస్టు పార్టీ దేశ రాజకీయాలకు ఎనలేని సేవ చేసింది. సామ్రాజ్యవాదం, భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యం కోసం జరిగే పోరాటాలలో భాగంగా భారతదేశంలోని జాతుల సమస్యను కమ్యూనిస్టులు పరిశీలించారు. శ్రామిక ప్రజల ప్రయోజనాలను సమర్థిస్తూ, నిజమైన ప్రజాస్వామ్య పతాకాన్ని చేతపట్టి కమ్యూనిస్టు పార్టీ ప్రజల వద్దకు వెళ్ళేది. ప్రజా ఉద్యమాల వెల్లువలో పూర్తిగా నిమగమై పని చేసేది.

కార్మికుల, కర్షకుల పోరాటాలలో, హిందూ ముస్లింల మధ్య ఐక్యతా సాధనలో, అంటరానితనాన్ని ని ర్మూలించి, శ్రమజీవుల మధ్య సౌహార్ధతను సాధించ టంలో కమ్యూనిస్టు పార్టీ పూర్తిగా నిమగమై ఉంటే, సామ్రాజ్యవాదంతో రాజీ పడటంలోనూ, ప్రజా ఉద్యమాలను విచ్ఛిన్నం చేయటంలోనూ, మత మారణ హెూమాలు సృష్టించటంలోనూ, దేశాన్ని విభజించే మార్గంలోనూ మతోన్మాద శక్తులుండేవి. దేశ విభజ నానంతరం పంజాబ్, బెంగాలులో జరిగిన మత మారణ హెూమాల నుంచి ప్రజలను కాపాడటంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యులు అసాధారణమైన ధీరత్వాన్ని చూపారు. అల్లర్లను తిప్పికొట్టే వీరోచిత ప్రదర్శనలకు నాయకత్వం వహించారు.

మతోన్మాద శక్తులు దేశ విభజనకు తీరిక లేకుండా పనిచేస్తుంటే, కమ్యూనిస్టులు దేశ సమైక్యత కోసం నిలబడ్డారు. జాతీయ పతాకాన్ని, రాజ్యాంగాన్ని అవమాననించటంలోనూ, భారత న్యాయ స్మృతిగా మను స్మృతిని అమలు చేయాలని డిమాండ్ చేయటంలోనూ, మత శక్తులు చురుకుగా పని చేస్తుంటే, భూస్వామ్య వ్యవస్థ నిర్మూలనకు, స్త్రీ పురుషుల మధ్య సమానత్వ సాధనకు, కుల వివక్షతల నిర్మూలనకు, మతం, మత విశ్వాసాలు, తెగలు, జాతుల సంబంధం లేకుండా అందరి సమానత్వం కోసం కమ్యూనిస్టులు పని చేశారు. మతోన్మాదులు హిట్లర్, ముసోలినీ వంటి నియంతలను స్తుతిస్తుండగా, ప్రజాస్వామ్య హక్కుల విస్తారం కోసం, కార్మికులు, రైతులు, ఇతర శ్రామిక ప్రజలకు మరిన్ని హక్కులను పొందుపరచటం ద్వారా భారత రాజ్యాంగాన్ని బలోపేతం చేయటానికి కమ్యూనిస్టులు కృషి చేశారు.

ఒక్క మాటలో చెప్పాలంటే, మన దేశ శ్రేయస్సు, సమైక్యతల కోసం ప్రాణాలర్పించి నిజమైన దేశభక్తులుగా కమ్యూనిస్టులు నిలబడగా, దేశాన్ని విడగొట్టిన దేశ ద్రోహులుగా, దేశాన్ని అధిక సంఖ్యాకుల, నిరంకుశాధికారాల, నియంతత్వ దేశంగా మార్చాలని మతోన్మాద శక్తులు కోరుకున్నాయి. మనదేశం యొక్క నిజమైన ప్రగతి, కమ్యూనిస్టుల దక్పథం లోను, వారు చూపే బాట లోను ఉన్నది. తిరోగమన మతోన్మాద, హిందూత్వ శక్తుల చేతిలో దేశానికి భవిష్యత్తు లేదు.

వివస్త్ర స్వాతంత్ర భారతం..

ఎవరికి వచ్చింది స్వాతంత్రం...?
ఎప్పుడూ వచ్చింది స్వాతంత్రం...?
అర్దం శతాబ్దం నుండి
శతాబ్ద వైపు దూసుకెళ్తున్న
కనిపించని స్వాతంత్రపుజాడలు....
అవే ఆకలి చావులు,
అవే అత్యాచారాల పర్వాలు,
అవే అధిపర్యపు కోరలు,
అవే మత విద్వేష కుల రక్కసి భారతం...
ఎవరికి వచ్చింది స్వాతంత్రం...?
ఏళ్లకు యేళ్లు కాల
గర్భంలోలో కలిసిపోతున్నా
దేశంలో ఆగని ఆక్రందనలు...
పేద వాడి నోటికి కాస్త తిండినీ కూడా
అందించలేని చేత గానీ ప్రభుత్వాలు
మహిళల కు భద్రత కల్పించలేని
దౌర్భాగ్యం... నిరుద్యోగ విలయ తాండవం
ఒక వైపు, లక్షల కోట్లకి పడగలెత్తే
బకాసురులు మరో వైపు...
తిండి లేక అల్లాడిపోతున్న
ప్రజలు ఒక వైపు మత విద్వేషాలకు
రగిలిపోతున్న జనాలు మరో వైపు...
ఎవరికి వచ్చింది స్వాతంత్రం...?

మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా ఎన్ని
మొదలెట్టిన ఏం లాభం...
అదే వెనకబాటు ఛాయలు...
21వ శతాబ్దం లో వున్నమా...?
వేల ఏళ్ల కింద పురుడు పోసుకున్న
నీచ చాతుర్వర్ణ వ్యవస్థను
పునరుద్ధరిస్తున్నమా..?
మనం ఎటు వైపు వెళ్తున్నాం..?
రాజ్యంగ వైపా..?
రాచరిక పోకడల వైపా...?
నవీన భారతంలో వ్యక్తి పుజలా...?
ఎక్కడ పోతుంది సమాజం..?
నేర్చుకున్న జ్ఞానం ఇదేనా...?
సాటి మనిషిని మనిషి గా చూడలేని
వివక్ష భారతం చూడాలని
అనుకుంటున్నారా...?
నడి రోడ్డుపై వివస్త్ర ను చేసిన
సమజమా...? సిగ్గు పడు..
భారత మాతనీ చంపిన క్షణమది...
యావత్ భారతం తల దించుకునే
దుశ్చర్యలో మనం కూడా కారకులమే...
పక్క వాడికి ఏం జరిగినా పట్టించుకోని
దుస్థితిలో వున్నాం...
మన దాకా వచ్చే వరకు వేచి చూసే

ధోరణి ఇలాంటి
దుర్మార్గాలకు ఆజ్యం పోసింది...
అర్ధరాత్రి స్త్రీ నడి రోడ్డుపై
స్వేచ్ఛగా తిరగ గలిగితేనే
అసలైన స్వాతంత్రం అని ఉద్ఘాటించిన
మహాత్మా గాంధీకి,
పట్ట పగలు కూడా వివస్త్ర ను చేసిన
దౌర్భాగ్యం చూసి ఏమని చెప్పగలడో..?
ఇధి స్వతంత్రమా...?
అరాచక సామ్రాజ్యమా...?
స్వార్థ రాజకీయ
ప్రయోజనాల కోసం చేసే కుట్రలో
మతం మంటల్లో నిత్యం కాలిపోతునే వుంది,
కుల వివక్షపు జ్వాలలో
బూడిద అవుతునే వుంది...
ఎప్పటికీ ఆగేను ఈ మత విద్వేష మంటలు,
కుల రక్కసి వికతాలు....
దేశం వినాశనం వైపు పరుగులు తీస్తుంది...
అయినా పట్టించుకునే
వాడే కరువై పోయారే...
ఇదేనా మన స్వాతంత్రం...?
ఇదేనా రేపటి తరానికి మనం
ఇవ్వబోయే నవీన భారతం...?
ఎవరికి వచ్చింది స్వాతంత్రం..?

నిత్యం బానిస బతుకులు అనుభవిస్తున్న
కోట్లాది మంది భారతీయులకా..?
ఎవరికి వచ్చింది స్వాతంత్రం..?
ఆకలికి అలమటించే నిరు పేదలకా..?
ఉద్యోగ అవకాశాలు
కరువైన నిరుద్యోగుల కా...?
మతం మంటల్లో కాలిపోతున్న అభాగ్యుల
కా..? ఇంట్లో నుండి
బయటకి ధైర్యంగా పంపించ లేని
అమాయక అమ్మాయిల
తల్లి తండ్రుల కా...?
ఉపాధి లేక చదువుకు
విలువలేని సమాజంలో
బతుకుతున్న నేటి తరం
యువతరాని కా...?
రాజకీయ ఉచ్చులో
కొట్టు మిట్టాడుతున్నా ఓటర్ల కా...?
ఆకలితో చావులతో నిత్యం
చస్తున్న అనాథలకా...?
అప్పుల ఊబిలో ఉరి కొయ్యలకు
వేలాడుతున్న అన్నదాతలకా...?

- రామ్ ఠాకుర్
దున్న ఇద్దాస్(వారస)
9014660530

యోచన

నిశ్శబ్దంతో పడే మంచుబిందువులు ..సుగంధ పరిమళాలను వెదజల్లే పుష్పాలు..వికసించడానికి దోహదపడినట్లే భారతీయసంస్కృతి, ప్రపంచదేశాలను ప్రభావితం చేస్తూ వచ్చింది.ఈ భూమండలంలో పుణ్యభూమి అని ప్రశంసించబడే ప్రదేశం ఏదైనా ఉందంటే అది కేవలం భారత దేశం మాత్రమే. అలాంటి భారతావనికి స్వాతంత్ర్యం సిద్ధించి 76 వసంతాలు నిండిపోయాయి. స్వతంత్రభారతం ఈ 76 సంవత్సరాలలో ఎన్నో రంగాలలో ఎంతో ప్రగతిని సాధించింది.ఇది నిర్వివాదాంశం. బాహ్యస్వాతంత్ర్యం మిరుమిట్లు గొలుపుతున్నా వేర్పాటువాదాలు, పరమత ద్వేషాలు, పరస్పర కలహాలతో సతమతమవుతూనే ఉంది నేటి భారతం.స్రీలపై దాడులు హత్యలు,ఆత్మహత్యలు పెరిగిపోయాయి. స్వాతంత్ర్య సమరం చేసి బాహ్యశత్రువులైన ఆంగ్లేయుల్ని తరిమికొట్టాం కానీ, అరిషడ్వర్గాలను జయించలేదు. ఈ అంతరింగిక శత్రువుల్ని ఎదుర్కొని 'ఆత్మ స్వాతంత్ర్యం 'సాధించడంలో ఘోరంగా విఫలమైనందువల్లనే, దేశప్రజలను ధర్మమార్గంలో పాలించి, శాంతిసౌఖ్యాలను అందించవలసిన దేశ రక్షకులు దేశభక్షకులుగా తయారవుతున్నారు.ఈ సకల అశుభ లక్షణాలు స్వతంత్రదేశంకు నిర్వచనాలా?

మన ముఖం మనకు కనబడనట్లే మన ప్రవర్తనలో ముడతలూ మనకు కనిపించవు. ముఖానికి మెరుగులు దిద్దుకోవాలంటే అద్దం ఎలాగో మనలో మంచి మార్పు రావాలంటే ఆత్మవిమర్శ అలాగే.పూర్వాకాలంలో రాజులు, చక్రవర్తులు తమ పాలనను, ప్రవర్తనను సమీక్షించుకొనేందుకు మారువేషాల్లో వెళ్లి సామాన్య ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని తమ పాలనను విశ్లేషించుకుంటూ, తమలోపాలను సరిదిద్దుకొనేవారు.ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యధోరణి వల్ల ప్రజాస్వామ్యం అడుగంటుతోంది, వారిని మరుగుజ్జు వక్షాల్లా మార్చేస్తోంది.ఈ విధంగా నేటి పాలకుల ప్రవర్తనవల్ల ఒక విధమైన నిరాశావాదంతోదేశం నిండిపోయింది. "భ్రష్టులతో నిండిన ఈ దేశాన్ని తీర్చిదిద్దలేం" అనే నిరాశావాదం భారతీయులలో చోటుచేసుకుంది. నేను ఒంటరిగానైనా సరే దేశాన్ని కాపాడగలను, నా స్పర్శతో ఎడారులు నందనోద్యానవనాలవుతాయి, భీకరమైన పిడుగుధ్వని శ్రావ్యగానమౌతుందనీ, మహామృత్యువు మధురముక్తిగా మారుతుందన్న ఆశావాదంతో ప్రతిపౌరుడూ ముందుకు సాగాలి.నా దేశం అమరధామమని చాటాలి. ఇదే విధంగా పాలకులు త్యాగంలోనే శాశ్వతానందముందని,సర్వజనుల హితంలోనే నిజమైన సౌఖ్యముందని గుర్తెరగాలి.అప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం.

\- వేమూరి శ్రీనివాస్














77వ స్వాతంత్ర్య దినోత్సవ & నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
ఎమ్మెల్యే - ఇబ్రహీంపట్నం
ప్రజలకు ప్రజాప్రతినిధులకు,
నాయకులకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
77వ స్వాతంత్ర్య
దినోత్సవ మరియు
నవతెలంగాణ
8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ఎమ్.డి. జానీపాషా
ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్
రంగారెడ్డి జిల్లా


77వ స్వాతంత్ర్య దినోత్సవ & నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజలకు ప్రజాప్రతినిధులకు, అధికారులకు, కస్టమర్లకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
77వ స్వాతంత్ర్య దినోత్సవ మరియు
నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
Hanshu Real Estate Group
Moinabad Mandal, Ranga Reddy Dist.


77వ స్వాతంత్ర్య దినోత్సవ & నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు,
టీఆర్ఎస్ కార్యకర్తలకు, మిత్రులకు,
నవతెలంగాణ పత్రిక సిబ్బందికి, శ్రేయోభిలాషులకు
77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
మరియు నవ తెలంగాణ
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ పైలెట్ రోహిత్‌రెడ్డి
ఎమ్మెల్యే - తాండూరు
చంద్రశేఖర్‌గౌడ్
బిసి సంఘం మండల అధ్యక్షులు
గ్రా॥ మల్కాపూర్, మం॥ తాండూరు, వికారాబాద్ జిల్లా


77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు మరియు నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజలకు, ప్రజాప్రతినిధులకు,
అధికారులకు,
టీఆర్ఎస్ కార్యకర్తలకు, మిత్రులకు,
నవతెలంగాణ పత్రిక సిబ్బందికి,
శ్రేయోభిలాషులకు
77వ స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు మరియు
నవ తెలంగాణ 8వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
కొప్పుల మహేష్‌రెడ్డి
శాసనసభ్యులు - పరిగి
మం॥ కుల్కచర్ల, వికారాబాద్ జిల్లా
శ్రీమతి & శ్రీ శంకరమ్మ లోక్య
సర్పంచ్ - గ్రా॥ ఎత్తుకాల్వతాండ


77వ స్వాతంత్ర్య దినోత్సవ & నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు మిత్రులకు, మణికొండ మున్సిపాల్ సిబ్బందికి,
శ్రేయోభిలాషులకు, 77వ స్వాతంత్ర్య దినోత్సవ మరియు నవతెలంగాణ
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మణికొండ మున్సిపాల్ కార్యాలయం & సిబ్బంది
రంగారెడ్డి జిల్లా

శరవేగంగా ఐటీ కారిడార్ అభివృద్ధి

- నార్సింగి సహకార సంఘు వైస్ ఛైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి



నవతెలంగాణ-గండిపేట్

నగర శివారు గ్రామాలు ఐటీ కారిడార్‌గా శరవేగంగా అభివృద్ధికి అడుగులు వేస్తుందని నార్సింగి సహకార సంఘం వైస్ ఛైర్మెన్ కలమలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. నవతెలంగాణ 8వ వార్షికోత్సవాన్ని, స్వతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకున్ని నవతెలంగాణతో ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నార్సింగి, మణికొండ, బండ్లగూడ మున్సిపాలిటీలు ఐటీని దృష్టిలో ఉంచుకున్ని శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. పెద్ద పెద్ద కంపెనీలు కోకాపేట్, మణికొండ, గచ్చిబౌలి నార్సింగి ప్రాంతాలకు రావడంతో భూముల రేట్లు రేట్టింపు అవుతున్నాయని తెలిపారు. అభివృద్ధిలో బెంగుళూరును మించి హైదరాబాద్ నగరం అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కేసీఆర్, కేటీఆర్ హయంలోనే ఐటీ రంగం మరింత అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. కోకాపేట్‌లో భూములు ఇండియాలనే అతి ఎక్కువ ధర పలుకుతుందని తెలిపారు. నవతెలంగాణ పత్రిక నిత్యం ప్రజా సమస్యలపై పోరుడుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, ఎంపీ రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.

మంచిరేవుల గ్రామాన్ని ఆదర్శంగా చేశాం

- నవతెలంగాణకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
- మాజీ వార్డు సభ్యులు దొబ్బ మల్లేష్



నవతెలంగాణ-గండిపేట్

మంచిరేవుల గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని మాజీ వార్డు సభ్యులు దొబ్బ మల్లేశ్ తెలిపారు. నవతెలంగాణ 8వ వార్సికోత్సం సందర్భంగా ఆయన నవతెలంగాణ విలేకరితో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి కనిపించేలా రాయాలన్నారు. మాజీ సర్పంచ్ మేకల ప్రవీన్‌యాదవ్ హయంలోనే వార్డు సభ్యులుగా ఉన్న సమయంల్లోనే తమ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ప్రతీ వార్డుల్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా శాశ్వతంగా పనులు పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. ప్రజా భవన్, మంచిరేవుల గ్రామానికి మూసిపై ఫ్లైవర్ వంటి కార్యక్రమాన్ని కేసీఆర్ ప్రభుత్వం హాయంలోనే పూర్తి చేసినట్టు తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, ఎంపీ రంజిత్‌రెడ్డి సహకారంతో మంచిరేవులను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని తెలిపారు.

జెండాను గుండెల్లో ఎగరేద్దాం..

వందల సంవత్సరాల బానిస సంకెల్లనుండి విడిపడి 76సంవత్సరాల కిందట స్వాతంత్ర్య పతాకను ఎగరేసిన మన పూర్వీకుల ఘనతను స్మరించుకోవడం నేడు మనందరి కర్తవ్యం. మూడురంగుల జండా మన అస్తిత్వానికి ప్రతీక. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ అంటే ప్రస్తుత ఏలికలవలె కేవలం మూడురంగుల జండాను ఎగురేయడం, సంబరాలు చేసుకోవడం ఎంత మాత్రం కాదు. ఆ జండా రెపరెపల వెనుక దాగున్న లక్షలాది గుండెల తపనను, వేలాది జీవితాల త్యాగాలను గుర్తుచేసుకోవడం. మన స్వాతంత్రం ఎంతవిలువైనదో, రక్తతర్పణలు చేసిన నాటి త్యాగధనుల దేశభక్తి ఎంతగొప్పదో స్మరించడం, ఆలోచించడం, వారి స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడం. ఇదే త్రివర్ణపతాకానికి మనమిచ్చే నిజమైన గౌరవం.

మనం గొప్పగా చెప్పుకుంటున్న ఈ కాలం లో కూడా ఒంటరిగా పోలీసుస్టేషన్‌కు వెళ్ళడానికి జంకుతున్నాం, వ్యవస్థకు వ్యతిరేకంగా గళమెత్తడానికి భయపడుతున్నాం, సామాజిక మాధ్యమంలో కూడా స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తం చేసే సాహసం చేయలేకపోతున్నాం. అటువంటిది వందల సంవత్సరాల బానిసపాలనలో, దేశం బ్రిటిష్ కబందహస్తాలలో విలవిలలాడుతున్న కాలంలో దేశ స్వాతంత్రం కోసం ఎలుగెత్తడమే కాదు, తమ ధన మాన ప్రాణాలను తృణప్రాయంగా భారతమాత పాదాలముందు నిండు భక్తితో సమర్పించిన నాటి స్వాతంత్ర యోధుల ఘనతను, వారి నిష్కళంక దేశభక్తిని అందిపుచ్చుకోవడమే నేడు మనముందున్న కర్తవ్యం. ప్రపంచ చరిత్రలో అత్యంత పాశవిక ఘటనగా నిలిచిపోయిన 'జలియన్ వాలాబాగ్' సంఘటన ప్రపంచానికి తెలియడానికి నెలరోజులకుపైగా పట్టిందంటే నాటి నిర్బంధాన్ని ఏమని వర్ణించాలి!

నేడు సువిశాల భారతదేశం మన కండ్ల ముందు సుస్పష్టంగా కనిపిస్తున్నది. కానీ, నాడు 500 సంస్థానాల రూపంలో చిన్నాభిన్నం గా ఉన్న ప్రాంతాన్ని ఒక దేశంగా ఊహించుకుని, మాతృదేశ విముక్తికోసం ఎలుగెత్తిన నాటి తరాన్ని ఆదర్శంగా తీసుకోవాల్సింది పోయి మనలో కొందరు వారి చిత్తశుద్ధిని ప్రశ్నించడం, వికృత ఉద్దేశాలను నాటి మహనీయులకు ఆపాదించడం విడ్డూరం, దురదృష్టకరం. సర్వసత్తాక ఘనతంత్ర దేశంలో జీవిస్తూ కూడా విదేశీ పెట్టుబడులకు, సామ్రాజ్యవాదులకు దాసోహమంటున్న కొందరు నేటితరం సూడో దేశభక్తులనేమనాలి? నిర్బంధంలో కూడా రాజీపడకుండా గుండె ధైర్యాన్ని ప్రదర్శించిన, జీవితాలను తృణప్రాయంగా త్యాగంచేసిన నాటి స్వాతంత్ర యోధుల నిజాయితీని, నిష్కళంక దేశభక్తిని, ఔన్నత్యాన్ని దురుద్దేశంతో తూలనాడటం ఆకాశం మీద ఉమ్మేయడమే.

మువ్వన్నెల జండావెనుక దాగున్న మన పూర్వుల ఉద్దేశాలను, ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, కులమతాలకతీతమైన శాంతి, సహనం, సామరస్యాల ఔన్నత్యాన్ని నిలబెట్టడం, కొనసాగించడంలోనే మన దేశభక్తి దాగున్నదనేది అక్షరసత్యం. ఏడున్నర దశాబ్దాల కిందట ఆ స్ఫూర్తిదాతలు మనకందించిన ఆ జయకేతాన్ని నిజంగా ఎగురేయాల్సింది మనింటి గోడలమీదనో, సందుచివర జండాగద్దెలమీదనో కాదు, మన గుండెల మీద.



నవతెలంగాణకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

- కో-ఆప్షన్ సభ్యులు ఎండీ మయిముద్‌ఆలీ



నవతెలంగాణ-గండిపేట్

ప్రజా సమస్యలను నిత్యం వెలికి తీస్తున్న నవతెలంగాణకు ఈ సందర్భంగా 8వ వార్సికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్న ట్టు నార్సింగి కో-ఆప్షన్ సభ్యులు ఎండీ మయిముద్ ఆలీ తెలిపారు. నవతెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురష్కరించుకుని ఆయన నవతెలంగాణతో ముచ్చటించారు. నవతెలంగాణ నిజాలను వెలికితీయడంలో ముందు ఉంటుందని తెలిపారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు బయటకు తీస్తు ప్రభుత్వానికి, అధికారులకు తెలియజేస్తుందని తెలిపారు. కార్మికుల, ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించే విధంగా కథనాలు ప్రచురిస్తుందని తెలిపారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే సహకారంతో నార్సింగి మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.

ప్రజా ఊపిరిగా నవతెలంగాణ

కార్పొరేటర్ మంద రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-గండిపేట్



ప్రజా ఊపిరిగా నవతెలంగాణ నిత్యం పని చేస్తుందని కార్పొరేటర్ మంద రవీందర్‌రెడ్డి అన్నారు. నవతెలంగాణ 8వ వార్షికోత్సవం పురష్కరి ంచుకున్ని నవతెలంగాణ విలేకరితో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా వార్త పత్రికలు పనిచేయాలన్నారు. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ 4వ వార్డును దశల వారిగా అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. పాత గ్రామ పంచాయతీ బొ్డ్రాయి నుంచి మూసీ వరకు కోటి రూపాయాలతో అండర్ డ్రయినేజీ పనులు పూర్తి చేసినట్టు తెలిపారు. 50 లక్షలతో పాత గ్రామంలో సీసీ రోడ్లు, జెండా నుంచి చర్చి వరకు రూ.50 లక్షలో సీసీ రోడ్డు పనులు పూర్తి చేసినట్టు తెలిపారు. పేద ప్రజల కోసం బస్తీ దవఖానా ఏర్పాటు చేశామన్నారు. కేంద్రీయా విహయార్ పక్క కాలనీలో రూ.50 లక్షలతో సీసీ రోడ్డు పూర్తి చేసినట్టు తెలిపారు. ప్రజలకు నీటి సమస్యలు లేకుండా మోటర్లు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. ప్రజలకు ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇచ్చినట్టు తెలిపారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎంపీ రంజిత్‌రెడ్డి సహకారంతో తమ వార్డును అదర్శంగా చేశామన్నారు. తమ వార్డు డివిజన్‌ల్లో ప్రతి సమస్యను పరిష్కరించినట్టు తెలిపారు.



సమస్యలను వెలికితీయడంలో నవతెలంగాణ ముందడుగు

కార్పొరేటర్ క్యాతం పద్మావతిపాపయ్య

నవతెలంగాణ-గండిపేట్

ప్రజా సమస్యలను నిత్యం వెలికి తీయడంతో నవతెలంగాణ ముందు ఉంటుందని బండ్లగూడ కార్పొరేషన్ 7వ వార్డు కార్పొరేటర్ క్యాతం పద్మావతిపాపయ్య యాదవ్ అన్నారు. నవతెలంగాణ 8వ వార్షికోత్సవం, స్వతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకున్ని నవతెలంగాణతో మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నవతెలంగాణ పనిచేస్తుందని తెలిపారు. తమ వార్డు అభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్నామని తెలిపారు. వార్డు అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున్న నిధులు కేటాయించినట్టు తెలిపారు. ఎమ్మెల్యేప్రకాష్ గౌడ్, మేయర్ మహేందర్ గౌడ్ సహకారంతో 648 కోట్ల రూపాయాలతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. తమ వార్డుల్లో చిన్న పిల్లల కోసం 10 లక్షలతో పార్కు ఏర్పాటు చేశామన్నారు. పీఎన్‌టీ కాలనీల్లో అన్ని కాలనీల్లో అభివృద్ధి పనులను చేస్తున్నట్టు తలిపారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలు దశలవారిగా పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటు సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు వెళు తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు తరగతి గదులను ఏర్పాటు చేశామన్నారు. రాబోయో రోజుల్లో ప్రజల అశీర్వాదంతో మరింత సేవ చేస్తామన్నారు.

నవతెలంగాణకు 8వ వార్షికోవత్సవ శుభాకాంక్షలు

● నార్సింగి కౌన్సిలర్ కోటిగారి ఉషారాణి

నవతెలంగాణ-గండిపేట్

నిజాలను నిర్భయంగా నిగ్గు తేలుస్తూ మహిళలకు వారధిగా నవతెలంగాణ పత్రిక నిరంతరం పని చేస్తుందని నార్సింగి కౌన్సిలర్ కోటిగారి ఉషారాణి (ఉషమ్మ) అన్నారు. నవతెలంగాణ 8వ వార్షికోత్సవం సందర్భంగా ఆమె నవతెలంగాణతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవతెలంగాణ మహిళ సంక్షేమానికి నిత్యం కృషి చేస్తున్నట్టు తెలిపారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై నిజాలను నిర్భయంగా బయటపెడుతుందని తెలిపారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. పత్రికలు ఎప్పుడైనా ప్రజల సమస్యలను ప్రభుత్వాలకు చూపించే విధంగా ఉండాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నార్సింగి మున్సిపాలిటీల్లో ఎక్కువ మంది మహిళలే ప్రతినిధులుగా ఉన్నారని గుర్తు చేశారు. కానీ వారి స్థానంలో ఇప్పటికి పురుషులే



కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం గుర్తించి అన్ని కార్యక్రమాల్లో మహిళ ప్రతినిధులే పాల్గొనేలా అవగాహన కల్పించాలని తెలిపారు. నార్సింగి మున్సిపాలిటీల్లో 17వ వార్డును పార్టీలకతీతంగా అభివృద్ధి చేసినట్టు తెలిపారు. మా ప్రభుత్వం లేనప్పటికి వార్డుల్లో అన్ని సమస్యలు పరిష్కరించినట్టు తెలిపారు. వాటర్ పైపులైను, డ్రయినేజీ, సీసీ రోడ్లను ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేశామన్నారు. 17వ వార్డుల్లో మిషనర్ భగీరథ ట్యాంకు మంజురు చేయించడంలో తమ పాత్ర కీలకమన్నారు. అనేక ప్రజల సమస్యలు పింఛన్లు, రేషన్ కార్డుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించినట్టు తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరం అయ్యే విధంగా కృషి చేసినట్టు తెలిపారు. నార్సింగిలో 150కి పై పొదుపు సంఘాలు ఉన్న డ్వాక్ర భవనం లేదన్నారు. నార్సింగిలో ప్రభుత్వ వైద్య సదుపాయం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వంద పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు నార్సింగిలో ఇంటర్, డిగ్రీ, కాలేజీలను ఏర్పాటు చేయాలన్నారు. కేసీఆర్ సర్కారు హయంలో ఇంటి పన్నులు, విద్యుత్ బిల్లులు ఇష్టరాజ్యంగా పెంచుతూ సామాన్యుల నడ్డివిరుస్తున్నారని ఆరోపించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. అప్పుడే ప్రజల సమస్యలు పరిష్కరం అవుతాయని తెలిపారు.

ప్రజలకు నిజాలను చెప్పాలి

● నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

● యువకార్పొరేటర్ షాపూరం శ్రీనాథ్‌రెడ్డి

నవతెలంగాణ-గండిపేట్

ప్రజలను నిజాలను నిర్భయంగా చేప్పుతున్న నవతెలంగాణకు 8 వార్షికోత్సవానికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్టు యువ కార్పొరేటర్ షాపూరం శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. వార్షికోత్సవాన్ని పురష్కరించుకున్ని ప్రత్యేకంగా నవతెలంగాణతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవతెలంగాణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలియజేస్తుందని తెలిపారు. అధికార, ప్రతిపక్ష పాత్రలను నిర్భయంగా రాస్తుందని తెలిపారు. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ హైదర్షాకోట్ ఐదవ వార్డుల్లో నెలకొన్న సమస్యలు, చేస్తున్న అభివృద్ధి పనులను ప్రచురించడంలో ముందు ఉంటుందని తెలిపారు. వార్డులో నెలకొన్న సమస్యలు ఇప్పటికి అన్నింటిని పరిష్కరించినట్టు తెలిపారు. సాయిబాబ కమాన్ నుంచి బాబ గుడి వరకు కోటీ రూపాయాలతో సీసీ రోడ్డును ఏర్పాటు చేశామన్నారు. తమ వార్డుల్లో ప్రజలను నిత్యం వేదిస్తున్న సమస్య నుంచి శాశ్వతంగా డంపింగ్ యార్డును పూర్తిగా తొలగించినట్టు తెలిపారు. సౌభాగ్య నగర్ కాలనీల్లో విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తూ కొత్త స్తంభాలను ఏర్పాటు చేశామన్నారు. సాయిరాంనగర్ కాలనీలో పార్కుల్లో 4 వందల



మీటర్ల వరకు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేశామన్నారు. సాయిరాం ఎంక్లేవ్‌ల్లో సీసీ రోడ్డుతో పాటు సొంత నిధులతో సీసీ కెమోరాలను ఏర్పాటు చేశామన్నారు. మంచినీటి వసతితో పాటు మౌలిక వసతులను కల్పించినట్టు తెలిపారు. రాబోయో రోజుల్లో ఐదవ వార్డుల్లో కమ్యూనిటి భవనాలు, పార్కులను ఏర్పాటు చేసి ప్రజలకు అంకితం చేస్తామన్నారు.

ప్రజల గుండెల్లో నవతెలంగాణ



● కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి

నవతెలంగాణ-గండిపేట్

ముక్కు సూటీగా కొత్త కొత్త శీర్షికలతో నవతెలంగాణ ప్రజల గుండెల్లో ఉంటుందని కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి అన్నారు. నవతెలంగాణ8వ వార్సికోత్సవం సందర్భంగా ఆయన నవతెలంగాణతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ వార్డుల్లో జరిగిన అభివృద్ధి పనులను, ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు నవతెలంగాణ ప్రచురించిందని తెలిపారు. రానున్న రోజుల్లో నవతెలంగాణ పత్రిక మరింత విస్తరించాలని తెలిపారు. ప్రజల సమస్యలను వెలికితీసి ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులు కదిలేలా కథనాలు ప్రచురిస్తుందని తెలిపారు. కోకాపేట్ ఐదవ వార్డుల్లో రాజీవ్ గృహ కల్పల్లో 2 కోట్ల రూపాయాలతో కమ్యూనీటి హల్ భవనం ఏర్పాటు చేశామన్నారు. ప్రేస్టేజీ వారి సహకారంతో 2 కోట్లతో కొత్తగా స్కూల్ భవనాన్ని ఏర్పాటు చేశామన్నారు. రూ.50 లక్షలతో మంచినీటి పైపు లైన్లు వేశామన్నారు. 2 కోట్ల రూపాయాలతో డ్రయినేజీ, 3 కోట్లతో సీసీ రోడ్డు పనులు చేసినట్టు తెలిపారు. కోటీ రూపాయాలతో బీటీ రోడ్డును ఏర్పాటు చేశామన్నారు. రూ.4 కోట్లతో కుల సంఘాల భవనాల పనులు జరుగుతున్నట్టు తెలిపారు. రూ.45 లక్షలతో యూత్ భవనం ప్రారంభానికి సిద్ధమవుతుందని తెలిపారు. కోటీ రూపాయాలతో శ్మశాన వాటికల్లో మరుగుదొడ్లు, స్నానాల గదులను ఏర్పాటు చేశామన్నారు. రూ. 40 లక్షలతో యూత్ కోసం క్రీడా ప్రాంగణం, ఓపెన్ జీమ్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రూ. 50 లక్షలతో కమ్యునీటి హల్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.

ప్రజల పక్షాన నవతెలంగాణ నిత్యం పోరాటం

● నార్సింగి కౌన్సిలర్ డాక్టర్ పత్తి శ్రీకాంత్‌రావ్

నవతెలంగాణ-గండిపేట్

ప్రజల పక్షాన నవతెలంగాణ నిత్యం పోరాటం చేస్తుందని నార్సింగి కౌన్సిలర్ డాక్టర్ పత్తి శ్రీకాంత్‌రావ్ అన్నారు. నవతెలంగాణ 8వ వార్షికోత్సవాన్ని పురష్కరించుకున్ని ఆయన నవతెలంగాణతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవతెలంగాణ ప్రజలకు నిత్యం ప్రజల సమస్యలను వెలికితీస్తుందని తెలిపారు. ప్రజా సమస్యలను అధికారులు, ప్రతినిధులు దృష్టికి తీసుకేళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. నిజాలను నిర్భయంగా కథనాలను, వార్తలను ప్రచురిస్తుందని తెలిపారు. నార్సింగి మున్సిపాలిటీగా ఏర్పాటు అయనప్పటి నుంచి తాము చేస్తున్న అభివృద్ధి పనులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. నార్సింగి ఆరో వార్డుల్లో ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ అందుబాటులో ఉంటున్నట్టు తెలిపారు. ఎస్సీ, ముస్లీం బస్తీలతో పాటు బృందవన్ సెవన్ హిల్స్ కాలనీల్లో మంచినీటి పైపులు కొత్తగా ఏర్పాటు చేశామన్నారు. వార్డు మొత్తం డ్రయినేజీతో పాటు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. హరితహారంలో భాగంగా ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసినట్టు తెలిపారు. బృందవన్ కాలనీల్లో ఓపెన్ పార్కుతో పాటు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేశామన్నారు. కోకాపేట్ రోడ్డు నుండి గోషాల వేనుక వరకు బీటీ రోడ్డు వేయించామన్నారు. ఎస్సీ బస్తీల్లో నూతన కమ్యునీటి భవనం ఏర్పాటుకు రూ.80 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. గిరిగిరిగడ్డ కాలనీలో మంచినీటి పైపులు, విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశామన్నారు. శ్మశాన వాటిక అభివృద్ధికి



రూ.59 లక్షలతో వాటర్ ట్యాంక్, ప్రహరీ గోడ, లోపల సుందరీకరణ పనులు జరుగుతున్నట్టు తెలిపారు. బృందవన్ కాలనీల్లో మిషన్ భగీరథ కొత్త ఏర్పాటు చేసి ప్రారంభానికి సిద్ధం చేసినట్టు తెలిపారు. తమ వార్డుల్లో దాదాపు 90 శాతం పనులు పూర్తి చేశామన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. అభివృద్ధి ప్రజలు సహకరించాలని కోరారు.

ప్రజా సమస్యలను వెలికితీయాలి

అల్వాల మహేష్‌రెడ్డి డైరెక్టర్

నవతెలంగాణ-గండిపేట్



ప్రజా సమస్యలను వెలికితీయడంలో నవతెలంగాణ ముందు ఉంటుందని అల్వాల మహేశ్‌రెడ్డి తెలిపారు. 8వ వార్సికోత్సవం సందర్భంగా మంచిరేవుల వేణుగోపాల స్వామి టెంపుల్ డైరెక్టర్ అల్వాల మహేష్‌రెడ్డి నవతెలంగాణతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవతెలంగాణ సమాజంలో ఉన్న సమస్యలు, పేద ప్రజల స్థితిగతులపై నిత్యం ప్రచురిస్తుందని తెలిపారు. దీంతో పాటు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. మంచిరేవుల గ్రామాన్ని బీఆర్ఎస్ సర్కారు హయంలోనే అభివృద్ధి సాధించిందన్నారు. పేద ప్రజల సమస్యలను వెలికితీసి ప్రజాప్రతినిధులు, అధికారులను కదిలించే విధంగా నవతెలంగాణ పత్రిక పనిచేస్తుందని తెలిపారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నార్సింగి, మంచిరేవుల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో నవతెలంగాణ మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా నవతెలంగాణకు 8వ వార్సికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా సమస్యలను నిత్యం ప్రచురించాలి

నార్సింగి కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పెద్దపులి కృష్ణ

నవతెలంగాణ-గండిపేట్



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న వైఫల్యాలను కడిగేస్తూ నవతెలంగాణ ప్రజా గొంతుకవ్వాలని నార్సింగి కాంగ్రెస్ మున్సిపల్ జనరల్ సెక్రటరీ పెద్దపుల్లి కృష్ణ (కిషన్ డాక్టర్) అన్నారు. నవతెలంగాణ 8వ వార్సికోత్సవం సందర్భంగా ఆయన నవతెలంగాణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. పత్రిక ప్రజలకు, ప్రభుత్వానికి వారిధిగా పనిచేయాలన్నారు. నవతెలంగాణ నూతన ఒరవడితో ముందుకు సాగుతూ నిత్యం ప్రజా సమస్యలను బయటకు తీసి పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. రంగారెడ్డి జిల్లా అభివృద్ధిలో వెనుకబడటానికి కారణం స్థానిక పాలకపక్షం అన్నారు. కోట్ల విలువ చేసే భూములను అమ్ముకున్ని కేసీఆర్ సర్కారు ఖజాన నింపుకుంటుందన్నారు. ప్రజలకు నోట్, కోటర్ సీసాతో మళ్లి మోసం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా కోకాపేట్, బుద్వేల్, ఇతర ప్రాంతాల్లో ఉన్న సర్కారు భూములను మింగేయడం దారుణమన్నారు. అభివృద్ధి అంటూ జపం చేస్తున్న కేసీఆర్ సర్కారు గండిపేట్ మండలంలో డిగ్రీ, ఇంటర్, సివిల్ అస్పత్రిని ఏర్పాటు చేయలేని దుస్థితిలో ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఇంటర్, డిగ్రీ కళాశాలలు, సివిల్ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలేని తెలిపారు. పేదలు పడుతున్న కష్టాలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని వాపోయారు. డుబల్ బెడ్‌రూం, దళితులకు మూడెకరాలు, దళితబంధు, బీసీ బంద్‌లను ఇప్పటికి పూర్తి చేయలేదని విమర్శించారు. ఇప్పుడు మళ్లీ ప్రజలను గృహలక్ష్మి పేరుతో మరోసారి మోసం చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెలుస్తుందని తెలిపారు.

పేదల పక్షాన నవతెలంగాణ

నార్సింగి సహాకార చైర్మెన్ తోలుకట్ట కృష్ణ

నవతెలంగాణ-గండిపేట్



పేదల పక్షాన నవతెలంగాణ ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను వెలికితీస్తుందని నార్సింగి సహకార చైర్మన్ తోలుకట్ట కృష్ణ తెలిపారు. నవతెలంగాణ 8వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన నవతెలంగాణతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నవతెలంగాణ కొండంతా అండగా ఉంటుందన్నారు. రైతులకు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేడయంలో ముందు ఉంటుందని తెలిపారు. దీంతో పాటు ప్రజల సమస్యలు, రైతుల సమస్యలను వెలికితీసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో నవతెలంగాణ పత్రిక ముందు ఉంటుందని తెలిపారు. రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ వంటి పథకాలను ఎప్పటికప్పుడు లెక్కలతో సహ ప్రచురిస్తుందని తెలిపారు. నార్సింగి మున్సిపాలిటీల్లో తక్కువగా ఉన్న వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు సహాకార సంఘం తరుపున కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఖానాపూర్‌ల్లో ఏర్పాటు చేసిన రైతు భవనంలో రైతులకు పంటలపై లాభాలపై వ్యవసాయాధికారులు అవగహాన కల్పిస్తున్నారని తెలిపారు. రాబోయే రైతులకు మేలు జరిగేలా ఎక్కువ కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.

పరిశోధన లేక...వేదన


అవి
మారుమూల గ్రామాలు..
ఆసియాఖండంలోనే ఎత్తైన ప్రాంతాలు.
వాయు, శబ్ద కాలుష్యానికి దూరంగా ప్రశాంత జీవనం గడుపుతున్న పల్లెలవి. పచ్చని పంటలు, విస్తారంగా పెరిగిన అడవులతో కూడిన కొండలు, గుట్టలు. పక్షుల కిలకిలరావాలతో అలలాడుతూ ఆహ్లాదాన్ని పంచుతున్న పరిసరాలు. అడవి జీవరాసులకు నెలవైన ప్రాంతాలు. ఇంకేముంది.. ఎలాంటి ఇబ్బంది లేకుండా ఖగోళ పరిశోధనలు జరుపుకునేందుకు నెలవైన ప్రాంతమది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని 1970లోనే పల్లెకు చేరాయి. ఖగోళ పరిశోధనలు విస్తృతంగా అభివృద్ధి చెందుతూ విశ్వరహస్యాలు ఛేదిస్తూ విశ్వరహాశ్యాలు ప్రపంచమే కుగ్రామానికి చేర్చిన మేటి పరిశోధన కేంద్రం జాపాల-రంగాపూర్ అబ్జర్వేటరీ. ఎన్నో పరిశోధనలతో అంతరిక్షంలో కొత్తకొత్త విషయాలను వెలుగు చూపిన ప్రతిష్టాత్మక నిజామియా అబ్జర్వేటరీ ఖగోళ పరిశోధన కేంద్రమిది. కానీ నేడు ఎలాంటి శోధన లేక వేదన పడుతోంది. యునివర్సిటీ యాజమాన్యం సైతం దాన్ని గాలికొదిలేసింది. యునివర్సిటీ యాజమాన్యం సైతం దాన్ని గాలికొదిలేసింది.

ననవతెలంగాణ-రంగారెడ్డిప్రతినిధి

- అలంకార ప్రాయంగానే నక్షత్రశాల
- 1968లో నిర్మాణాలు పూర్తి
- 1970 నుంచి పరిశోధనలు ఆరంభం
- 1980 నుంచి నిలిచిపోయిన పరిశోధనలు
- అదే ఏడాదిలో 'కరోన'ఛాయ చిత్రాన్ని అందించిన కేంద్రం
- ఖగోళ పరిశోధనలో జాపాల-రంగాపూర్ అబ్జర్వేటరీ ముందంజ
- 250 ఎకరాల్లో విస్తరించిన కేంద్రం
- జాతీయ పక్షులు, అడవి జీవరాసులకు రక్షణ కవచం
- ఎన్నో పరిశోధనలు అందించిన నక్షత్రశాల











1968వ సంవత్సరానికి ముందు బేగంపేటలో నిజామియా అబ్జర్వేటరీ ఉండేది. ఇది ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఆస్ట్రానమీ విభాగంతో అనుసంధానమై ఉండేది. ఖాగోళశాస్త్ర పరిధోధనలు అప్పట్లో ఈ అబ్జర్వేటరీ నుండి విరివిగా సాగేవి. అనంతరం నగరంలో పెరిగిపోతున్న వాతావరణ కాలుష్యం ఖాగోళశాస్త్ర పరిశోధనలకు తీవ్ర ఆటంకంగా మారింది. తద్వారా కోట్ల రూపాయలు వెచ్చించి చేసిన ప్రయోగాల్లో ఖచ్చితమైన ఫలితాలు రాబట్టలేకపోయారు నాటి శాస్త్రవేత్తలు. దీంతో నగరానికి దూరంగా కాలుష్య ప్రభావం లేని ప్రాంతానికి పరిశోధన కేంద్రాన్ని మార్చాలని నాటి అధికారులు నిర్ణయించారు. ఆ మేరకూ నగరం చుట్టూ ఉన్న మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ పరిసర జిల్లాల్లోని భూములను వెతికారు. కానీ ఆయా జిల్లాలోని నగరానికి 50కిలోమీటర్ల దూరంలోని పల్లెల్లో అనువైన ప్రాంతం లభించలేదు. చివరకు ఎత్తైన గుట్టలు, విశాలమైన భూములు అనువుగా ఉంటూ నగరానికి 50 కిలోమీటర్ల దూరంలోని మారుమూల ప్రాంతమైన రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని రంగాపూర్-జాపాల గ్రామాల మధ్య ఎత్తైన గుట్టల అటవీ ప్రాంతంలోని అడవి అనువైనదిగా అధికారులు ఎంపిక చేసుకున్నారు. వెంటనే నగరంలోని పరిశోధన కేంద్రాన్ని ఇక్కడకు తరలించారు. ఇక్కడ సుమారు 250 ఎకరాల భూమిని కొనుగోలు చేసి సువిశాల ప్రాంతంలో అబ్జర్వేటరీని ఏర్పాటు చేశారు. నాటి నుంచి అనేక పరిశోధనలను ఇక్కడి నుంచే జరిపారు. ఖచ్చితమైన ఫలితాలను రాబట్టారు. అందులో భాగంగానే 1968 సంవత్సరంలో నిర్మాణం పూర్తైన తరువాత అంతరిక్ష రహాస్యాలను చేధించాలనే ముఖ్య ఉద్దేశంతో అమెరికా నుండి తెప్పించిన 48అంగుళాల టేలీస్కోప్‌ను ఇక్కడ అమర్చారు. తరువాత 1970దశకం నుంచి ఈ అబ్జర్వేటరీ తన పరిశోధనలు కొనసాగించింది.



విస్తృత పరిశోధనలు..

1970 నుంచి ఇక్కడ పరిశోధనలు ప్రారంభించారు. 1980వ సంవత్సరంలో ఏర్పడిన సూర్యగ్రహణ వివరాలను ఈ కేంద్రం సమగ్రంగా ఇవ్వగలిగిందంటే అతిశయోక్తి కాదు. ఈ కేంద్రం సహాయంతోనే అప్పట్లో "కరోన"ఛాయ చిత్రాన్ని తీయగలిగారు. పదేళ్ల పాటు విస్తృతంగా సేవలందించిన అనంతరం ఈ కేంద్రంలోని టెలీస్కోప్‌లోనూ, ఇతర విభాగాల్లో సాంకేతిక లోపా లు తలెత్తాయి. ఈ వరిశోధన కేంద్రాన్ని కేంద్రాన్ని ఆధునికరించాలనే ఉద్దేశంతో అప్పట్లో ఉస్మానియా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ రూ.81లక్షలు కేటాయించింది. ఈ నిధులతో టెలీస్కోఫ్‌లోని అనేక భాగాలను మరమ్మతులు చేయడంతో పాటు నూతన పరికరాలను డిటెక్టర్లను, మోటార్లను ఏర్పాటు చేశారు.

శాఫ్ పథకం నుంచి నిధులు...

ఉస్మానియా యూనివర్సిటీ అనుబధంగా ఉన్న కేంద్రం జాతీయ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో యూజిసి భావించి మళ్లీ ఆదునికీకరణలో భాగంగా శాప్ పథకం కింద యూజీసీ అప్పట్లో రూ.55లక్షలు కేటాయించింది. ఆ తరువాత కేటాయించిన నిధులలో ఖగోళ శాస్త్ర పరిశోధనలు ఆశించిన మేరకు ఫలితాలు వస్తాయని భావించినా యూజీసీకి ఆశించిన రీతిలో రాలేదనే చెప్పాలి. ఆ తరువాత 1998 సంవత్సరం నుంచి పూర్తిగా ఇక్కడి నుంచి పరిశోధనలనే నిలిపివేశారు.


క్వార్టర్లు నిరుపయోగం

అబ్జర్వేటరీ ఖగోళ పరిశోధన అటవి ప్రాంతంలో అప్పట్లోనే లక్షలు ఖర్చు చేసి ఉద్యోగులకు, సిబ్బందికి పటిష్ఠమైన గృహాలను గెస్ట్‌హౌజ్‌లను నిర్మించారు. ప్రస్తుతం అక్కడ ఎవరూ ఉదోగులు ఉండకపోవడంతో గృహాలు శిధిలావస్తకు చేరుకున్నాయి. 46 ఏళ్ల క్రితం విస్తృత పరిశోధనలు జరుగుతున్న సమయంలో ఈ అబ్జర్వేటరీ కేంద్రానికి పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు, విద్యార్థులు వచ్చేవారు. ప్రస్తుతం పరిశోధనలు లేక పరికరాలన్నీ నిరుపయోగంగా ఉంటున్నాయి.

మళ్లీ గుర్తింపు తెస్తామన్నారు...

నగరానికి అతి సమీపంలో ఉన్న ఈ ఖగోళ పరిశోధన కేంద్రానికి 250ఎకరాల భూమి ఉంది. 1980 దశకం నుంచి నేటి వరకు ఎలాంటి పరిశోధనలు నిర్వహించకుండా యునివర్సిటీ అధికారులు వదిలేశారు. దీంతో పరిశోధన కేంద్రంతో పాటూ 250 ఎకరాల భూమి నిరుపయోగంగా ఉంది.

ప్రభుత్వం ఏదైన ప్రభుత్వరంగ సంస్థలకు కేటాయిస్తుందనే ఉద్ధేశంతో స్థానికుల కోరిక మేరకు ఉస్మానియో యూనివర్సిటీ అధికారులు ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంటు, వ్యవసాయ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని 2011 ఫిబ్రవరి 3న మళ్లీ గుర్తింపు తేవడం కోసం ఈ కేంద్రంలో సైన్స్‌ఫెర్‌ను ఏర్పాటు చేశారు. అదే విధంగా వ్యవసాయ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. కానీ కార్యరూపం దాల్చలేదు. ఒక్కప్పుడు వెలుగు వెలిగిన ఖగోళ పరిశోధన కేంద్రానికి పూర్వ వైభవం తీసుకురావాలని నియోజకవర్గ ప్రజలు ఇప్పటికైన ఓయూ అధికారులను కోరుతున్నారు.




77వ స్వాతంత్ర్య దినోత్సవ & నవతెలంగాణ
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అన్ని రకముల మందులు, విత్తనములు
మరియు కూరగాయల విత్తనములు
లభించును
ప్రొ॥ ఆర్. తిరుపతయ్య
సెల్: 9441230211
తిరుమల సీడ్స్ పెస్టిసైడ్స్ & ఫర్టిలైజర్
ఇ.నెం.5-160, హైద్రాబాద్ రోడ్, మాల్ గ్రా॥, యాచారం, రంగారెడ్డి జిల్లా -502 509


77వ స్వాతంత్ర్య దినోత్సవ & నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజలకు ప్రజాప్రతినిధులకు, నాయకులకు,
అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
77వ స్వాతంత్ర్య దినోత్సవ మరియు
నవతెలంగాణ
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఇంజమూరి రాంరెడ్డి
కాంగ్రెస్ మండల అధ్యక్షులు
ఏర్పుల రాజు
కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్
మం॥ మంచాల, రంగారెడ్డి జిల్లా


77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు మరియు
నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కె. పద్మావతి పాపయ్య యాదవ్
MEGA MEDICAL MART
3-51A, Brudavan Colony, Bandlaguda Jagir,
Gandipet (M), Rangareddy Dist. Cell : 8121007939
Dr. K. Arjun Yadav
Doctor of Pharmacy


77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు,
బీఆర్ఎస్ కార్యకర్తలకు, మిత్రులకు,
నవతెలంగాణ పత్రిక సిబ్బందికి, శ్రేయోభిలాషులకు
77వ స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు మరియు
నవ తెలంగాణ 8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
దొబ్బ మల్లేశం
మాజీ వార్డు సభ్యులు - మంచిరేవుల


77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీ నాయకులకు,
కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, రైతు సోదరులకు
77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
దార్గుపల్లి రేఖ యాదగిరి, చైర్మన్ నార్సింగి మున్సిపాలిటీ


77వ స్వాతంత్ర్య దినోత్సవ మరియు నవ తెలంగాణ
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజలకు ప్రజాప్రతినిధులకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
77వ స్వాతంత్ర్య దినోత్సవ మరియు
నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
- మీ శ్రేయోభిలాషి
నవతెలంగాణ 2015-2023 ANNIVERSARY CELEBRATIONS
షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ
మం॥ ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా


77వ స్వాతంత్ర్య దినోత్సవ & నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజలకు ప్రజాప్రతినిధులకు, నాయకులకు,
అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
77వ స్వాతంత్ర్య దినోత్సవ మరియు నవతెలంగాణ
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఇంద్రకంటి రాకేశ్‌గౌడ్
బీఆర్ఎస్ యువజన సంఘం సీనియర్ నాయకులు
గ్రా॥ నేదునూరు, మం॥ కందుకూరు, రంగారెడ్డి జిల్లా

నిజాలను నిర్భయంగా రాయాలి

- నవతెలంగాణ దిన పత్రికకు 8వ వార్సికోత్సవ శుభాకాంక్షలు
- కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్



నవతెలంగాణ-గండిపేట్

నిజాలను నిర్భయంగా నవతెలంగాణ పత్రిక యజమాన్యం రాస్తుందని కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ తెలిపారు. నవతెలంగాణ 8వ వార్సికోత్సవం సందర్భంగా కార్పొరేటర్ నవతెలంగాణ విలేకరితో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను నిత్యం నవతెలంగాణ వెలికితీస్తూ ముందు వరుసలో ఉంటుందని తెలిపారు. పత్రిక రంగంల్లో నవ తెలంగాణ అణగారిన వర్గాల తరపున పోరాడుతుందని తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకు వారిధిగా పని చేస్తుందన్నారు. సమస్యలను ఎప్పటికప్పుడూ వెలికి తీసి అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్తుందన్నారు. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ మొదటి వార్డుల్లో నవ తెలంగాణలో వచ్చిన కథనాలకు స్పందించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. గందంగూడలో మొదటి వార్డుల్లో అభివృద్ధి పనులు పూర్తి చేసినట్టు తెలిపారు. శివసాయినగర్‌లో రూ.60 లక్షలతో ఫ్రీడం నూతన పార్కును ఏర్పాటు చేశామన్నారు. కోటి 20 లక్షలతో డ్రయినేజీ, సీసీ రోడ్డు పనులను, సుబ్రమణ్యం కాలనీల్లో 26 లక్షలతో డ్రయినేజీ, బీఎంఆర్ విష్ణుపురి కాలనీల్లో 36 లక్షలతో సీసీరోడ్డు, డ్రయినేజీ, విద్యనగర్, వెంకటేశ్వర్ కాలనీల్లో 80 లక్షలతో డ్రయినేజీ, విద్యనగర్ 12 లక్షలతో సీసీరోడ్డు, డ్రయినేజీ, దతాంత్ర్యేయా కాలనీ 16 లక్షలతో డ్రయినేజీ బృందవన్ కాలనీల్లో 10 లక్షలతో సీసీ రోడ్డు, శ్రీనివాస్ నగర్‌ల్లో 86 లక్షలతో సీసీ రోడ్డు, ఇందిరమ్మ కాలనీల్లో 15 లక్షలతో డ్రయినేజీ, తిరుమలహిల్స్ కాలనీల్లో 10 లక్షలతో పార్కు, 35 లక్షలతో సీసీ రోడ్డు ఏర్పాటు చేశామన్నారు. పెండింగ్‌లో ఉన్న మిగతా పనులను దశల వారిగా పూర్తి చేస్తామన్నారు. గంధంగూడ మొదటి డివిజన్‌ల్లో మొత్తం 12 కోట్ల రూపాయాలతో అభివృద్ధి పనులు చేసినట్టు తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎంపీ రంజిత్‌రెడ్డి, మేయర్ మహేందర్ గౌడ్, డిప్యూటీ మేయర్ సహాకారంతో తమ వార్డును అదర్శంగా చేశామన్నారు. ఎక్కువ శాతం పేదలు నివసిస్తున్న తమ వార్డును రాబోయో రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.

అజరామరం మన స్వాతంత్ర్యం

భారతదేశం సామ్రాజ్యవాదుల చెర నుండి బయటపడి స్వతంత్ర్య దేశంగా అవతరించి 76 సంవత్సరాలైంది. స్వాతంత్ర్య సాధన కోసం నేలకొరిగిన అసంఖ్యాకుల త్యాగనిరతికి పునరంకితమయ్యే ఉద్విగ్న సమయమిది. గాంధీ, నెహ్రూ, పటేల్ అకుంఠిత పోరాట పటిమకు ముందు రాణి లక్ష్మీబాయి, మంగల్ పాండే, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ అస్ఫకుల్లా ఖాన్, రామ్ ప్రసాద్ బిస్మిల్, ఉద్ధం సింగ్ వంటి ఎందరో త్యాగధనుల ఫలితమే మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్ర్యం. దేశానికి స్వతంత్రాన్ని సిద్ధించి పెట్టిన అమరవీరులకు భారత జాతి సర్వదా రుణపడి ఉంటుంది. మన స్వాతంత్ర్య సంగ్రామం అజరామరమైనది, శత్రుశేషం లేనిది. చాలా దేశాలు స్వాతంత్ర్యాన్ని పొంది ఉండవచ్చు, అట్టి స్వాతంత్రం కోసం ఆ దేశ సైనికులు వీరోచితంగా పోరాటం చేసి ఉండవచ్చు, కానీ మన స్వాతంత్ర్య సంగ్రామంలో అసంఖ్యాకమైన ప్రజానీకమే అన్ని రకాల సైన్యం. అహింసా, శాంతి, సత్యాగ్రహాలే ఆయుధాలుగా పోరాడి సాధించిన ప్రత్యేకత ఇది. దేశానికి స్వాతంత్ర్యంతో పాటు, దాదాపు 12లక్షల మంది చనిపోయి, కోటిన్నర మంది నిరాశ్రయులైన, దేశ విభజన గాయాన్ని మిగిల్చిన ఆంగ్లేయుల దుర్నీతిని ఈ జాతి ఎన్నడు మర్చిపోదు. సంకుచిత వాదనతో మతరాజ్యంగా పాకిస్థాన్ ఏర్పడినప్పటికీ, ఏడు మతాలు వందలకొలది కులాలతో 22 అధికారిక భాషలు 122 బహుళ ప్రాచుర్యం గల భాషలు, 1600 ఇతర మాట్లాడగలిగిన భాషలతో విరాజిల్లుతున్న భారతదేశం సర్వమతాలకు నిలయమై లౌకిక రాజ్యంగా భిన్నత్వంలో ఏకత్వంగా విరాజిల్లుతున్నది.

200ఏండ్ల ఆంగ్లేయుల పాలన కన్నా ముందే వందల సంవత్సరాలుగా భారతదేశం విభిన్న కులాలకు, భాషలకు, ఆచారాలకు ఆలవాలమై ఉన్నది. మతమనే ప్రస్తావన అత్యాధునికమైనది. ప్రపంచంలోని అనేక దేశాల మాదిరిగానే భారతదేశంపై కూడా ఎందరో సామ్రాజ్యవాదులు దండెత్తడం, కొంతకాలం పాలన సాగించడం ఆ తర్వాత అది మరొకరి సొంతం కావడం జరిగింది. ఆక్రమించుకున్న ప్రతి ఒక్కరూ తమ మతాన్ని, అభిమతాన్ని, ఆచారాలను అమాయక ప్రజలపై బలవంతంగా రుద్ది బలిపశువులను చేశారు. దేశమంతా వివిధ సంస్థానాలుగా ఉండి, సంస్థానాధీశులు బ్రిటిష్‌కు దాసోహంగా ఉన్న పరిస్థితుల్లో విదేశీ పాలనను వ్యతిరేకించాలంటూ రాజుకుంటున్న ప్రతి పౌరుడి కాంక్షనూ మహాత్మా గాంధీ పెల్లుభికేలా చేసి పోరు మార్గం చూపారు. ఆయన ఆధ్వర్యంలో - కుల, మత, ప్రాంత, ధనిక, బీద అనే తారతమ్యాలు లేకుండా స్వతంత్ర సంగ్రామంలో ఆనాటి ప్రజలంతా పాల్గొన్నారు. నాటి స్వాతంత్ర్య సంగ్రామం కేవలం రాజకీయ మార్పు మాత్రమే కోరుకోలేదు. ప్రజా జీవన విధానాలలో మార్పు కోరుకున్నది, బానిసత్వం నుండి విముక్తి కోరుకున్నది, గౌరవప్రదమైన జీవితానికి నిర్దేశిత ఉపాధి లభ్యతను కోరుకున్నది, పాలకుల జవాబుదారీతనాన్ని, ప్రోద్బలాన్ని కోరుకున్నది.

నిజం నిప్పులాంటిది. ఆ నిప్పు కూడా అప్పుడప్పుడు కదల్చకుంటే నివురు గప్పి కనుమరుగయ్యే ప్రమాదం ఉన్నది. చరిత్రకు సాక్ష్యాలుగా వాస్తవాలు లిఖించబడిన పుస్తకాలను కల్పిత వార్తల వాట్సాప్ ఫార్వర్డింగ్లు రీప్లేస్ చేశాయి. ఇందులో భాగంగానే స్వాతంత్ర్య సంగ్రామ హీరోలను కనుమరుగు చేసేలా ఒక దుష్ప్రయత్నం జరుగుతోంది. దండెత్తి రాజ్యాలను స్వాధీన పర్చుకున్న నియంతల వలే ప్రజాస్వామ్య యుగంలోనూ సర్వ జనుల సమ్మిళితమైన దేశ చారిత్రక ఐక్యతకు భంగం కలిగేలా అస్తిత్వ విభజన బీజాలను వెదజల్లుతున్నారు. ప్రాంతాలూ, మతాలూ, భాషలకు అతీతంగా సాగిన స్వాతంత్ర్య సంగ్రామాన్ని కొందరు మితవాదులకు ఆపాదించజూస్తున్నారు. ఇలాంటి ప్రయత్నాల వల్ల దేశ సమైక్యత, మత సామరస్యం ప్రమాదంలో పడ్డాయి. సత్యాగ్రహం, సహాయ నిరాకణోద్యమం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో అభేద్యమైన పాత్ర పోషించి స్వాతంత్ర్య సాధనలో కీలకంగా నిలిచిన కార్మికవర్గానికి వారసులుగా, విచ్ఛిన్నకర శక్తుల పట్ల జాగరూకులై ఉండటం మన కర్తవ్యం.

జెండా పండగ రోజు సగటు మనిషి ఆలోచనలు



సాధారణ పౌరుడు ఏమి ఆలోచిస్తాడు? మన స్వతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలా? ప్రధాని చెప్తున్న ప్రగతా? దేశం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లా ? నిత్య జీవితంలో ఎదురయ్యే ఇక్కట్లా? సామాన్య మనిషి ఆశలు, ఆకాంక్షలు పాలకులకు అర్ధమవుతాయా? తన అభిప్రాయాలు పాలకులకు తెలిపే అవకాశం సగటు మనిషికి వుందా? తన వేదన ఎవరికి నివేదన చేయగలడు ? తన ఆవేదనను ఎవరు ఆలకిస్తారు? తన మనోవేదనను ఎవరు తీరుస్తారు ? స్వాతంత్ర్య వేడుకలు జరుపుకునే వేళ సగటు పౌరుడి మనసులో వుండే ఆలోచనలేమిటి? సాధారణ భారతీయుడు ఈ రోజును పండగగానే చూస్తున్నాడా? మనసు నిండా దేశభక్తి నిండి వుందా? ప్రధాన మంత్రి ఎర్ర కోట నుంచి హావభావాలతో చేసే ప్రసంగం సగటు పౌరుడికి అర్ధమ వుతుందా లేక ఊకదంపుడు ఉపన్యాసంగానే మిగిలిపోతుందా? సగటు పౌరుడు అంటే ఎవరు? ఎవరి మొఖానా సగటు పౌరుడు అని రాసి వుం డదు. మీరు, నేను అందరం సగటు పౌరులమే (పండితులైనా, పామ రులైనా, కిసాన్ అయినా, జవాన్ అయినా, ఆఫీసరైనా, గుమాస్తా అయినా). సంపాదనలో తారతమ్యాలు వుండొచ్చు. జీవన విధానంలో మార్పులు వుం డవచ్చు. కానీ అందరం సామాన్య మనుషులమే. అందరి ఆశలు, ఆకాం క్షలు దాదాపుగా ఒకటే. అది ఎవరి స్థాయికి తగ్గట్టు వారు మెరుగైన జీవి తం కోసం పడే ఆరాటం, చేసే పోరాటం. అదే జీవన తరంగం. కొద్ది మం ది ఈ పోరాటంలో నెగ్గుతారు, ఈ ఆరాతో కోట్లతోనే అశువులు బాస్తున్నారు.

మన దేశంలో చాలా వరకు ప్రభుత్వమే శాసిస్తుంది. అభివృద్ధి కుంటుపడకుండా, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడమే ప్రధాన ధ్యేయంగా చెబుతుంది ప్రభుత్వం. సంక్షేమం అంటే ప్రభుత్వానికి పెద్ద పాత్ర ఉందని అర్ధం. సంక్షేమం అనగానే మనకి గుర్తొచ్చేది బడుగు బలహీన వర్గాల ప్రజలు. ప్రజలందరి సంక్షేమం ప్రభుత్వ ధ్యేయమే అయినా సంక్షేమం అనగానే సమాజంలో అట్టడుగు వర్గాల వారే మొదటి ధ్యేయం. ఈ వర్గాల వారికి కనీస అవసరాలు తీర్చుకునే శక్తి ఉండదు. ఎందుకంటే వీరు కడు పేదరికంలో బతుకు బండిని నెట్టుకొస్తుంటారు. చదువు వుండదు, ఆస్తిపాస్తులు వీరు ఎరుగరు. కడుపు నిండా తిండి, ఒంటి నిండా బట్ట, తల దాచుకోవడానికి నీడ అనేవి సమాజంలో అట్టడుగు వర్గాల వారికి నెరవేరని కనీస కోరికలు. ఏ ప్రభుత్వమైనా వీరి సంక్షేమానికే పాటుపడుతున్నామనీ, వీరి అభివద్ధికి పెద్ద పీట వేస్తున్నామని చెబుతోంది. కానీ అది ఆచరణలో ఏ మాత్రం సాధ్యమైంది, ఎంత మందికి చేయూతనిచ్చింది ?

ఎర్రకోట నుంచి ప్రధాని వల్లె వేసే స్థితితో నిండిన ప్రగతి కబుర్లు, భావోద్వేగంతో చెప్పే అభివృద్ధి కథలకు, సగటు మనిషి జీవితానికి ఏమైనా సంబంధం వుందా? ప్రభుత్వ ప్రకటనల్లో, ప్రధానమంత్రి ఉపన్యాసంలో వృద్ధి రేటుతో సగటు మనిషి జీవితం మెరుగుపడిందా? ఇవి చాలామందిని వేధిస్తున్న ప్రశ్నలు. దీనికి ఎవరు సమాధానం ఇవ్వగలరు? వృద్ధి రేటుతో సగటు మనిషి జీవితంలో మార్పులు వచ్చాయి? ఇది చదువుకున్నవారికీ అర్ధంగాని ప్రశ్న.ఏమి చదివారో చెప్పని నాయకులకు ఏం అర్ధమవుతుంది వృద్ధి రేటు కథ? మనం సాధించామని చెబుతున్న ప్రగతితో సామాన్యుడి లో రేపటి గురించిన అభద్రత తగ్గిందా? మనం సాధించిన అభివృద్ధితో నేడు సగటు మనిషి అన్నంలో టొమాటో పప్పు తినగలుగుతున్నాడా? ప్రగతి అంకెలు, వృద్ధి రేటు కథలూ ప్రజలకు అర్ధం కాకపోవటానికి అసలు కారణం ఆ కథలు నిజ జీవితానికి కడు దూరంగా వుండటమే !

మనం స్వతంత్ర దేశంగా అభివృద్ధి చెందలేదని ఇక్కడ వాదన. స్వతంత్రం వచ్చిన నేటికీ మన దేశ స్థితిగతుల్లో ఉత్పత్తి మార్పు వచ్చిన మాట కాదనలేని నిజం. నదులకు ఆనకట్టలు కడుతున్నాము, విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాము, వ్యవసాయానికి సాగునీరు అందజేస్తాము. దేశంలో చాలా వరకు విద్యుత్ సదుపాయం విస్తరించింది. ఒకనాడు సంపన్నుల ఇంట వుండే వంటగ్యాస్ ఇప్పుడు అందరికీ అందుబాటులో వుంది (బండ ఖరీదు బండెడు భారంగా మారింది. అది వేరే విషయం). జాతీయ గుర్తింపును అభివృద్ధి చేసుకున్నాము. రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నాము. రాజధాని, శతాబ్ది, వందే భారత్ లాంటి అధునాతన రైళ్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నడుపుతోంది. విమానాశ్రయాలు కడుతున్నాం. అంతరిక్షంలోకి విదేశాల ఉపగ్రహాలను కూడా పంపే స్థాయికి ఎదిగాం. చందమామ మీద కాలు మోపాలని ఆశపడుతున్నాం. ఇంటర్నెట్ వాడుతున్నాం, ప్రపంచంలో ఏ మూల ఏం జరుగుతుందో ఇట్టే తెలుసుకోగలుగుతున్నాం. నేడు ప్రపంచం మన వాణి వింటుంది. ఇది గర్వించదగ్గ ప్రగతి. సందేహం లేదు. కానీ, ఇది స్వతంత్రం వచ్చినప్పటి నుంచి అన్ని ప్రభుత్వాల సమిష్టి కృషి ఫలితం. ఘనతను విస్మరించేవారు ఘనమైన చరిత్రను సృష్టించలేరన్నది చారిత్రక సత్యం.

మనం సాధించిన ప్రగతి సమాజంలో అట్టడుగు వర్గమైన రిక్షా కార్మికుడు, రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముకునే చిరు వ్యాపారి, నాలుగు ఇళ్లలో పాచి పని చేస్తే గానీ జరగుబాటు లేని 'పనిమనిషి', మురికివాడలో బతికే జీవి, రెక్కడితేగాని డొక్కాడని వ్యవసాయ కూలీ లాంటి కోట్లాది మంది ప్రజల జీవితాలను ఏ విధంగా ప్రభావితం చేయగలిగింది? ఈ ప్రశ్నకు సంతృప్తికరమైన సమాధానం లేదు. మన ప్రగతి ఫలాలు అట్టడుగు వర్గాలకు అందటం లేదన్న తర్వాత మనం అంగీకరించాలి. ముందు సమస్య ఉందని ఒప్పుకుంటేనేగదా సమస్యకు పరిష్కారం వెతక గలం. మనం సాధించిన అభివృద్ధి కొన్ని వర్గాలకే పరిమితమైంది. అన్ని వర్గాలవారికి ప్రగతి ఫలాలు అందించడంలో మనం విఫలమయ్యామని ఒప్పుకోవాలి. మనం మాట్లాడుకుంటున్న అట్టడుగు వర్గాల ప్రజలు వందే భారత్ రైలు ఎక్కగలరా? విమానాశ్రయం దరిదాపులకు పోగలరా? జాతీయ జాబితాలో కార్ల మీద తిరగగలరా? వీరికి ఆధునిక వైద్యం ఉందా? ఆధునిక విద్య అందుబాటులో ఉందా? విద్య వలన దిగువ మధ్య తరగతి వారు కొందరు మధ్య తరగతిలో కలిసిపోయారు, మధ్య తరగతివారు కొందరు మధ్యతరగతిలో కలిసిపోయారు, బ్యాంకు మధ్యతరగతి వారు కొందరు సంపన్నుల్లో కలిసిపోయారు, బ్యాంకు సంపన్నుల్లో కొందరు మోసం చేసి దేశం వదిలి పారిపోయారు! మరి కొందరు దేశంలోనే వుండి అధికార పార్టీలో చేరి వారి నేరాలను కడిగేసుకున్నారు! ఇదే కదా మన ప్రగతి కథ! విద్య వలన అట్టడుగు వర్గాలు ఇంకా తమ స్థితిగతులను మార్చుకోలేక పోతున్నాయి. మరి, అట్టడుగు వర్గాలకు చెందిన కోట్లాదిమంది ప్రజలు ప్రభుత్వ ప్రగతి నివేదికలతో ఏ విధంగా కనెక్ట్ అవుతారు? అధికారులు పేదలను సంప్రదించకుండా, పేదలతో నిమిత్తం లేకుండా పేదరిక నిర్మూలన కోసం ఎక్కడో దూరాన ఏసీ గదుల్లో కూర్చొని పథకాలు రచిస్తే పేదరికాన్ని ఎలా ఓడించాలి? నిజానికి, సమాజంలో పేదరికం ఉండటం పాలకులకు అవసరం. పేదరికం ఉంటేనేగదా దానిని నిర్మూలిం చేది? మన పాలకులకు పేదరికాన్ని కాపాడటం చాలా అవసరం !

మనకి ప్రజాస్వామ్యం కొత్త. రాజ్యాంగ పాలన కొత్త. రాజ్యాంగం, హక్కులు, బాధ్యతల గురించి లోతైన అవగాహన లేదు. పుట్టుకతోనే వివక్షను వారసత్వపు బహుమతిగా పొందే వ్యవస్థ మనది. మనిషిని మనిషిగా గౌరవించి, బాధ్యతలు తెలుసుకొని, హక్కులను, కాపాడుకుంటా మో అప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన పండగ. మన ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రభుత్వం మధ్య అంతరం తగ్గుతుంది. అభివృద్ధి ఫలాలు అందరి కీ అందుతాయి. ప్రజల స్వతంత్ర దినోత్సవ వేడుకలు, గణతంత్ర దినోత్సవ వేడుకలకు నిండు మనసుతో సులభంగా కనెక్ట్ అవుతారు. మనలో జాతీయతా వాదాన్ని బలపరచటానికి, ప్రపంచంలో మనం గౌరవప్రదమైన స్థానం పొందటానికి ఇదే సరైన మార్గం. అంతేగానీ ప్రజలు పేదరికం నుంచి బయట పడాలని కోరుతుంటే పాలకులేమో అయోధ్యలో మందిరం నిర్మిస్తాం, ఆర్టికల్ 370ని రద్దు చేశాం, ఏకరూప పౌర స్మృతిని తెస్తాం, హిందీని బలవంతంగా నేర్పుతాం...అనేది వితండవాదం. ఇవి అనుత్పాదక అంశాలు. వీటివలన ఎవరి కడుపూ నిండదు. ఈ ఉన్మాదంతో జాతీయతా భావం బలపడుతుందా, పలచబడుతుందా? ఆలోచించవలసిన అవసరం ఎంతైనా వుంది. భారత్ అనేది ఒక వైవిధ్యభరితమైన భావన. విభిన్న జీవన విధానాలు విలసిల్లుతున్న ఈ భరత భూమి మీద రాజ్య విధానం ఎవరి గౌరవానికీ భంగం కలిగేలా వుండదు అన్న విశ్వాసాన్ని ప్రజల్లో నింపడం చాలా అవసరం. సత్యాన్ని అర్ధం చేసుకోవటంలోనే వుంది ప్రజాస్వామ్యానికి అర్ధం, పరమార్ధం. అప్పుడే మువ్వన్నెల జండాకి గౌరవం, జాతికి గర్వం. ఇదే నేడు సగటు మనిషి మదిలో మెదిలే ఆలోచన. ఈ వ్యాసానికి నేపథ్యం కూడా సగటు మనిషి ఆలోచనలే. కానీ పాలకులు దీన్ని అర్ధం చేసుకోవటం లేదు. ఈ సత్యాన్ని అర్ధం చేసుకోవటంలోనే వుంది ప్రజాస్వామ్యానికి అర్ధం, పరమార్ధం. అప్పుడే మువ్వన్నెల జండాకి గౌరవం, జాతికి గర్వం.

గుమ్మడిదల రంగారావు
(వ్యాసకర్త లోక్‌సభ సచివాలయం మాజీ డైరెక్టర్)




77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు మరియు
నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజలకు, ప్రజాప్రతినిధులకు,
అధికారులకు, టీఆర్ఎస్ కార్యకర్తలకు,
మిత్రులకు,
నవతెలంగాణ పత్రిక సిబ్బందికి,
శ్రేయోభిలాషులకు
77వ స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు మరియు
నవ తెలంగాణ 8వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
డా॥ పత్తి శ్రీకాంత్‌రావ్
6వ వార్డు కౌన్సిలర్ - నార్సింగి మున్సిపాలిటీ
పురపాలక సంఘ కార్యాలయం - నార్సింగి, రంగారెడ్డి జిల్లా


77వ స్వాతంత్ర్య దినోత్సవ & నవతెలంగాణ
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజలకు, ప్రజాప్రతినిధులకు,
అధికారులకు, నాయకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
77వ స్వాతంత్ర్య దినోత్సవ &
నవ తెలంగాణ 8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
వి. శ్యాం సుందర్
మున్సిపల్ కమీషనర్
ఆమనగల్లు మం॥, రంగారెడ్డి జిల్లా


77వ స్వాతంత్ర్య దినోత్సవ & నవతెలంగాణ
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజలకు ప్రజాప్రతినిధులకు, నాయకులకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
77వ స్వాతంత్ర్య దినోత్సవ మరియు
నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మండల పరిషత్
కార్యాలయం
మం॥ మంచాల్, రంగారెడ్డి జిల్లా


77 వ స్వాతంత్ర్య దినోత్సవ & నవతెలంగాణ
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజలకు ప్రజాప్రతినిధులకు, అధికారులకు,
విద్యుత్ సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
77వ స్వాతంత్ర్య దినోత్సవ మరియు
నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మొయినాబాద్ సబ్‌స్టేషన్ & సిబ్బంది
రంగారెడ్డి జిల్లా


77వ స్వాతంత్ర్య దినోత్సవ & నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజలకు ప్రజాప్రతినిధులకు,
ఉపాధ్యాయులకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
77వ స్వాతంత్ర్య దినోత్సవ
మరియు
నవతెలంగాణ 8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
JOVIAL HIGH SCHOOL
Yacharam Mandal, Rangareddy dist.
NURSERY TO X CLASS/ENGLISH MEDIUM


77వ స్వాతంత్ర్య దినోత్సవ & నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజలకు ప్రజాప్రతినిధులకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
77వ స్వాతంత్ర్య దినోత్సవ
మరియు
నవతెలంగాణ 8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
యండి. గఫార్
టీఆర్ఎస్ మరల్పి పట్టణ అధ్యక్షులు
మహమ్మద్ గౌస్
మార్కెట్ కమిటీ డైరెక్టర్ -మర్పల్లి మం॥



పేద ప్రజలకు నవతెలంగాణ కొండంత అండ

- కాంగ్రెస్ జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ సునీల్ దుడ్డు

నవతెలంగాణ-గండిపేట్


పేద ప్రజలకు వెలికితీసి ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు తెలియజేడయంలో నవతెలంగాణ ముందు ఉంటుదని కాంగ్రెస్ జిల్లా యూత్ యువ జనరల్ సెక్రటరీ సునీల్ దుడ్డు అన్నారు. నవతెలంగాణ 8వ వార్సికోత్సవం సందర్భంగా పలు విషయాలపై నవతెలంగాణతో ఆయన ముచ్చటించారు. నవతెలంగాణ ప్రజల గొంతుగా ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు బయట పెడుతుందని తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని తెలిపారు. రానున్న రోజుల్లో ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెలువబోతుందని తెలిపారు.














SNR AVENUES
GIRIJA
SNR The Elite
LUXURY MEETS SERENITY
Approved By
Schools
Vista school @ Glendale school with in 2mins drive & Many international Schools Near by
Hospitality
Sheraton, Haytt Lemon Tree, Fairfield by Marriott Many Hospitality Near by
Hospitals
Aig, Continental Sunshine, Care Ainu, Citizen Many Hospitals Near by
Location Heighlites
SNR The Elite Project
The Project is surrounded by Many renowned Colleges, Malls @ IT Hub all with in 5km Radius.
10 Mins Drive to Gachiboeli Circle, 5 Mins Drive from Financial District, 10 Mins Drive from the University of Hyderabad
Approved By Major Banks
HDFC
ICICI Bank
BAJAJ FINSERV
pnb Housing
2 & 3BHK
ULTRA LUXURIOUS APARTMENTS
@ WIPRO CAMPUS, GOPANPALLY, GACHIBOWLI
ACR 6.5, 8+1 TOWERS, 680 FLATS, 35000 SFT CLUBHOUSE
PER. SFT- Rs.6499/-
BOOK NOW
Admin Office :
Flat No.412, Magna's Lake View Apts, Beside Cyber Convention, Khanamet, Serilingampally, Hyderbad - 500084.
Contact Us :- 9882968969, 9853773344
www.snrtheelite.in
NEHRU OUTER RING ROAD
Route Map
77 Happy INDEPENDENCE DAY
S.N.REDDY
Chairman and managing director
SNR Avenues pvt ltd.


77వ స్వాతంత్ర్య దినోత్సవ & నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
టి. మమత గ్రా॥ మైలారం
టి.స్వాతి గ్రా॥ దోర్నాల్
ఎ.సుమలత గ్రా॥ మోమిన్‌కుర్దు
ఎమ్. వసంత గ్రా॥ అంతారం
పి. రేఖా గ్రా॥ స్టేషన్ ధారూర్
కె. యోగిత గ్రా॥ కుమ్మరిపల్లి
ఎమ్. ప్రసన్నా గ్రా॥ కొండాపూర్ కలాన్
జి. తిరుపతి గ్రా॥ అవుసుపల్లి
శోభన గ్రా॥ రాంపూర్
పూర్ణిమ గ్రా॥ మోమిన్‌కలాన్
యు. కల్పన గ్రా॥ నర్సాపూర్
కె. శైలజ గ్రా॥ అంపల్లి
బి. స్వప్న గ్రా॥ తరిగోపుల
టి. రాణి గ్రా॥ అల్లీపూర్
ఇ. స్పందన గ్రా॥ రాజాపూర్
బి. సునీత గ్రా॥ అల్లాపూర్
ఎస్. సాయిశివ గ్రా॥ పిసిఎమ్ తాండ
మహబూబ్ గ్రా॥ గురుదొట్ల
ఎమ్. దేవేందర్‌రెడ్డి గ్రా॥ నాగసన్‌పల్లి
జి. నర్సింలు గ్రా॥ రుద్రారం
ఎమ్. శ్రీనివాస్ గ్రా॥ చింతకుంట
జె. ఆశోక్ గ్రా॥ గట్టెపల్లి
ఎమ్.డి. ఆరిఫ్ ఖాన్ గ్రా॥ గడ్డమీది గంగారం
కె.కిషన్ గ్రా॥ ధర్మాపూర్
జి. రేవంత్ గ్రా॥ కెరెల్లి
హెచ్.రాజేష్ గ్రా॥ ఎబ్బనూర్
ఎన్. రాంవిహార్ గ్రా॥ మున్నూర్ సోమారం
అబ్దుల్ ఇర్షద్ గ్రా॥ హరిదాస్‌పల్లి
కె. అంజానాయక్ గ్రా॥ ధారూర్
సూరిబాబు గ్రా॥ నాగారం
77th Happy INDEPENDENCE DAY
ప్రజలకు ప్రజాప్రతినిధులకు, నాయకులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
77వ స్వాతంత్ర్య దినోత్సవ మరియు నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నవతెలంగాణ 2015-2023 ANNIVERSARY CELEBRATIONS
ధారూర్ మండల గ్రామ పంచాయతీ కార్యదర్శులు
వికారాబాద్ జిల్లా

కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

● సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్

నవతెలంగాణ-తాండూరు

తాండూరు పట్టణంలో సోమవారం పీపీ యూనిట్ ఆస్పత్రి ఆవరణలో కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎమ్‌లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీ యూజిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తం గా సమ్మె విజయవంతం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు విధానం రద్దు చేయాలని, అధిక పని భారం తగ్గించాలి అధికారుల వేధింపులా ఆపాలని కాంట్రా క్టర్ ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని పెండింగ్ జీతాలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. తెలంగా ణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాకముందు కాంట్రాక్టు అవు ట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీలను మర్చిపోయి కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో వెట్టిచాకిరి 20 సంవత్సరాల నుంచి చేయుంచు కుంటునారని అన్నారు. వెంటనే తెలంగాణ ప్రభుత్వం కాం ట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మెడికల్ అండ్ హెల్త్‌లో కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అందర్నీ ప్రభుత్వ ఉద్యో గుల గుర్తించాలని, సుప్రీంకోర్టు చెప్పిన విధంగా అందరినీ పర్మినెంట్ చేయాలని పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అంద రికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి. 11 పీఆర్సీ ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని, యూని ఫామ్‌కు రూ. 2500 ఇవ్వాలని, 180 రోజుల మెడికల్ లీవ్ ఇవ్వాలని ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రోజా, వెంక టమ్మ, భారతి, మల్లమ్మ జయ లక్ష్మి, వైదేవి, సైదమ్మ, శాంత, సుశీల, పుష్ప, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



'బీఆర్ఎస్ హయాంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి'



నవతెలంగాణ-దోమ

వృత్తిదారులకు ఆర్థికంగా చేయూత నివ్వడానికి 100 శాతం సబ్సిడీపై రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు అందిస్తున్నదని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు. పరిగి పట్టణంలో దోమ మండలానికి సంబంధించిన 50 మందికి ఒక్కొక్కరికీ లక్ష రూపాయిల చొప్పున మంజూరైన బీసీ కుల వృత్తిదారులకు ఎమ్మెల్యే మహేష్ రెడ్డి స్వయంగా చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంత అభివృద్ధి, పేదల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఎప్పుడైనా చూసారా అని ప్రశ్నించారు. ఇప్పటి వరకు పాలించిన అనేక ప్రభుత్వాలు సంక్షేమంలో కేవలం కంటితుడుపు చర్యలకే పరిమితం అయ్యారని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకూ అనేక సంక్షేమ పథకాలు వివిరిగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్నారని వివరించారు. కుల వృత్తులకు రుణాలు అందచేసి వారి పనిముట్లు కొనుగోలు చేసుకోవడానికి సహాయ పడాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.లక్ష ఆర్థిక సాయాన్ని లబ్దిదారులకు అందిస్తున్నామని తెలిపారు. ఎలాంటి షరతులూ లేకుండా ఇచ్చే ఈ రుణాలు లబ్దిదారులు తమ వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని కోరారు. నిరుపేదలకు, సొంత గృహాలు లేని వారి కోసమే సీఎం కేసీఆర్ గృహలక్ష్మి పథకం తీసుకొచ్చారని తెలిపారు. కార్యక్రమంలో దోమ జడ్పీటీసీ నాగిరెడ్డి, వైస్ ఎంపీపీ మల్లేషం, పిఏసిఎస్ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, దోమ మండల రైతు సమన్వయ అధ్యక్షులు లక్ష్మయ్య, దోమ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు గోపాల్ గౌడ్, నాయకులు కృష్ణ రెడ్డి, రుక్మయ్య గౌడ్, మల్లేషం, తదితరులు పాల్గొన్నారు.

సీఈఐఆర్ యాప్ ద్వారా బాధితునికి ఫోన్ అప్పగింత



● సీఐ రాంబాబు

నవతెలంగాణ- తాండూరురూరల్

తాండూరు మండలం సంగం కలాన్ గ్రామానికి చెందిన ఎరుకలి పండరి (23) ఉదయం గ్రామం నుండి తాండూర్‌కు బైక్‌పై వస్తుండగా వివో23. ఫోన్ మార్గ మధ్యలో పడిపోయింది ఫిర్యాదు చేయడంతో సీఈఐఆర్ యాప్ ద్వారా రికవరీ చేసి సోమవారం బాధితునికి అప్పగించారని తాండూర్ రూరల్ సీఐ రాంబాబు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై మధుసూదన్ రెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-చౌడాపూర్

మండలం బంగ్లాపల్లి గ్రామానికి చెందిన వడ్డే జమ్ములమ్మ సోమవారం మృతి చెందింది. స్థానిక నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న టీడీపీ జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్ స్థానిక నేతలతో బాధిత కుటుంబానికి రూ. 5వేలు అందించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మాసయ్య ముదిరాజ్, చెన్నయ్య, రవి, బుచ్చయ్య, ఉస్మాన్, కృష్ణయ్య, కాసాని యువసేన సభ్యులు మాసయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో బాధిత సాయి, క్రిష్ణ, పవన్, రవి, నరేష్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారమే లక్ష్యంగా యువత కృషి చేయాలి



● కుల్కచర్ల, చౌడాపూర్ మండలాలలో యువజన ఆత్మీయ సమావేశం

నవతెలంగాణ - కుల్కచర్ల/ చౌడాపూర్

కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా యువత కృషి చేయాలని డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి తనయుడు పిసిసి మెంబర్ రితిక్ రెడ్డి అన్నారు. సోమవారం కుల్కచర్ల, చౌడాపూర్ మండలాలలో యువజన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియ జేయాలన్నారు. యువత గ్రామాలలో పార్టీ పటిష్టకు కృషి చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యమ సమయంలో యువతపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేస్తామని అన్నారు. మొదటి ఏడాదిలోని యువతకు 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగా లను భర్తీ చేస్తామన్నారు.ప్రతి నిరుద్యోగి 4 వేల నిరుద్యోగ భృతి చెల్లిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి, కుల్కచర్ల మండలాధ్యక్షులు బిఎస్ ఆంజనేయులుముదిరాజ్, చౌడాపూర్ మండలాధ్యక్షులు అశోక్ కుమార్, బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు శివరాంనాయక్, చౌడాపూర్ మండల మహిళాధ్యక్షురాలు సరిత, యువజన విభాగ అధ్యక్షులు జంగయ్య, రాము, ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంచందర్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి, పరిగి యూత్ నాయకులు జగన్ నాగవర్ధన్, రామకృష్ణారెడ్డి, వివిధ గ్రామాల యువజన విభాగ అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.



సీఎం సహాయ నిధి పేదలకు వరం

ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-కొడంగల్

ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. కోస్గి లో దౌలతాబాద్ మండలం గుండె పల్లి గ్రామానికి చెందిన గజ్జెలి నాగప్ప కు 55 వేల రూపాయల సీఎం సహాయనిధి చెక్కును అందించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంగా మారిందన్నారు. సీఎం కేసీఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోట్ల మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ నమోదుపై అవగాహన ఉండాలి

● రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ లింగయ్య



నవతెలంగాణ-చౌడాపూర్

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదుపై అవగాహన ఉండాలని రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ లింగయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో ఈవీఎంల ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకునే విధా నంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ.. ప్రతి ఒక్క ఓటరు తన ఓటు వినియోగంపై పూర్తి అవగాహన ఉండాలని, అందులో భాగంగానే ప్రతి పంచాయతీ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు మఠం రాజశేఖర్, లింగం, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

బీసీబంధు చెక్కు పంపిణీ

నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ మండలం అంగడి రైచూర్ గ్రామానికి చెందిన బీసీ బంధు లబ్ధిదారునికి బిఆర్ఎస్ నాయకులు బుచ్చిరెడ్డి చేతుల మీదుగా అందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలతో సీఎం కేసీఆర్ చరిత్ర సృష్టించారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సాయంతో లబ్ధిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.



నవతెలంగాణ 22
రంగారెడ్డి - వికారాబాద్
మంగళవారం 15 ఆగస్టు 2023

హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ



నవతెలంగాణ-ఆమనగల్

ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలని పిలుపునిస్తూ సోమవారం ఆమనగల్ పట్టణంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కండే సాయి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలతో ఆమనగల్ పట్టణంలోని ప్రధాన విధులతో పాటు శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై బైక్ ర్యాలీ నిర్వహించారు. జాతీయ భక్తిని పెంపొందించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భగీరథ్, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి ప్రభాకర్, బీజేపీ మీడియా ఇన్‌చార్జి రవి రాథోడ్, నాయకులు శేఖర్, మహేష్, ఉమేష్, రాఘవేందర్, రవీందర్, కిషన్, ప్రభాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల తండాకు చెందిన సాయి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విధితమే. విషయం తెలుసుకున్న మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు, రెక్యాతండా సర్పంచ్ కేతావత్ హరిచంద్ నాయక్ సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. తనవంతు తక్షణ సహాయంగా వారికి రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

16 నుంచి రెండో ఏఎన్‌ఎంల సమ్మె

- కందుకూర్ ఆర్డీవోకు సమ్మె నోటీసు అందజేత : సీఐటీయూ సంఘం నాయకులు



నవతెలంగాణ-కందుకూరు

20 ఏండ్ల నుంచి ప్రభుత్వ ఆస్పత్రిలో సేవలు చేస్తున్న ద్వితీయ శ్రేణి ఎఎన్‌ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ 16 తేదీన సమ్మె చేపట్టనున్నట్టు కందుకూరు ఆర్డీవో సూరజ్ కుమార్‌కు సోమవారం సీఐటీయూ సంఘం ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాలరాజు మాట్లాడుతూ ద్వితీయ ఏఎన్‌ఎంలుగా 20 ఏండ్లుగా పనిచేస్తున్నా,వారికి గుర్తింపు లేదన్నారు. అంతేకాకుండా ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యంతో పాటు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు వెంటనేసు పరిష్కరించాలని కోరుతున్నట్టు తెలిపారు.కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి ఏఎన్‌ఎంలు పారిజాత, మున్నమ్మ, మంజుల, శివ లీల, సుమతి, సుజాత, మీనమ్మ పాల్గొన్నారు.

రైతుల రుణమాఫీ వివరాలు బ్యాంకుల్లో నోటీస్ బోర్డులో వేయాలి

వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర నాయకులు మాదగొని జంగయ్యగౌడ్



నవతెలంగాణ-మంచాల

రైతుల రుణమాఫీ వివరాలు బ్యాంకుల వద్ద నోటీస్ బోర్డులో వేయాలని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర నాయకులు మాదగొని జంగయ్య గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మీడి యాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల రూ.లక్షా రుణమాఫీ చేస్తా మని హామీనిచ్చింది తప్పా, రుణమాఫీ ఎవ్వరికీ రుణమాఫీ అయ్యిందో, ఎవ్వరికీ రుణ మాఫీ కాలేదో రైతులకు అర్థం కాకపోవడంతో ఆందోళన చెందుతున్నారని అన్నారు. గత ఎన్నికల్లో రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చిన సీఎం కేసీఆర్ రుణమాఫీ చేయక పోవడంతో బ్యాంకుల వద్ద తీసు కున్న అప్పు వడ్డీలు రెండితలు పెరిగి, తీర్చుకోలేక అవస్థలు పడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రుణమాఫీ ప్రకటన చేయ కుంటే రైతులు ఎప్పటికప్పుడూ వడ్డీలు కట్టు కునే వారని, అప్పు భారం కూడా తగ్గేదని అన్నారు. ప్రభుత్వం అసలు వడ్డీ మొత్తం రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. లేనియేడల రైతుల పక్షాన పోరాడి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

ఓంకార క్షేత్రం ముజఫర్ అహ్మద్‌నగర్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మియాపూర్

మియాపూర్ డివిజన్‌లోని ముజఫర్ అహ్మద్ నగర్‌లోని ఓంకార క్షేత్రం నూతన కమిటీని ముజఫర్ అహ్మద్నగర్ ప్రజలు ఓంకార క్షేత్రం ప్రాంగణములులో బస్తీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో బస్తీవాసులు సమావేశమై ఓంకార క్షేత్రం అభివృద్ధి చేయుటకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులుగా తాండ్ర కళావతి, సలహాదారులుగా తుడుం అనిల్ కుమార్, అధ్యక్షులుగా శ్రీ వైవి కృష్ణారావు, ఉపాధ్యక్షులుగా బచ్చల శ్రీనివాస్ ,లాలయ్య, నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా లాసాని రాజు, జాయింట్ సెక్రెటరీలుగా శ్రీ అంగడి రోహన్, ఆంజనేయులు, ఏ.చంద్ర శేఖర్ కోశాధికారి శ్రీ పి.వీరేశం కల్చరల్ సెకరెటరీలుగా శ్రీ కోడిపాక రాజు, మేల రవి గారులను ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా కె. రవి, కె. పవన్, ఎస్.కుర్మయ్య, డి.మధుసూదన్, ఎం రాములు, హనుమంత్, రవికాంత్ బి.విజయ్, బి.అనిల్ రెడ్డి, డి. బాల్‌రాజ్, ఎం. చందర్, పి. యాదయ్య, పి. వినోద్, సభ్యులుగా 45 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీ వై.వీ. కృష్ణారావు మాట్లాడుతూ ఓంకార క్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు కమిటీ సభ్యులు బస్తీవాసులు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులు బాగా చదువుకోవాలి :సర్పంచ్



నవతెలంగాణ-శంకర్‌పల్లి

ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులు బాగా చదువుకుని మంచి ప్రయోజకులు కావాలని గోపులారం గ్రామ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ అన్నారు. సోమవారం అయ్యప్పరెడ్డి, రవీందర్ బృందం కలిసి గోపులారం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు షూ, సాక్షులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల చదువుకుంటున్న పేద విద్యార్థులకు దాతలు ముందుకు వచ్చి వారికి షూ, సాక్సులు, స్వీట్లు అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని గ్రామానికి, పాఠశాలకు పేరు ప్రతి ష్టలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. ఆశీర్వాదం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నిర్ణయించిన లక్ష్యాలను వంద శాతం చేరుకోవాలి

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు



నవతెలంగాణ-షాద్‌నగర్

మన జిల్లాకు నిర్ణయించిన లక్ష్యాలను వంద శాతం చేరుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు.షాద్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులకు, ఎంఎల్ హెచ్‌పీ వైద్య అధికారులకు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఫార్మసిస్టు, డీఈవో ల్యాబ్ టెక్నీషియన్, ఏఎన్‌ఎంలకు సమీక్షా సమావేశం నిర్వహించారు. షాద్ నగర్ డివిజన్ డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ ఎస్ జయలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు రావు పాల్గొని, మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మన జిల్లాకు నిర్ణయించిన లక్ష్యాలను వంద శాతం చేరుకోవాలంటే ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. ప్రతి వైద్య అధికారి, హెల్త్ సూపర్‌వైజర్, ఏఎన్‌ఎంలకు నిర్ణయించిన లక్ష్యాలు సాధించగలిగితే ఆటోమేటిక్‌గా జిల్లా లక్ష్యాలు వస్తాయన్నారు. ప్రతి ఏఎన్ఎం కూడా గర్భిణులను ఎర్లీగా రిజిస్ట్రేషన్ చేసి ఆన్‌లైన్‌లో డేటా ఎప్పటి కప్పుడూ పూర్తి చేయాలన్నారు. గర్భిణుల పేర్లు రిజిస్ట్రేషన్ చేసిన వెంటనే వారికి టి.టి సూదిని వేసి, ఐరన్ పోలిక మాత్రలు తప్పకుండా ఇవ్వాలని సూచించారు. ఐరన్ పోలిక మాత్రలతో పాటు వారికి పోషకాహారంపై అవగాహన కల్పించినట్టు చెప్పారు. గర్భిణుల్లో ఐరిస్క్ కేసులు ఉన్నారో వారిపై శ్రద్ధ వహించి గైనకాలజిస్ట్‌తో తప్పకుండా పరీక్షలు చేయించాలని, వాటిపై వారికి అవగాహన కల్పించే బాధ్యత ఏఎన్ఎం లకు ఉటుందన్నారు. గర్భవతులు ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పు అయ్యే విధంగా వారికి సూచనలు, సలహాలు ఇవ్వాలని తెలిపారు. ప్రతి గర్భవతికి ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు కావడం వలన, ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయం, కేసీఆర్ కిట్టు అందించనున్నట్టు తెలిపారు. రెండేండ్ల పిల్లలందరికీ కూడా సంపూర్ణమైన వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలని అన్నారు. ఫార్మసిస్టులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కావలసిన మందులు ఎప్పటి కప్పుడూ జిల్లా నుంచి తెచ్చుకోవాలన్నారు. గర్భిణులు చెకప్ కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చినప్పుడు రక్తహీనత పరీక్ష తప్పకుండా నిర్వహించి, వారికి తగిన మందులు ఇవ్వాలని తెలిపారు. వైద్యాధికారులకు ప్రతిరోజూ ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వారు విధి నిర్వహిస్తూ , వారి కింద స్థాయి ఉద్యోగులు కూడా సమయపాలన పాటించాలని హెచ్చరించారు. కొత్తగా వచ్చిన ఎంఎల్‌హెచ్‌పీ వైద్య అధికారులకు వారి బాధ్యతలను గుర్తు చేసి, ప్రతిరోజు కూడా ఓపి పేషెంట్లను చూస్తూ, ఈ సంజీవిని కేసులను కచ్చితంగా 10 కేసులను ఆన్‌లైన్ ఎంట్రీ చేయాలని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ స్వర్ణ కుమారి, హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు, ఎంఎల్‌హెచ్‌పీ వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

టెండర్లు రాని రిజర్వేషన్ దారులకు రుసుం తిరిగి చెల్లించాలి

- టీపీసీసీ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్



నవతెలంగాణ-ఆమనగల్

టెండర్లు రాని రిజర్వేషన్ దారులకు టెండర్ కోసం వారు కట్టిన రుసుము తిరిగి చెల్లించాలని టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆమనగల్ పట్టణంలో జరిగిన గౌడ సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్థిక వనరులను సమకూర్చుకోవడంలో భాగంగా ప్రజల నుండి డబ్బులు రాబట్టుకోవడానికి మూడు నెలల ముందే టెండర్లను ఆహ్వానించిన ప్రభుత్వం రిజర్వేషన్ల ముసుగులో ముసలి కన్నీరు కార్చుతోందని ఆరోపించారు. వైన్స్ షాపుల నిర్వాహణలో రిజర్వేషన్ అమలుపై ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా టెండర్ల ఫలితాల్లో వైన్ షాపులు దక్కని ఎస్సీ, ఎస్టీలతో పాటు గౌడ్స్‌ల టెండర్ రుసుము రూ.2 లక్షలు తిరిగి చెల్లించి రిజర్వేషన్ టెండర్ దారులకు న్యాయం చేయాలని శ్రీనివాస్ గౌడ్ సూచించారు. అదేవిధంగా పక్క రాష్ట్రాల బడా వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి వైన్స్ షాపులు దక్కించుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలను అరికట్టి వైన్స్ షాపుల టెండర్లలో పూర్తిగా స్థానికులకే అవకాశం కల్పించి ప్రభుత్వం తమ తెలంగాణ వాదాన్ని నిరూపించుకోవాలని తెలిపారు. ఈసమావేశంలో గౌడ సంఘం సీనియర్ నాయకులు చుక్క అల్లాజీ గౌడ్, యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, దుర్గయ్య గౌడ్, గంగ రవీందర్ గౌడ్, చుక్క నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వాల్మీకి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

నవతెలంగాణ-శంకర్‌పల్లి

శంకర్పల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జన్వాడలో చదువుకుంటున్న ఇంద్రారెడ్డి నగర్, మిర్జాగూడ ప్రాంతాలకు చెందిన ఇద్దరు అమ్మాయిలకు, ప్రొద్దుటూరు ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఒక అమ్మాయికి స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా సోమవారం వాల్మీకి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు సైకిళ్లు మండల విద్యాధికారి సమక్షంలో ఫౌండేషన్ సభ్యులు చిన్న, నాయుడు, సామాజిక కార్యకర్త ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్, ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ మాట్లాడుతూ బాలిక విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో వాల్మీకి ఫౌండేషన్ వివిధ ప్రాంతాల నుంచి కాలినడకన వచ్చి చదువుకునే పేద విద్యార్థినులకు లేడీ బర్డ్ సైకిళ్లు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. శంకర్పల్లి మండలంలో గత జూన్ నుంచి ఇప్పటివరకు 30 సైకిళ్లు పంపిణీ చేసినట్టు చెప్పారు. బాలికలకు వాల్మీకి ఫౌండేషన్ ఎప్పుడు తోడుగా ఉంటుందన్నారు. విద్యా ద్వారానే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు. అబ్బాయిలతో పాటు సమానంగా విద్య, ఉద్యోగ రంగాల్లో రాణించి ఉన్నతమైనటువంటి జీవితాన్ని గడిపినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించినట్టు అవుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు నర్సింగ్‌రావు, ఉపాధ్యాయులు, శ్రీనివాస్, సత్యనారాయణ, వెంకటేష్, దేవేందర్‌రెడ్డి, జగదీష్, దీపికా రాణి, లలిత, పద్మ, జ్యోతిర్మయి విద్యార్థులు తదితరులు ఉన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తులపై గ్రామాల్లో సర్వే చేసి, 20వ తేదీలోపు రిపోర్టు ఇవ్వాలి : ఎంపీడీవో



నవతెలంగాణ-శంకర్‌పల్లి

రాష్ట్ర ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకం దరఖాస్తులపై గ్రామ కార్యదర్శులు గ్రామాల్లో సర్వే చేసి, అర్హుల వివరాలు 20వ తేదీలోపు రిపోర్ట్ ఇవ్వాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య అన్నారు. సోమవారం శంకర్‌పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శంకర్పల్లి మండలంలోని 26 గ్రామ పంచాయతీలు ఉన్నాయని అన్నారు. గృహలక్ష్మి పథకం కోసం 1300కు పైగా దరఖాస్తులు వచ్చినట్టు చెప్పారు. గ్రామ కార్యదర్శులు చేసే సర్వేపైనే లబ్దిదారుల ఎంపిక ఉంటుందన్నారు. ఈ ఎంపికలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా జాగ్రత్తగా సర్వే చేసి, లబ్దిదారులు నష్టపోకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా మేరీ దేశ్ మేరీ మట్టి వజ్రోత్సవాల్లో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో 750 మొక్కలు నాటాలని ఆదేశించారు. నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గీత, సూపరింటెండెంట్ రవీందర్, గ్రామ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో డోర్ టు డోర్ క్యాంపెన్



నవతెలంగాణ-మొయినాబాద్

మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌండ్ల నిరంజన్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ నియోజక వర్గ సభ్యులు షాబాద్ దర్శన్ హాజరై, మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న అనేక ప్రజా సమస్యలు వింటుంటే చాలా బాధగా ఉందనీ, ఏ గడపకు వెళ్లినా బీఆర్ఎస్ ప్రభుత్వపై వ్యతిరేక విధానాలే వినపడుతున్నాయని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. అనేక మంది నిరుపేదలకు నిల్వ నీడ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారనీ, కనీసం వారికి డబ్బుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వడంలో విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు కేటాయిస్తామన్నారు. రైతులకు రైతు డెకరేషన్‌లో పొందుపరిచిన హామీలనీ అమలు చేస్తామని చెప్పారు. యువతకు యూత్ డిక్లరేషన్‌లో పొందుపరిచిన ప్రతి ఒక్క హామీనీ నెరవేరుస్తామని భరోసాకల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మాలి మాణయ్య, మండల సహకార సంఘం చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ బి. సత్యనారాయణ, ఉప సర్పంచ్ భిక్షపతి, టీపీసీసీ మైనార్టీ కో-కన్వీనర్ కాజా పాషా, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేబుల్ రాజు, జిల్లా నాయకులు జంగారెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు మర్రి రవీందర్ రెడ్డి, సత్తనారాయణ బాబున్న, జంగయ్య, తల్లారి భిక్షపతి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రోత్సాహంతో మహిళలు ఆర్థికంగా ఎదగాలి :ఎంపీపీ

- 16వ మహిళా సమైక్య సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-యాచారం

ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహంతో మహిళలంతా ఆర్థికంగా ఎదగాలని ఎంపీపీ కొప్పు సుకన్య భాషా అన్నారు. సోమవారం యాచారం మండల కేంద్రంలో ఉన్న ఐకేపీ భవనంలో నిర్వహించిన మహిళా సమైక్య 16వ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో పొదుపు సంఘాలకు బ్యాంకులు ఇస్తున్న రుణాలను అన్ని విధాలా సద్వినియోగించుకోవాలన్నారు. దేశంలో మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ప్రగతి సాధ్యమవుతుందని చెప్పారు. పొదుపు సంఘాల మహిళలు నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి ఏపీఎం సుదర్శన్‌రెడ్డి, పద్మ, విజయలక్ష్మి, సుజాత, సీసీలు రాజు, గణేష్, శ్రీహరి, పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.



యాచారంలో జాయింట్ కలెక్టర్ ఆకస్మిక పర్యటన

- పల్లె ప్రకృతి వనం, పంచాయతీ రికార్డుల తనిఖీ

నవతెలంగాణ-యాచారం

మండల కేంద్రంలో సోమవారం జాయింట్ కలెక్టర్ ఎల్ఫీ ప్రతిమసింగ్ ఆకస్మికంగా పర్యటించారు. మండల పరిధిలోని యాచారం, తక్కళ్లపల్లి తండా పల్లె ప్రకృతి వనాలను ఆమె పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో గడ్డమల్లయ్యగూడ పంచాయతీ రికార్డులను ఆమె తనిఖీ చేశారు. అనంతరం అధికారుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అధికారులంతా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం సూచించిన నియమ, నిబంధన ప్రకారం అధికారులు నడుచుకోవాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

19న 'చలో మహా ధర్నా'

- ఉపాధ్యాయ , విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రమేష్



నవతెలంగాణ-మంచాల

19న విద్యారంగ, ఉపాధ్యాయ సనస్యలపై ఇందిరా పార్క్‌లో నిర్వహించే మహాధర్నాకు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలో మహాధర్నా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పీఆర్సీని నియమించి 20 శాతం ఐఆర్‌ను వెంటనే ప్రకటించి, ప్రతి పాఠశాలలో స్కావెంజర్‌ను నియమించాలన్నారు. అంతేకాకుండా బదిలీలు, ప్రమోషన్లను చేపట్టి, టెట్‌తో పాటు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పీఆర్సీ ఏరియాస్‌ను, డీఏ ఏరియాస్‌ను ఒకే విడుతలో చెల్లించాలని, సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పండిత్ , పీఈటీలు పదోన్నతులు చేపట్టాలని, కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పైన తెలిపిన సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేనియేడల విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తపస్ ఉపాధ్యాయ సంఘం పోరాటం చేపడుతామని హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు లలిత, సురేష్ కుమార్, రవీందర్, రమేష్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్‌కు సన్మానం



నవతెలంగాణ-యాచారం

మండల నూతన తహసీల్దార్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్‌రెడ్డిని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు గుండాలు మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుండాలు మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు చాలా ఉన్నాయని గుర్తు చేశారు. అవి పరిష్కారం కాక రైతులంతా సతమతమవుతున్నారని తెలిపారు. సమస్య పరిష్కారం కోసం రెవెన్యూ అధికారులకు ఆర్జీ దరఖాస్తులను పరిశీలించాలని చెప్పారు. ధరణిలో అనేక భూ సమస్యలు ఉన్నాయనీ, వాటిపై దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తలారి సత్యనారాయణ, వెంకటయ్య, సత్తయ్య, సంజీవ, పాపయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐగా ఎంపికైన రావుల శివకు అభినందనల వెల్లువ

- ఆయనను సన్మానించిన ధర్మన్నగూడ ఉద్యోగస్తులు



నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని ధర్మన్నగూడ గ్రామానికి చెందిన రావుల శివ ఎస్ఐ ఉద్యోగానికి ఎంపిక కావడంతో పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. సోమవారం రావుల శివ నివాసంలో ధర్మన్నగూడ ఉద్యోగస్తులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. మొట్ట మొదటిసారిగా గ్రామంలో ఎస్ఐ ఉద్యోగం సాధించడం సంతోషకరమైన విషయమన్నారు. ఇటీవల రాష్ట్ర పోలీసు ఉద్యోగ నియామక మండలి వెలు వరించిన పరీక్షా ఫలితాల్లో అతను డిప్యూటీ జైలర్ ఎస్సై ఉద్యోగం సాధించారని గుర్తుచేశారు. ఇప్పటికే దాదాపు తమ గ్రామం నుంచి 30 మంది వివిధ శాఖలో ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తున్నారని తెలిపారు. గ్రామంలో బాగా చదివే నిరుద్యోగ యువతకు తాము చేయూతనందించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మన్నగూడ ఉద్యోగస్తులు బుర్రి శేఖర్, సోమ వెంకటేష్, మండల శ్రీకాంత్, హనుమాన్ల అరుణ్, కొంపోజు శ్రీనివాస్, నరే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

భారత్ వరల్డ్ రికార్డ్స్‌లో నటరాజ నాట్యాలయ కూచిపూడి ఆర్ట్స్ అకాడమీకి చోటు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

77వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా యువ భారత్ తెలంగాణ సరస్వత్ పరిషత్‌లోని దేవలపల్లి రామానుజరావు కళామందిరంలో భారత్ వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో సోమవారం కూచిపూడి నాట్య ప్రదర్శనలో నటరాజ కూచిపూడి ఆర్ట్స్ అకాడమీకి చోటు లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అడిషనల్ ఎస్పీ.రామదాసు తేజావత్ సమక్షంలో భారత్ వరల్డ్ రికార్డ్స్ అధ్యక్షులు డాక్టర్. లయన్, కేవీ రమణారావు, డాక్టర్. లయన్ సంగీశెట్టి సత్యనారాయణలు, దైవజ్ఞ శర్మ, రాగిణిలు హాజరయ్యారు. అనంతరం కళాకారులకు అవార్డులు, సర్టిఫికెట్లు అందజేశారు. భారత్ వరల్డ్ రికార్డులో స్థానం పొంది, సర్టిఫికెట్, అవార్డులు అందుకున్న వారిని పలువురు ప్రశంసించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-కందుకూరు

ఎదురుగా వస్తున్న టాక్టర్ బైకును ఢీకొనడంతో ఒకరు అక్కడక్కడే మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నోజిగూడ గ్రామ శివారులో సోమవారం చోటు చేసుకుంది. కందుకూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అన్నోజిగూడ గ్రామానికి చెందిన పుచ్చుల గణేష్ (45) కటికపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల యాదయ్య, కటికపల్లి నుంచి అన్నోజిగూడ గ్రామానికి ఇద్దరూ బైక్ వస్తుండగా, మార్గ మధ్యలో ఆ గ్రామ మూలమలుపు దగ్గరికి రాగానే గుర్తు తెలియని టాక్టర్ ఎదురుగా వస్తున్న బైకును ఢీకొట్టింది. దీంతో పుచ్చుల గణేష్‌కు తీవ్ర గాయాలై, అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ వెనకాల కూర్చున్న ఎడ్ల యాద య్య కాలుకు గాయాలు కాగా, చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ వాహనంలో ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. బైక్ ను ఢీ కొట్టిన ట్రాక్టర్ డ్రైవర్ అక్కడ నుంచి పారిపోయాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



నవతెలంగాణ-యాచారం

ఆపదలో ఉన్న నిరుపేదలందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా ఉంటుందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం యాచారం మండల పరిధిలోని మేడిపల్లికి చెందిన ముచ్చర్ల భారతమ్మ రూ.60 వేలు, మక్కపల్లి ప్రకాష్ రూ.28 వేలు, కొంగళ్ళ జంగమ్మ రూ.27 వేలు, అయ్యవారిగూడకు చెందిన సభావత్ అంజమ్మ రూ.31 వేలు, మల్కీజ్ గూడకు చెందిన డి నరసింహ రూ.32 వేలు, ఏం సత్యనారాయణ రూ.28 వేలు, వి మాధవి రూ.16 వేలు చొప్పున సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం నిరంతరం ప్రజల పక్షాన నిలబడి వారి అభివృద్ధికి బాటలు వేస్తుం దన్నారు. ఎవరు ఎన్ని కలలు కన్నా మళ్లీ సీఎం కేసీఆర్‌యే అధికారంలోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష, సర్పంచ్ చిగురంత శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

'21న బూత్ మేళాను విజయవంతం చేయండి'



నవతెలంగాణ-షాబాద్

21న చేవెళ్లలో నిర్వహి స్తున్న బూత్ మేళాను విజయ వంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్ అన్నారు. సోమ వారం మండల కేం ద్రంలో బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన శక్తి కేంద్ర ఇన్‌చార్జిలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ అభివృద్ధికి కార్యకర్తలు, నాయకులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కిరణ్, బీజేవైఎం స్వచ్ఛభారత్ సేల్ రాష్ట్ర కన్వీనర్ రాము, ప్రధాన కార్యదర్శి సురేష్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మాణయ్య, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీశైలం, జిల్లా య ఎవమోర్చా కార్యదర్శి మహేందర్, నాయకులు రవీందర్‌రెడ్డి, ప్రశాంత్, వినయ్, సందీప్, శివారెడ్డి, రవిగౌడ్, మహేష్, అరుణ్, రవీందర్, విక్రంరెడ్డి తదితరులున్నారు.

ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో వేదాద్రి గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. లోక కల్యాణోత్సవం వేదపండితులు మురళీకృష్ణ శర్మ శ్రీనివాసమూర్తిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఆలయం నుంచి స్వామివారి విగ్రహాలకు పట్టు వస్త్రాలు ధరించి మండపానికి తీసుకువచ్చి, వేద పండితులు మంత్రోచరణలు, మంగళ వాయిద్యాలతో స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు తలంబ్రాలతో కల్యాణాన్ని తిలకించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ వోఎస్డీసీసీ విద్యాసాగర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనిఆస్ యాదవ్‌లతో పాటు పలువురు హాజరయ్యారు. అతిథులను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్, ఎంపీటీసీ అంబాజీ, సింగల్ విండో ఉప చైర్మన్ కోన రవికుమార్, ఉప సర్పంచ్ అజీజ్, నాయకులు విష్ణువర్ధన్, వెంకటరెడ్డి, అశోక్ గుప్తా, నరేందర్ గౌడ్, వేద పండితులు యాదగిరి నరసింహ శర్మ, భరద్వాజ శర్మ, కృష్ణ శర్మ, దినేష్ శర్మ కేదార్ శర్మ ప్రవీణ్ శర్మ, శశాంక్ శర్మ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ పట్టణంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం బీజేవైఎం ఆధ్వర్యంలో తహసీల్దార్, ఎంపీడీఓలతో పాటు మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆమనగల్ పట్టణంలో ఆధార్ సెంటర్ లేకపోవడంతో ప్రజలు, విద్యార్థులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆమనగల్ పట్టణంలో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి వగ్గు ప్రభాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భగీరథ, జిల్లా ఉపాధ్యక్షులు కండే సాయి, నాయకులు రవి రాథోడ్, శ్రీనివాస్, రాజశేఖర్, రాఘవ, కల్యాణ్, శ్రీకాంత్, రవీందర్, సాయిబాబా, శ్రీహరి, సాయి తేజ, కిషన్, సతీష్, శివ, రామ్ చరణ్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు చెందాల్సిన భూమి సొంత వారసులకు రిజిస్ట్రేషనా ?

- పేదలకు పంచకుండా సొంత ఆస్తిగా చిత్రీకరణ
- నాటి ఒప్పందాన్ని తుంగలో తొక్కిన బీఆర్ఎస్ నాయకుడు
- ఎమ్మెల్యే మంచిరెడ్డి అండతోనే భూమి ఇచ్చేందుకు నిరాకరణ
- పోల్కంపల్లిలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అఖిల పక్ష సమావేశం
- పోల్కంపల్లిలో 60ఎకరాల భూమి పంచిన సీపీఐ(ఎం)



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ప్రజలకు చెందాల్సిన భూమి బీఆర్ఎస్ నాయకుడు తన సొంత వారసులకు రిజిస్ట్రేషన్ చేయడం ఏమిటని అఖిలపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు పంచకుండా సొంత ఆస్తిగా చిత్రీకరించుకోవడం తగదన్నారు. నాటి ఒప్పందాన్ని బీఆర్ఎస్ నాయకుడు తుంగలో తొక్కాడని విమర్శించారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అండతోనే పేదలకు భూమి ఇచ్చేందుకు నిరాక రిస్తున్నారని తెలిపారు. పోల్కంపల్లిలో 60ఎకరాల భూమి పంచిన సీపీఐ(ఎం)కు మూడెకరాలు తీసుకోవడం లెక్క కాదన్నారు. కానీ ప్రజాస్వామ్య పద్ధతిలో సాధించుకుంటామన్నారు. పోల్కంపల్లి రెవెన్యూ పరిధిలోని 176 సర్వే నెంబర్‌లోని భూమిని పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) మండల నాయకులు అమనగంటి వెంకటేష్, పి.జగన్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు గుండ్ల దానయ్య, బీజేపీ నాయకులు మొగిలి గణేష్, కాంగ్రెస్ నాయకులు గుండ్ల వెంకటేశ్, సీపీఐ మండల కార్య దర్శి పూల యాదయ్య, మాజీ వైస్ ఎంపీపీ కొమ్మిడి శేఖర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చెరుకూరి అండాలు గిరి, ఎంపీటీసీ చెరుకూరి మంగ రవీందర్, ఉప సర్పంచ్ కొమ్మిడి జంగారెడ్డి, బీఎస్పీ నాయకులు పి. గణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీపీఐ(ఎం), వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాడి సాధించిన 60 ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసినట్టు చెప్పారు. మిగిలిన మూడు ఎకరాల భూమిని ప్రజల అవసరాలరీత్యా ఉండిందని తెలిపారు. సదరు భూమిని అప్పటి వ్యవసాయ కార్మిక సంఘంలో పని చేసిన దేరంగుల నర్సింహ పేరుపై రిజిస్ట్రేషన్ చేసినట్టు వివరించారు. తరువాత జరిగిన రాజకీయ పరిణామాల రిత్యా ఆయన బీఆర్ఎస్‌లో చేరినట్టు చెప్పారు. అనంతరం పేదలకు దక్కాల్సిన భూమి తనదేనని మోసం చేస్తున్నాడని చెప్పారు. ఆ భూమిని దాదాపు 500 మంది కుటుంబాల పేదలు సాగు చేసుకుం టున్నారని వివరించారు. భూమిని కాజేయాలనే అత్యాశతోనే భూమిని తన కుమారుడైన దేరంగుల రాజు పేరు మీద అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశాడని చెప్పారు. ఈ భూమి విషయంలో ఎమ్మెల్యే జోక్యం చేసుకుని డి.నర్సింహ, డి.రాజు పేరుపై ఉన్న భూమిని వెంటనే గ్రామంలోని పేదలకు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడలా ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కార్యదర్శులు జీ.అశోక్, ఎ.నర్సింహ, పి వెంకన్న, పి స్వామి, పీఎన్ఎం జిల్లా కార్యదర్శి గడ్డం గణేష్, మండల కార్యదర్శి పి దనేశ్వర్, సీపీఐ(ఎం) నాయకులు కె.ఇస్తారి, జీ నర్సింహ, కర్నాకర్ రెడ్డి, బాలరాజ్, యాదయ్య, బీజేపీ నాయకులు గుండ్ల యాదయ్య, కావలి రమేష్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కావలి లక్ష్మయ్య, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ధన్‌రాజ్, గ్రామ పెద్దలు గుండ్ల బాబయ్య కంబలపల్లి పెంటయ్య మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



దండుమైలారంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్
- జిల్లా కలెక్టర్‌కు సీపీఐ(ఎం) వినతి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

దండుమైలారంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను కాపాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దండుమైలారం గ్రామంలోని సర్వేనెం 90లో 10ఎకరాల 37గుంటల భూమి ఉందనీ, ఇందులో ఎకరం భూమి క్రీడామైదానానికి, ఎకరం పల్లె ప్రకృతికి కేటాయించినట్టు తెలిపారు. కానీ పల్లె ప్రకృతిలో నాటిన మొక్కలను కబ్జాదారులు ధ్వసం చేశారని చెప్పారు. ఐదెకరాల భూమిని ఎక్స్ సర్వీస్మెన్ పేరిటా చంద్రమోహన్‌రెడ్డి పేరుతో ఫోర్జరీ డాక్యుమెంట్ సృష్టించి అధికారంలో ఉన్న కొందరు రెవెన్యూ సంబ్బందితో కలిసి కబ్జా చేస్తున్నారని అన్నారు. ఈ విషయంపై తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తే, పల్లె ప్రకృతి వనాన్ని కబ్జా చేసి, నాటిన కడీలను తొలగించారని అన్నారు. ప్రభుత్వ భూమిని సర్వేయర్‌ను ఆదేశించినా, క్షేత్ర స్థాయి మండల సిబ్బంది, గ్రామంలోని కొంతమంది ప్రజా ప్రతినిధులు పక్కదారి పట్టిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సీహెచ్ జంగయ్య, శాఖా కార్యదర్శులు తింక యాదగిరి, నాయకులు కాకి రమేష, మీసాల లింగ స్వామి, జి. వెంకటేష్, జంగయ్య, ముసిలయ్య పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-షాబాద్

రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి షాబాద్‌లోని అన్మోల్ గార్డెన్లో చేవెళ్ల నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి, పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు పామెన భీంభరత్, పీసీసీ కార్యదర్శి పీసరి సురేం దర్రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గౌరీ సతీష్‌లతో కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నాటక ఫలితాలే తెలంగాణలో కూడా రిపిట్ అవుతాయన్నారు. కాంగ్రెస్తోనే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో దళారీ వ్యవస్థ నడుస్తుదని, ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇచ్చిన భూములను కేసీఆర్ ప్రభుత్వం అమ్ముకుంటుందన్నారు. దళితులకు మూడెకరాలు ఇస్తానన్న సీఎం కేసీఆర్ వారి వద్ద ఉన్న భూములను గుంజుకుంటుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలందరికీ సరైన న్యాయం చేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పామెన భార్గవరాం, నాయకులు సున్నం వసంతం, షాబాద్ దర్శన్, రాంరెడ్డి, బర్ల యాదయ్య పెంటారెడ్డి, రషీద్పటేల్, అక్తర్, చంద్రయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
- రావిచేడ్ గ్రామంలో ఎల్లమ్మ గుడి నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-ఆమనగల్

ఆలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. కడ్తాల్ మండలంలోని రావిచేడ్ గ్రామంలో సోమవారం సర్పంచ్ భారతమ్మ విఠలయ్యగౌడ్, ఎంపీటీసీ సభ్యులు బొప్పిడి గోపాల్ తదితరులతో కలిసి ఆయన ఎల్లమ్మ ఆలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గంతో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఆలయాల నిర్మాణాలతో పాటు వాటి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్, నాయకులు జనార్ధన్‌గౌడ్, రమేష్, ప్రశాంత్, జనార్దన్‌రెడ్డి, లక్ష్మినారాయణ, భీమ్లానాయక్, పాండుగౌడ్, పారేశా, వెంకటేష్, యాదయ్య, కృష్ణయ్య, యాదగిరి, నరేష్, పాండు, గుడి నిర్మాణ కమిటీ సభ్యులు నరసింహ, రమేష్, మల్లేష్, ఇమ్రాన్ బాబా, వంశీ, శివ, ధర్మనాయక్, రాములు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా మాజీ సర్పంచ్



నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని నందివనపర్తిలో మాజీ సర్పంచ్ రాజునాయక్ పేద కుటుంబాలకు అండగా ఉన్నారు. సోమవారం నంది వనపర్తికి చెందిన పంది లక్ష్మమ్మ మనవరాలు వివాహానికి రూ.8 వేల ఆర్థిక సహాయాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ నిరుపేదలను ఆర్థి కంగా ఆదుకోవడమే తమ లక్ష్యమని తెలిపారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా తాను న్నానని చెప్పారు. గ్రామంలో ప్రతి ఒక్క పేద కుటుంబానికీ ఎల్లవేళలా సహ కారాలు అందజేస్తానని వివరించారు. అనంతరం వారు రాజు నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూడేళ్ల గోవర్ధన్‌రెడ్డి, వార్డు సభ్యులు గడ్డం దయాకర్, ప్రవీణ్, రవి, శ్రీరాములు, చంద్రకాంత్, రాకేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు

- అడిషనల్ డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్





నవతెలంగాణ-శంకర్‌పల్లి

చిన్నపిల్లలపై, మహిళలపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అడిషనల్ డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ అన్నారు. మోకిలా ఇండస్ ఇంటర్‌నేషనల్ స్కూల్, ప్రాచింగ్ గ్లోబల్ స్కూల్ కొండకల్ గ్రామంలో సోమవారం నేరాల నియంత్రణ పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ చిన్నపిల్లలపై జరుగు తున్న నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్టు చెప్పారు. అదేవిధంగా ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడూ డయల్ 100కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలన్నారు. నేటి హైటెక్ యుగంలో జరుగతున్న సైబర్ క్రైమ్ నేరాలపై విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. సైబర్ క్రైమ్‌కు గురైన బాధితులు తక్షణమే, భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1930 నెంబర్‌కు కాల్ చేసి ఏ విధంగా ఫిర్యాదు చేయాలో అవగాహన కల్పించినట్టు చెప్పారు. షీ టీం గురించి, రోడ్డు ప్రమాదాల నివారణపై వెల్లడించారు. మైనర్లకు డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపడంతో జరిగే ప్రమాదాలపై వివరించినట్టు తెలిపారు. సోషల్ మీడియాలో జరుగుతున్న మోసాలపై, వాటి భారీన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలిపారు. అంతేకాకుండా డ్రగ్స్‌తో జరిగే పరిణామాలపైన అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులకు వచ్చే సమస్యలపై ప్రతి స్కూల్‌లో ఒక్క చైల్డ్ సేఫ్టీ క్లబ్ ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. ఈ క్లబ్‌లో మెంబర్స్‌గా ఇద్దరు టీచర్స్, ఇద్దరు స్టూడెంట్స్, ఇద్దరు తల్లిదండ్రులు, ఇద్దరు పోలీస్ ఆఫీసర్లు కూడా ఉంటారని తెలిపారు. పైన తెలిపిన విషయాల్లో ఏ సమస్య ఎదురైనా ఆ సమస్యలపై లెటర్ రాసి, స్కూల్‌లో ఏర్పాటు చేసిన కంప్లయింట్ బాక్స్ వేయాలన్నారు. ఆ ఫిర్యాదులను క్లబ్ సభ్యులు ఆధ్వర్యంలో ఆ సమ స్యలు పరిష్కరించనున్నట్టు తెలిపారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథులుగా మోకీల పోలీస్ స్టేషన్ సీఐ పి.నరేష్, సబ్ ఇన్స్పెక్టర్లు సి. కోటేశ్వర్ రావు, కె.కృష్ణ, కానిస్టేబుళ్లు, పాల్గొన్నారు.



హరితహారంలో అందరూ భాగస్వాములవ్వండి

- ఫరూఖ్‌నగర్ ఎంపీపీ ఖాజా ఇంద్రిస్, జడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి

నవతెలంగాణ-షాద్‌నగర్

హరితహారంలో అందరూ భాగస్వాములై, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీపీ ఖాజా ఇంద్రిస్, జడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి అన్నారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మధురాపూర్, గంట్లవెల్లి, దేవుని బాండతండా గ్రామ పంచాయతీలో మొక్కలు నాటి హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో అందరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలన్నారు. చెట్లు పెంచడం వలన మానవాళికి మంచి ఆరోగ్యం లభిస్తుందని, కలుషితమైన వాతావరణం నుంచి మనలన్ని మనం కాపాడుకోవచ్చని తెలిపారు. అనంతరం మధురాపూర్ గ్రామంలో రూ.ఐదు లక్షలతో జడ్పీ నిధుల నుంచి సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ



కార్యక్రమంలో ఎంపీడీవో వినయ్ కుమార్, సర్పంచులు శివారెడ్డి, యాదమ్మ యాదయ్య, మధులత మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

- ఉప్పల ట్రస్టు సేవలు అభినందనీయం



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో సోమవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణానికి నిరుపేద కుటుంబానికి చెందిన సోమరాజు అంజమ్మ, గూడెపుల్లో అండాలు, ఆర్రకోట సైదులు, అర్రీ కోట రాములమ్మ, ఇంటి స్లాబ్ కోసం సీకులు, సిమెంట్, ఇసుక అందించారు. దీంతో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పీటీసీ వెంకటేష్‌కు ఆ నిరుపేద కుటుంబాల సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి ఇమ్రాన్, గ్రామ సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య, ఉప సర్పంచ్ మణికంఠ యాదయ్య, బ్లడ్ క్యాంప్ చైర్మన్ అంజిరెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, ఎం శేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

పాతకోటతాండ గ్రామపంచాయతీకి చెందిన వాడ్య నర్సింగ్ నాయక్ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ మృతుని కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపి, రూ.3 వేల ఆర్థిక సాయం అందజేశారు. శ్రీ సేవాలాల్ మహారాజ్ సేవా ఫౌండేషన్ పాతకోట తండా గ్రామపంచాయతీలో ఫౌండేషన్ మెంబర్లకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రూ.3 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలివేలు జీర్యా నాయక్, శ్రీను, గోపీచంద్, వెంకటేష్, రమేష్ హైబ, రాజేష్, పిర్య, గణేష్ పాల్గొన్నారు.

పేద విద్యార్థుల ఉన్నత చదువులకు జడ్పీటీసీ సాయం



నవతెలంగాణ-తలకొండపల్లి

తలకొండపల్లి మండల పరిధిలోని సోమవారం వెల్జాల్, మాదాయపల్లి వెంకటాపూర్ గ్రామాలకు చెందిన పిల్లల తల్లులు వెల్జాల్ ఎంపీటీసీ మల్లికేడి అంబాజీ ఉప సర్పంచ్ అజీజ్, వెంకటాపూర్ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్‌ల దృష్టికి తమ పిల్లల పై చదువులకు ఆర్థిక ఇబ్బందిగా ఉందని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పీటీసీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్య విన్న జడ్పీటీసీ ఆ నలుగురి విద్యార్థిని విద్యార్థులకు తన ట్రస్టు ద్వారా చదివిస్తానని హామీనిచ్చారు. ముదిగొండ భావన, గణేష్, పోలేపల్లి సుప్రియ, పోలేపల్లి మణి దీక్షిత్ గౌడ్, విద్యార్థులను వెల్జాల్ విజేత పాఠశాలలో జాయిన్ చేశారు. అనంతరం తలకొండపల్లి గ్రామానికి చెందిన దర్శన్-సరిత కూతురు భవాని ఇంటర్మీడియట్‌లో టాప్ మార్కులు సాధించి, ప్రస్తుతం శ్రీ హిందూ ఇంజినీరింగ్ కళాశాలలో ఉన్నత చదువుల కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్‌ను కలిశారు. ఆయన వెంటనే స్పందించి ఆమె పై చదువుల కోసం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ నాయక్, ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్, విజయ్ పవర్, తెలగమల్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ 24
వికారాబాద్
మంగళవారం 15 ఆగస్టు 2023



మండల పరిధిలోని దొంగ ఎన్కెపల్లిలో బీజేపీ మండలాధ్యక్షులు శేరి రాంరెడ్డి కూతురు ఆర్బిత రెడ్డి పుట్టినరోజు వేడుక సందర్భంగా దొంగఎంకేపల్లిలో ప్రాథమిక పాఠశాలకు క్యారమ్ బోర్డ్స్, క్రికెట్ కిట్టు బహూకరించారు. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు, ఉపాధ్యాయులు వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ

బాలుర పాఠశాలకు మార్చింగ్ బ్యాండ్ పంపిణీ



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ ప్రభుత్వ బాలుర పాఠశాలకు మార్చింగ్ బ్యాండ్ మురారి వశిష్ట పంపిణీ చేశారు. ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్, మున్సిపాల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. నరహరి వశిష్ట ఉపాధ్యాయులు కావడంతో తన కుమారుడు మురారి వశిష్ట తన తండ్రి జ్ఞాపకార్థం బాలుర పాఠశాలకు మార్చింగ్ బ్యాండ్ పంపిణీ చేసినట్లు తెలిపారు. పాఠశాలకు మార్చింగ్ బ్యాండ్ అందించిన మురారి వశిష్టకు ప్రధానో పాధ్యాయులు రామ్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాల్ కోఆప్షన్ సభ్యులు మునీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'గృహలక్ష్మి' లబ్దిదారుల ఇంటింటి సర్వే



- సర్వేలో పాల్గొన్న తహసీల్దార్ విజయ్ కుమార్

నవతెలంగాణ-కొడంగల్

మండలం పర్సాపూర్‌లో మండల తహసీల్దార్ బి.విజయ్‌కుమార్, సర్పంచ్ సయ్యద్ అంజాద్, పంచాయతీ కార్యదర్శి కల్పనలతో కలిసి గృహ లక్ష్మికి దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల సర్వే కార్యక్రమాని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ బి. విజయ్ కుమార్ అధికారులతో కలిసి ఇంటి నుండి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి దరఖాస్తుదారుని ఇంటింటికీ తిరుగుతూ వివరాలు సేకరిస్తూ దరఖాస్తుదారు ల వివరాలు సరిగా ఉన్నాయో లేవో, అర్హుల కాదా తెలుసుకుంటూ సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ, ఎంపీటీసీ గోవిందమ్మ, బుగ్గప్ప, ఉప సర్పంచ్ మొగులయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలతో మమేకం కండి



- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-కొడంగల్

అన్ని వర్గాలతో మమేకమయ్యి కలిసి పని చేయాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని బీఎస్పీ కార్యాలయంలో ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్‌ను బీఎస్పీ కొడం గల్ నియోజకవర్గ ఇన్‌చార్జి నర్మదకిష్టప్ప మర్యాదపూర్వకంగా కలిశారు, గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని నిరుద్యోగుల పక్షాన సత్య గ్రహ దీక్ష చేసిన ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్‌ను కొడంగల్ ఇన్‌చార్జి నర్మద కిష్టప్ప శాలు వాతో సన్మానించారు, ఈ సందర్భంగా కొడంగల్ నియోజకవర్గ గ్రామా లలో జరుగుతున్న పార్టీ కమిటీల నిర్మాణం, యువకులు, మహిళలు పార్టీ లో చేరుతుండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ నర్మద కిష్టప్పను అభినం దించారు, కొడంగల్ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేం దుకు వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని అందుకు రాష్ట్ర కమిటీ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో తాలుక మహిళా కన్వీ నర్ కురువ సత్యమ్మ పాల్గొన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం





- డీసీసీ అధ్యక్షులు డాక్టర్ తుమ్మన్నగారి రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-కుల్కచర్ల

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తుమ్మన్నగారి రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలం అనంతసాగర్ గ్రామంలో చెంచు కుటుంబాలతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు గరీబీ హఠావో నినాదంతో ప్రతి చెంచు కుటుంబానికీ ఇండ్లు, భూమి మంజూరు చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.5 లక్షల్లో ఇండ్లను నిర్మిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు, పోడు పట్టాలు అందజేస్తామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బడుగు, బలహీన వర్గాల ప్రజలు తీవ్ర అన్యాయానికి గురయ్యారన్నారు. కార్యక్రమంలో డీసీ సీ ఉపాధ్యక్షులు భీమ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బిఎస్ ఆంజనే యులు ముదిరాజ్, బ్లాక్ బి.అధ్యక్షులు భరత్ కుమార్ మాజీ ఎంపీపీ అంజి లయ్య గౌడ్, మండల బీసీసెల్ అధ్యక్షులు జిల్లా మహేష్ కుమార్, తదిత రులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

- చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పరిశీలకులు తెరిసా
- శంషాబాద్‌లో మహిళా కాంగ్రెస్ సమావేశం

నవతెలంగాణ- శంషాబాద్

మహిళలు అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు తెరిసా అన్నారు. సోమవారం శంషాబాద్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో మహిళా ప్రతినిధుల సమావేశా నికి ముఖ్యఅతిథిగా హాజరైన మహిళలకు రాజకీయ ఆర్థిక సామాజిక రంగాలలో పార్టీ కాంగ్రెస్ మాత్రమేననిఅన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సతీ మణి కాంగ్రెస్ నాయకురాలు గడ్డం విజయ స్వాగతం పలికి ప్రసంగించారు. జిల్లా అధ్యక్షురాలు జయమ్మ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సదా లక్ష్మీ, తుప్పర తాండ సర్పంచ్ సభవత్ హస్లీ రాములు, సంగీత తదితరులు పాల్గొన్నారు.



సెకండ్ ఏఎన్ఎంలకు ఉద్యోగ భద్రత ఏది ?

- సమ్మెలోకి సెకండ్ ఏఎన్ఎంలు
- ఎలాంటి పరీక్షలూ లేకుండా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్
- 10 రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళనలు
- సమ్మెలోకి వెళ్లేందుకు పోలీసులకు మోమొరాండం
- కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి సేవలు
- సెకండ్ ఏఎన్ఎంల సమ్మెకు సీఐటీయూ మద్దతు

నవతెలంగాణ-కొడంగల్

వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలు సమ్మె బాట పట్టారు. తమకు ఉద్యోగ భద్రత లేదని, ఎలాంటి పరీక్షలు లేకుండా తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సెకండ్ ఏఎన్ఎంలు 10 రోజులుగా సమ్మెలో భాగంగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేపడుతూ తమ డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తున్నారు. వైద్యశాఖలో మొదటి ఏఎన్ఎంలతో సమానంగా సేవలందిస్తున్నామని వారి తరహాలోనే తమను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తున్నారు. కొడంగల్, దౌల్తాబాద్, బోంరాస్ పేట్ మండలాల పరిధిల్లో పని చేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలు ఆందోళన నిర్వహిస్తున్నారు. కేవలం నెలకు రూ.25 వేల వేతనంతో పని చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరుగుతున్న ధరలతో వేతనం సరిపోక ఏఎన్ఎంల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయని చెబుతున్నారు, తమను రెగ్యలరైజ్ చేసేంతవరకు పోరాటాలను ఆపేది లేదని స్పష్టం చేస్తున్నారు, వీరికి సీఐటీయూ కార్మిక సంఘం మద్దతుతో ఉద్యమాల్లో పాల్గొంటున్నారు,

సెకండ్ ఏఎన్ఎంల విధులు

వైద్యఆరోగ్యశాఖలో కాంట్రాక్టు పద్ధతిలో సెకండ్ ఏఎన్ఎంలు పని చేస్తున్నారు, ప్రజలకు వైద్యసేవలందించడంలో వీరి పాత్ర క్రియాశీలకమని చెప్పొచ్చు. ఇటు ఆశా వర్కర్లు, అటు మొదటి ఏఎన్ఎంల విధులను కూడా సెకండ్ ఏఎన్ఎంలు నిర్వర్తిస్తారు, మహిళలు గర్భవతి అయిననాటి నుంచి మొదలుకుని వారి పేరు నమోదు చేసుకుని పీహెచ్‌సీల్లో చెకప్ చేయించడంతో పాటు వారు ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరి అయ్యేలా అవగాహన కల్పించి ఆపై డెలివరి కోసం ఆస్పత్రికి తీసుకువెళ్తారు. దీనికి తోడు ప్రభుత్వం నుంచి అందే పథకాలను వివరిస్తారు. అంతే కాకుండా డెలివరి అయి పుట్టిన పిల్లలకు వారి ఆరోగ్యానికి సంబంధించిన సేవలు వీరే అందిస్తారు .ఇతర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓపీ, నైట్ డ్యూటీలు చేస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. జ్వరసర్వే, టీబీ, ఫైలేరియా వ్యాధి గ్రస్తులను గుర్తించేందుకు సర్వేలు, పరీక్షలు నిర్వహిస్తారు.

కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి

కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి సెకండ్ ఏఎన్ఎంలు విధులు నిర్వర్తించారు. 2020 మార్చిలో ఆరంభమైన కరోనా వ్యాప్తి దాదాపుగా రెండేండ్లకు పైగానే భయభ్రాంతుకు గురి చేసే అనేక కేసులు నమోదవడంతో పాటు మృతిచెందారు. కరోనా వచ్చిదంటే అటు వీధిగుండా వెళ్లాలంటేనే ప్రజలు భయభ్రాంతులకు గురైన సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వారికి టెస్టులు నిర్వహించి కిట్‌లను అందిస్తూ అనేక మంది ప్రాణాలను కాపాడి కరోనాను అరికట్టడంలో ముఖ్య భూమిక పోషించారు. అనేక నెలల పాటు కరోనా వ్యాక్సినేషన్‌లు మొదటి, రెండవ, బూస్టర్ డోసులు వేశారు. గ్రామాలు, తండాల్లో కరోనా



వ్యాప్తిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ వ్యాక్సినేషన్‌పై అవగాహన కల్పిస్తూ కరోనా వారియర్స్‌గా నిలిచారని చెప్పకతప్పదు.

11 రోజులుగా ఆందోళనలు

తమను రెగ్యులరైజ్ చేయాలని సెకండ్ ఏఎన్ఎంలు 10 రోజులుగా సమ్మెబాట పట్టి వివిధ రూపాలోల ఆందోళనలు చేపట్టారు. ఈ నెల 4 నుంచి సమ్మెకు వెళ్లారు. తొలి రోజు అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వగా సెకండ్ ఏఎన్ఎంలను హైదరాబాద్‌కు తరలకుండా పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆపై జిల్లా కలెక్టరేట్ ఆందోళనలు చేపట్టి ఏన్ఎంలు తమ వినతులను జిల్లా కలెక్టర్‌కు అందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఆపై ర్యాలీలు, ఎమ్మెల్యేలకు వినతీలు ఇలా వినూత్న రీతిలో ఆందోళనలు చేస్తూ తమ డిమాండ్ ప్రభుత్వనికి తెలుపుతున్నారు. ఎలాంటి పరీక్షలూ లేకుండా ప్రస్తుతం కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న ఏఎన్ఎంలందరినీ క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తున్నారు. తమ న్యాయమైన డిమాండ్‌ను నెరవేరేంత వరకు పోరాటాలను కొనసాగిస్తామని స్పష్టం చేస్తున్నారు.

సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

వైద్యఆరోగ్య శాఖలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్



పద్ధతిలో పని చేస్తున్న సెకండ్ ఏన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి. 10 రోజులు సమ్మెలో భాగంగా ఆందోళనలు చేపడుతున్నాం. చాలీచాలనీ వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారి బాధలను ప్రభుత్వం గుర్తించి రెగ్యులరైజ్ చేసి సెకండ్ ఏఎన్ఎంల కుటుంబాలను ఆదుకోవాలి, తమ డిమాండ్ నేరవేరేంత వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె కొనసాగిస్తాం.

బుస్స చంద్రయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు

కులవృత్తులకు అండగా కేసీఆర్

- ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-కొడంగల్

కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు సీఎం కేసీఆర్ చేయూత ను అందిస్తున్నారని, బీసీ బంధు కింద లక్ష సాయం చేస్తున్నారని ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కోస్గి పట్టణంలోని ఏబికే కళ్యాణ మండపంలో కొడంగల్ నియోజకవర్గానికి చెందిన బీసీ బంధు లబ్దిదారులకు మంజూరైన బీసీ బంధు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కులవృత్తులను పట్టిం చుకోలేదన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ దేశంలోనే ఎక్కడా లేని విధంగా అనేక పథకాలతో భరోసా కల్పిస్తున్నారన్నారు. అర్హులందరికీ విడతల వారీగా అమలు చేస్తామని ఆందోళన చెందవద్దని సూచించారు. దళిత బంధు అందిస్తామని, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇండ్లు లేని నిరుపేదలకు సొంత స్థలం కలిగి ఉండి ఇండ్లు నిర్మించుకునే స్తోమత లేని వారికి గృహలక్ష్మి కింద రూ.3 లక్షలు అంది స్తున్నామన్నారు. అడుగకముందే అన్నీ ఇస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉందని చెప్పారు, ప్రతిపక్షాల మాటలు నమ్మి ఆగం కావద్దని సూచించారు. కార్యక్రమంలో కోస్గి మున్సిపాల్ చైర్ పర్సన్ మేకల శిరిష రాజేష్, జడ్పీటీసీ కోట్ల మహి పాల్, ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్, కొడంగల్ బీఆర్ ఎస్ మండలాధ్యక్షులు దామోదర్ రెడ్డి, కౌన్సిలర్ మధు సూదన్ యాదవ్, మాజీ సర్పంచ్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయాలి

- మహిళా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విజయమ్మ, సుమలత



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

స్థానిక ఇబ్రహీంపట్నం ప్రభుత్వ హాస్పిటల్‌లో కుటుంబ నియంత్రణ ఆపరే షన్ చేయాలని ధర్నా చేశారు. కార్యక్ర మానికి ముఖ్యఅతితులుగా మహిళా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విజయమ్మ, సుమలత మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం ప్రభుత్వం ఆస్పత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు వెంటనే జరిపించాలన్నారు. ఇబ్రహీంపట్నంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు వికటించిన నుండి ఆపరేషన్లు ఆపేశారన్నారు. వెంటనే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిపించాలన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఉన్నటివంటి ప్రజలు ఆర్థిక స్తోమత లేక ప్రయివేట్ హాస్పిటల్లో చూపించుకోలేక నిరుపేదలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ హాస్పిటల్‌ను 100 పడకల హాస్పిటల్‌గా చేయాలని కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిపించాలని హాస్పిటల్లో మౌలిక వసతులు కల్పించాల న్నారు. అర్హత గలిగిన డాక్టర్ లను నియమించి ఆపరేషన్ చేయించుకున్న పేషంట్లను రెండు రోజులపాటు హాస్పి టల్లో వైద్యం అందించి ఇంటికి పంపించాలని వారు ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజయమ్మ, సుమలత, యాచారం మండల అధ్యక్షులు ఉమా, మంచా ల మండల్ కృష్ణవేణి, విజయ, ఇబ్ర హీంపట్నం మండల్ ఉపాధ్యక్షురాలు ఎలీషామ్మ, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేయను

- మాజీ మంత్రి చంద్రశేఖర్
- గీతారెడ్డి ఇంటికి రేవంత్‌రెడ్డి
- జహీరాబాద్ నుంచి చంద్రశేఖర్ పోటీ

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ నియోజకవర్గం నుంచి ఇకనుంచి పోటీ చేయనని మాజీ మంత్రి చంద్రశేఖర్ ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో ప్రసాద్ వికారాబాద్ నుంచి పోటీ చేస్తారని తెలిపారు. చేవెళ్ల నుంచి పోటీ చేయాలనే భావించిన శేఖర్ జహీరాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు సుముకుతంగా ఉన్నట్లు తెలుస్తుంది. రెండు రోజుల కింద రేవంత్ రెడ్డి గీతరెడ్డి ఇంటికి వెళ్లి విషయాలు చర్చించినట్లు సమాచారం అనంతరం జరిగిన పరిణామాలు చకచక జరిగిపోతున్నాయి. జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా వికారాబాద్‌కు చెందిన మాజీ మంత్రి ఎ. చంద్రశేఖర్ పేరు తెరపైకి వచ్చింది. ఇప్పటికే చంద్రశేఖర్ బీజేపీకి రాజీనామా చేశారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వికారాబాద్‌కు చెందిన మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌తో కలిసి చంద్రశేఖర్ నివాసానికి వెళ్లి చర్చలు జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. జహీరాబాద్ నుంచి పోటీ చేసేందుకు సుముఖంగా ఉన్నట్లు ప్రకటించడం చకచకా జరిగిపోయాయి. తన తాత ముత్తాతలు, తల్లిదండ్రులు జహీరాబాద్ నియోజకవర్గంలోని రాజనెల్లి గ్రామానికి చెందిన వారని, భార్య స్వస్థలం జహీరాబాద్ కావడంతో తనకు కలిసివస్తుందని చంద్రశేఖర్ చెప్పుకొచ్చారు. ఈ నెల 18న కాంగ్రెస్‌లో అధికారికంగా చేరుతున్నట్లు ప్రకటించారు. జహీరాబాద్ నియోజక వర్గానికి చెందిన కాంగ్రెస్ శ్రేణులు సైతం చంద్రశేఖర్ పేరును ప్రతిపాదించినట్లు ప్రచారం సాగుతోంది.

గీతారెడ్డి ఇంటికి రేవంత్‌రెడ్డి

మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి జె.గీతారెడ్డిని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. ఆరోగ్య పరిస్థితుల కారణంగా గీతారెడ్డి ఎన్నికల్లో పోటీచేసే విషయంలో సుముఖంగా లేనట్లు తెలిసింది. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి మంత్రి పదవి, లేదా రాజ్యసభ సీటు ఇవ్వాలనే దానిపై ఓ అంగీకారానికి వచ్చినట్లు సమాచారం. తన స్థానంలో అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా అభ్యంతరం లేదని, గెలిచే అభ్యర్థికి అవకాశం ఇవ్వాలని గీతారెడ్డి సూచించినట్లు వినికిడి. ఈ సందర్భంగా వికారాబాద్‌కు చెందిన మాజీ మంత్రి ఎ.చంద్రశేఖర్ పేరు ప్రస్తావనకు రాగా ఆమె సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



- ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

నవతెలంగాణ-పరిగి

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని బర్కత్‌పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని సర్పంచ్ రాంచంద్రయ్యతో కలిసి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గ్రామాలు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో పల్లె ప్రగతి కార్యక్రమం తీసుకొచ్చారని తెలిపారు. నేడు గ్రామాల రూప రేఖలు మారిపోయాయని అన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగునీటి కాలవల నిర్మాణం, పల్లె ప్రకృతి వనం, కంపోస్ట్ షెడ్లు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ హరిప్రియ ప్రవీణ్ రెడ్డి, ఎంపీపీ అరవింద్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, పిఎసిఎస్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కావలి సత్యనారాయణ, ఎంపీటీసీ వెంకట్‌రాంరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆంజనేయులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, అనంతయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బీసీ కుల వృత్తుల అభివృద్ధి కోసమే బీసీ బంధు



- ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

నవతెలంగాణ-పరిగి

బీసీ కులవృత్తుల అభివృద్ధి కోసమే ప్రభుత్వం బీసీ బంధు తీసుకొచ్చిందని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. సోమవారం పరిగి పట్టణ కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో పరిగి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 300 మందికి బీసీ బందు లక్ష రూపాయల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బీసీల్లో కులవృత్తులు అంతరించి పోతున్నాయని, వాటిని అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో సీఎం కేసీఆర్ బీసీ బందు పథకం తీసుకొచ్చారని తెలిపారు. కులవృత్తుల పూర్వవైభవం పొందాలని ఒక్కొక్కరికీ 100 శాతం సబ్సిడీతో లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. కాబట్టి లబ్దిదారులు దీనిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. మొదటి విడతగా నియోజకవర్గంలోని 300 మందికి చెక్కులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ నెల చివరి నాటికి మరో విడతలో 300 మందికి అందిస్తామన్నారు. ఎవరూ అపోహలు పెట్టుకోకూడదని ఎక్కడా వివక్ష లేకుండా చెక్కులు పంపిణీ చేస్తామన్నారు. విడతల వారిగా ప్రతి నెలా ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఒకప్పుడు గ్రామాలు ఎలా వుండేవి ఇపుడు ఎలా వుండేవి ఆలోచించాలన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల వారికీ సమాన అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. దళితబంధు, బీసీబందు, త్వరలోనే మైనార్టీలకు కూడా మైనార్టీబంద్ కూడా అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో కొనసాగుతున్నాయన్నారు. ప్రతి గడపకూ ఏదో రకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కాబట్టి మరొకసారి సీఎం కేసీఆర్‌ను గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, జడ్పీటీసీలు నాగిరెడ్డి, హరిప్రియ ప్రవీణ్ రెడ్డి, మేఘమాల ప్రభాకర్, ఎంపీపీ అరవింద్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్





స్వాతంత్రం సాధించి 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77వ సంవత్సరాంలోకి అడుగులు వేస్తున్న వేళ "ఆజాధి కా అమృత్ మహెూత్సవాల" సందర్భంగా ఆగస్ట్ 15న నేడు మంగళవారం ప్రతి ఇంటిపై తమ వాహనానికి ప్రతి ఒక్కరూ మన జాతీయ జెండాను పెట్టుకుని మనకున్న జాతీయతను చాటుతు భారత దేశం ఔన్నత్యాన్ని పెంపొందించాలని మండల బీజేపీ అధ్యక్షులు శేరి రాంరెడ్డి కోరారు. కార్యక్రమంలో దొంగఎంకేపల్లి గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు, ఉపాధ్యాయులు వీరప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ

శ్రీవారి సేవలో తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు నూలి శుభప్రద్ పటేల్, ఉపేందర్ చారీ



నవతెలంగాణ-తాండూరు

తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వరుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు నూలి శుభప్రద్ పటేల్ ఉపేందర్ చారీ, శుభప్రద్ పటేల్ ట్రస్టు యువ నాయకులు భాను, బాలు, కేదార్నాథ్, శ్రీశైలం, రాము గౌడ్, నరేష్ గౌడ్, చందు పటేల్, విజయ్, మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

246 గ్రాముల బంగారం పట్టివేత

నవతెలంగాణ-శంషాబాద్



హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి విదేశాల నుంచి అక్రమంగా బంగారం తరలిస్తున్న బంగారం పరంపర కొనసాగుతున్నది. తాజాగా సోమవారం షార్జా నుంచి ఇండిగో విమానంలో ఒక ప్ర యాణికుడు ఎయిర్ పోర్ట్‌కు వచ్చాడు. అనుమానంతో హైదరాబాద్ కష్టమ్స్ అధికారులు అతని లగేజీని తనిఖీ చేశారు. దీంతో బ్యాగు జిప్పులలో దాచుకొని వచ్చిన రూ.14 లక్షల 84 వేల విలువైన 246 గ్రాముల 24 క్యారెట్ల బంగారం గుర్తించారు. వెంటనే బంగారాన్ని స్వాధీనం చేసుకొని నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

నేటి నుంచి ఏఎన్‌ఎమ్‌ల రాష్ట్ర వ్యాపిత నిరవధిక సమ్మె



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

సీఐటీయూ జిల్లా ఆఫీస్‌లో ఏఎన్‌ఎమ్‌ల జిల్లా జనర ల్ బాడీ సమావేశం జరిగింది. రాష్ట్రంలో ఉన్న ఏఎన్‌ఎమ్ లందరినీ ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పెన్షన్ సౌకర్యం కల్పించాలని 11వ పీఆర్‌సీతో కలుపుకుని కనీస వేతనాలు అమలు చేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా వారం రోజులుగా కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎంలు కలెక్టర్ కార్యాలయంలో పోరాటాలు చేస్తున్నారు. 48 గంటల వంటా వార్పు, నీరసనలు కార్యక్రమాలు చేశారు. అయినా నేటి వరకూ రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదు. అందుకనే గతంలో చెప్పినట్లుగా ఆగస్టు 15 నుండి రేపటి నుండి ఏఎన్ఎంలందరూ రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు వెళ్తున్నారు. వెంటనే వైద్యఆరోగ్యశాఖ మంత్రి, సీఎం కేసీఆర్ రాష్ట్ర ఆరోగ్యశాఖ కమిషనర్ ఏఎన్‌ఎమ్‌ల సమస్యల పరిష్కరించేందుకు జేఏసీ రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. లేనిచో సమ్మె ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ ఏఎన్ఎంల సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్, యూనియన్ జిల్లా కార్య దర్శి లలిత యాదమ్మ విజయ లక్ష్మి అమృత పద్మ అనంతమ్మ సత్యమా అనిత సుజాత శంకరమ్మ రైశా పాపమా తదితరులున్నారు.

గంజాయి మత్తులో యువత

- యువతపై గాంజా పంజా
- గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్న పోలీసులు
- వివరాలు వెల్లడించిన సీఐ రాములు

నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ నియోజకవర్గంలో గంజాయి గుప్పుమంటుంది. గుట్టుగా రవాణా అవుతుంది, పల్లెల్లో యువకులు కొందరు మత్తుకు బానిసలుగా మారారు. దౌల్తాబాద్ మండలంలోని రావులపల్లి, మాటూర్, చంద్రకల్, దౌల్తాబాద్ గ్రామాలకు చెందిన యువకులు గంజాయికి అలవాటు పడడంతో అదే అదునుగా భావించిన అక్రమార్కుడు కర్ణాటక సేఢం ప్రాంతం నుంచి తరలిస్తూ దౌల్తాబాద్ చెరువు కట్టపై పోలీసులు తనిఖీ నిర్వహిస్తుండగా సయ్యద్ యాకూబ్ సేడం గ్రామానికి చెందిన వ్యక్తి రెండేండ్లుగా గంజాయికి అలవాటు పడి దౌల్తాబాద్ మండలంలోని రావుపల్లి, దౌల్తాబాద్, మాటూర్, కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామాలలో యువకులకు అమ్ముతూ సోమవారం పోలీసులకు పట్టుబడ్డాడు. దౌల్తాబాద్ ఎస్సై రమేష్ కుమార్‌తో కొడంగల్ సీఐ రాములు వివరాలు వెల్లడించారు. సేడం గ్రామానికి చెందిన సయ్యద్ యాకుబ్, దౌల్తాబాద్ మండలంలో 950 గ్రాముల గంజాయి 20000 విలువచేసే గంజాయిని విక్రయించేందుకు వస్తు దౌల్తాబాద్ చెరువు కట్టపై పోలీసులు తనిఖీలు నిర్వహించగా తప్పించిక్కునేందుకు ప్రయత్నించిన యాకుబ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు, యాకూబ్ చేతిలో ఉన్న కవర్ తీసుకుని చూడగా గంజాయి ఉన్నట్లు గమనించిన పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తరలించారన్నారు. గంజాయి విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల అలవాట్లను గమనించాలన్నారు. సయ్యద్ యాకూబ్ పై పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని వెల్లడించారు.

చాలామంది గంజాయికి అలవాటు పడ్డారు, గ్రామాలలో గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. పొట్లాలలో చుట్టి అనుకున్న చోటుకి చేరవేస్తున్నారు. యువకుల బానిసత్వాన్ని ఆసరా చేసుకున్న అక్రమార్కులు ఆడింది ఆటగా పాడిందే పాటగా దందాను సాగిస్తున్నారు.





గంజాయి పొట్లాలను పలు రవాణా సాధనాల ద్వారా కర్ణాటక, ముంబై, తదితర ప్రాంతాల నుండి కొడంగల్ ప్రాంతానికి తీసుకువస్తూ కొడంగల్ ప్రాంత యువకుల జీవితాలతో ఆటలాడుతున్నారు. ఈ వ్యాపారానికి అడ్డుకట్ట వేయకపోతే మంచి భవిష్యత్తు ఉన్న యువకులు దిగి వారి జీవితాలను నాశనం చేసుకునే అవకాశం ఉంది.

ఆరోగ్యం పై చెడు ప్రభావం

గంజాయికి అలవాటు పడిన యువకులు చివరకు గంజాయి లేకుండా తాము ఉండలేమని స్థితికి చేరుకుంటారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆ మత్తులో చెడు వ్యసనాలకు, నేరాలకు పాల్పడే అవకాశం ఉందని, కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలు ఏం చేస్తున్నారని విషయాన్ని గమనించకపోవడంతో వారు చెడు సావాసాలతో గంజాయికి బానిసలుగా మారుతున్నారు. ఇప్పటికైనా అధికారులు గంజాయి పై ప్రత్యేకంగా నిఘ ఉంచకపోతే యువకుల భవిష్యత్తు అంధకారంలో ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

శంషాబాద్ సీహెచ్‌సీలో వైద్యుల నిర్లక్ష్యంతోనే బాలింత మృతి



- డాక్టర్లు పర్యవేక్షణ లేకుండా కాన్పు
- నర్సులపైనే భారం
- గర్భవతిని కాన్పు కోసం అడ్మిషన్ చేసుకున్న డాక్టర్
- కాన్పు చేయకుండా ముందుగానే వెళ్లిపోయిన వైనం
- శంషాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని దుస్థితి

నవతెలంగాణ-శంషాబాద్

వైద్య వైద్యుల పర్యవేక్షణ లేదా వైద్యులే చేయాల్సిన కాన్పుల విషయాన్ని నర్సులపై వదిలేసి వైద్యులు వైద్యాధికారులు తమ విధులను విస్మరిస్తున్నారు. ప్రయివేట్‌లో వైద్యం చేయించుకోలేని పేదలు ప్రభుత్వఆస్పత్రి కి వస్తే వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలుగాల్లో కలుస్తున్నా యి. ప్రభుత్వం ప్రజా వైద్యంలో చాలా ప్రగతిని సాధించామని ప్రకటనలు చేస్తున్న క్షేత్రస్థాయిలో అందుకు భిన్నమైన పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వైద్యుల పర్యవేక్షణలో జరగాల్సిన సాధారణ కాన్పు నర్స్ చేయడంతోనే వైద్యం వికటించి బాలింత మృతి చెందిన సంఘటన శంషాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 11 వ తేదీన జరిగింది. కాన్పు కోసం అడ్మిట్ చేసుకున్న డాక్టర్ రాధిక ఏమాత్రమూ పట్టించుకోకుండా కాన్పు చేయకుండా నర్సుల మీదకి వదిలేసి డ్యూటీ ముగించుకొని వెళ్ళిపోయింది. శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకులకి చెందిన మద్దూరి పావని (20) భద్రాచలంకు చెందిన సాయికిరణ్ తో 2022లో వివాహం జరిగింది. గర్భం దాల్చిన తర్వాత 2 నెలల క్రితం కాన్పు కోసం పాలమాకుల లోని తన అమ్మగారింటికి వచ్చింది. ఆమెకు పరిచయం ఉన్న ఆశావర్కర్ సహకారంతో శంషాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి ఈనెల 11 వ తేదీన ఆసుపత్రికి వచ్చింది. ఈ ఆస్పత్రిలో డ్యూటీ డాక్టర్ రాధిక ఆమెను 12: 30 నిమిషాలకు అడ్మిట్ చేసుకున్నారు. అనంతరం మధ్యాహ్నం డాక్టర్ రాధిక డ్యూటీ ముగించుకొని వెళ్లారు. వైద్యుల పర్యవేక్షణ లేకుండా మృతురాలి కుటుంబ బంధువులు ఒత్తిడితో అక్కడ విధులు నిర్వహిస్తున్న సలోమి అనే నర్సురాత్రి 7 గంటలకు సమయంలో కాన్పు చేసింది. ఈ కాన్పులో మగ బిడ్డకు పుట్టింది. కాన్పు చేసే సమయంలో జరిగిన పొరపాటు వలన గర్భసంచితో పాటు మాయి కలిసి ఒకేసారి బయటికి వచ్చాయి. ఈ విషయంలో ఆమెకు అవగాహన లేకపోవడంతోని సేదేమి లేక అంబులెన్స్ ను పిలిపించి నగరంలోని ఆస్పత్రికి తరలిస్తుంటే మార్గమధ్యంలో చనిపోయింది. అయితే పావనికి కాన్పు చేసి ఆమె మృతికి ప్రత్యక్ష కారణమైన పి. సలోమి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు వీడియో కాన్ఫరెన్స్ లో ఉంది. డ్యూటీ డాక్టర్ రాధిక నిర్లక్ష్యం తీసుకో వాల్సిన బాధ్యత తీసుకోకుండా వెళ్లడం పర్యవేక్షించాల్సిన మెడికల్ ఆఫీసర్ సెలవులో ఉండడంవల్ల సమస్యకు కారణమైంది. కాన్పు చేయాలని నిర్ధారించి తర్వాత ఆ డాక్టర్ గర్భిణీకి కాన్పు చేయకుండా నిర్లక్ష్యంగా నర్సుల మీదకు తోసి వెళ్లిపోయింది. దీంతో వైద్యం వికటించి పావని చనిపోయింది.

శంషాబాద్ సిహెచ్‌సి

ఆస్పత్రి గత సంవత్సరం క్రితం డిఎం అండ్ హెచ్ ఓ రాష్ట్ర పరిధి నుంచి వైద్య విధాన పరిషత్ ఆధీనంలోకి వచ్చింది. అప్పటినుంచి ఇక్కడ 24 గంటల వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. నలుగురు వైద్యులు, 6 మంది నర్సులను ఇతర సిబ్బందిని నియమించింది. ముగ్గురు డాక్టర్లు షిఫ్టింగ్ పద్ధతిలో 24 గంటలు విధులు నిర్వహించాల్సి ఉంది. మరొక డాక్టర్ ఇతరులు సెలవులలో ఉన్నట్టు ఉన్నప్పుడు అందుబాటులో ఉండాలి. కానీ డాక్టర్లు 4 గంటల సమయం వరకు మాత్రమే విధులు నిర్వహి స్తూ ఆపై వెళ్ళిపోతున్నారు. ఒక్క డాక్టర్ లేకుండా నర్సుల మీదనే భరోసా ఉంచి వైద్యులు ఫోన్ ద్వారా విధులు నిర్వహించే నర్సులకు సూచనలు చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న పేషెంట్లను చూడాల్సిన నర్సులు ఏ విధంగా వైద్యం అందిస్తారన్న విషయాన్ని డాక్టర్లు విస్మరిస్తున్నారు.మెడికల్ ఆఫీసర్ సమయపాలన లేదు. 30 బెడ్ల ఆస్పత్రి 10 బెడ్లతో మాత్రమే కునసాగుతుంది. 200 నుంచి 300 వచ్చిన వారికి సరైన సదుపాయాలు లేవు

మెడికల్ ఆఫీసర్ గాయిత్రి వివరణ



పావని గర్భిణీ మొదట హై రిస్క్ పేషెంట్ అని చెప్పి సాధన కాన్పు చేయడానికి అవకాశం ఉందని తప్పంతా డ్యూటీ నర్సు మీదికి నెట్టేసింది. 24 గంటలు డాక్టర్లు ఆస్పత్రిలో ఉం డాల్సిన అవసరం లేదని సమ స్య ఉంటే ఫోన్ ద్వారా చెప్పి పేషెంట్‌కు చికిత్స ఇప్పిస్తా మని అంటున్నారు. సలోమి స్వంత తప్పిదం వల్ల జరిగిం దని చెప్పింది. డ్యూటీ డాక్టర్ రాధిక ఎందుకు అడ్మిషన్ చేసుకుంది కాన్పు సమయంలో ఎందుకు లేదని విషయం పై మాత్రం సమాధానం దాటవేసింది. డ్యూటీ డాక్టర్లు విధులను విస్మరించి కిందిస్థాయి ఉద్యోగులను బలి పశువులను ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఇలాంటి ఘనతను పునరావృతం కాకుండా డాక్టర్లు 24 గంటలు ఆస్పత్రిలో తమ విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇంత పెద్ద ఎత్తున వైద్యుల నిర్ల క్ష్యం కారణంగా బాలింత మృతి చెందితే స్థానిక ప్రజాప్ర తినిధులు ఆరా తీసిన దాఖలాలు లేవు

నూతన జాతీయ విద్యావిధానం

రద్దుకు పోరాడుదాం



- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు
- శంషాబాద్‌లో ఎస్ఎఫ్ఐ ఆజాదీ ర్యాలీ భారీ ప్రదర్శన
- ఆకట్టుకున్న జాతీయోద్యమ వీరుల వేషదారణలు

నవతెలంగాణ- శంషాబాద్

భారత జాతీయ ఉద్యమ స్పూర్తితో దేశంలో కేంద్ర సర్కార్ తీసుకువచ్చిన నూతన విద్యా విధానం రద్దు కోసం పోరాటం చేస్తామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు అన్నారు. సోమవారం శంషాబాద్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారత స్వాతం త్ర వజ్రోత్సవాల్లో భాగంగా ఆజాది ర్యాలీ నిర్వహిం చారు. భగత్ సింగ్ స్వాతంత్ర సమర యోధుల వేశదారుణలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. శంషాబాద్ పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆజాదీ ర్యాలీ స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి ఆర్.బి.నగర్ గ్రౌండ్ వరకు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కె.వై. ప్రణయ్ అధ్యక్షతన జరిగిన సభలో నాగరాజు మాట్లాడారు. నేడు దేశంలో ఎవరికి స్వేచ్ఛ లేకుండా పోయిందని ఎవరైనా బిజెపి ప్రభుత్వాని ప్రశ్నిస్తే దేశ ద్రోహం పేరుతో జైళ్ళకు పంపుతున్నారని అన్నారు. అందరికీ ఉచితంగా అందించాల్సిన విద్యను దేశ స్వాతంత్ర్య వజ్రోత్సవాలు జరుగుతున్న సందర్భంగా విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ చేయడానికి నూతన విద్యావిధానం తీసుకుని వచ్చి విద్యార్థుల హక్కులు కాలరాస్తున్నారన్నారు. విద్యార్థుల ఫీజులు పెంచి, యూనివర్శిటీలలో కోర్సులను మూసివేస్తూ నూతన జాతీయ విద్యావిధానం పేరుతో యూనివర్శి టీల ఆటానమీ దెబ్బతీసి అన్ని పరీక్షలు ఎన్టీఎ క్రిందకు తెచ్చి విద్యాప్రైవేటీకరణ చేస్తున్నారు. ఎం చదవాలో, ఏ కోర్సులను ఎంచుకోవాలో ఆర్ఎస్ఎస్ నిర్ణయించినట్టుగా యూనివర్శిటీల గ్రాంట్స్ కమిషన్ నిర్వీర్యం చేసి హక్కలను తను లాగేసుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మణిపూర్ లాంటి రాష్ట్రాలలో ప్రజల హక్కులను హరిస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా నూతన విద్యావిధానం తీసుకుని వచ్చిందని తెలిపారు. విద్యార్థుల ఎంత ఐక్యంగా పోరాడి వెంటనే నూతన విద్యా విధానాన్ని తిప్పుకొట్టడం తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మస్కు చరణ్, శ్రీకాంత్, శివ, శ్రీకాంత్, జయశ్రీ, విజయలక్ష్మి, వేణు, విప్లవ, తరంగ్, కౌశిక్, ప్రసాద్ చారి, అర్జున్, దివ్య, తదితరులు పాల్గొన్నారు.





శంషాబాద్ డిప్యూటీ తహసీల్దార్‌కు పదోన్నతి

- తహసీల్దార్‌గా యాదాద్రి భువనగిరిగి జిల్లాకు బదిలి
- వీడ్కోలు పలికిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు
- రెవెన్యూ అధికారులు



నవతెలంగాణ-శంషాబాద్

శంషాబాద్ నయాబ్ తహసీల్దార్‌గా సమర్థవంతంగా విధులు నిర్వహించిన వెంకటేశ్వర్లు తహసీల్దార్‌గా పదోన్నతితో సోమవారం బదిలీపై యాదాద్రి భువనగిరి జిల్లాకువెళ్లారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నీరటి రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా వీడ్కోలు పలుకుతూ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నీరటి రాజు మాట్లాడుతూ ఆయన ప్రజలకు అధికారిగా మంచి సేవ చేస్తూ మరింత ఉన్నత స్థితికిఎదగాలని ఆకాంక్షించారు. రెవెన్యూ అధికారులు సునీత, కార్యాలయ సిబ్బంది ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. నాయకులు శ్రీధర్ గౌడ్, శ్రీశైలం, రక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

జింక మాంసం విక్రయిస్తున్న ముఠా అరెస్టు

నవతెలంగాణ-శంషాబాద్

గుట్టుచప్పుడు కాకుండా అక్రమంగా జింక, దుప్పి మాంసం విక్రయిస్తూ ఎస్ఓటీ పోలీసులకు పట్టుబడ్డారు. ఈ ఘటన ఆర్జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గగన్ పహడ్‌లో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎస్ఓటీ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ తన సిబ్బందితో కలిసి అక్రమంగా గగన్‌పహడ్‌లో జింక, దుప్పి మాంసం విక్రయిస్తున్నారని పక్కా సమాచారం రావడంతో సోమవారం తెల్లవారుజామున దాడులు నిర్వ హించారు. జింక, దుప్పి మాంసం విక్రయిస్తున్న రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం సరస్వతిపురం గ్రామానికి చెందిన వెంకటేష్, కందుకూరు మండలం లేమూరు చెందిన కరుణాకర్‌తో పాటు నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం ఏరుగుపల్లి గ్రామానికి చెందిన శ్రీనులను అదుపులో తీసుకున్నారు. వారి నుంచి 16 కేజీల జింక, దుప్పి మాంసం స్వాధీనం చేసుకున్నారు. యాక్టివా, ఒక హెూండా షైన్ బైక్‌ను సీజ్ చేసి ఆర్జీఐఏ పోలీసులకు అప్పగించారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, కేసు నమోదు తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పులిచింత మడుగు తండాలో 'గృహలక్ష్మి' 211వెరిఫికేషన్ పూర్తి



నవతెలంగాణ-ధారూరు

మండల కేంద్రంలోని పిలిచింత మడుగు తండా గ్రామపంచాయ తీలో గృహలక్ష్మి దరఖాస్తులను వెరిఫికేషన్ పూర్తి చేసినట్లు వివరణలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శివసాయి పీసీఎం తండా సర్పంచ్ సునీత శంకర్ నాయక్ గ్రామస్తులు దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

ఎంపీఓ షఫీఉల్లా

